స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 187 | హైదరాబాదు శనివారం 7-10-89 | పుటలు: 8 వెల: రు. 1-30 పైసలు

గాంధీభజనచేస్తున్న గాంధీ హంతకులు

అంబాజీ(గుజరాత్),అక్టోబర్6:

"రామజన్మభూమి","హిందూరాష్ట్ర" అనే అంశాలపై భారతీయజనతాపార్టీ ప్రదర్శిస్తున్న వైఖరిని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ఈ విషయాలలో బి.జె.పి. వెల్లడించిన అభిప్రాయాలపట్ల ఆయన హర్షంవ్యక్తంచేశారు.

కొన్నిశక్తులుచేస్తున్న తప్పుడుప్రచారంవల్ల మతపరమైన ఉద్రిక్తతలు చిన్నసంఘటనజరిగినా విధ్వంసకాండ తలెత్తేస్థాయికి చేరుకున్నాయని ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ గాంధీ చెప్పారు. సంకుచిత స్వభావంవున్న శక్తులు ఈ ప్రచారంవల్ల దేశానికి ఎంతటిప్రమాదం సంభవిస్తుందో గుర్తించడంలేదని ఆయన అన్నారు.

రాజ్యాంగంనుండి 370వ అధికరణం తొలగించమంటున్న బి.జె.పి. దీనివల్ల ప్రస్తుతపరిస్థితి ఎంతదెబ్బతింటుందో గమనించడంలో విఫలమైందని శ్రీ గాంధీ వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీపాత్యకుబాధ్యులైనశక్తులే ఈ రోజు గాంధీయిజమ్ పేరుచెప్పుకొని ఓట్లు దండుకోడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు.

మహాత్మాగాంధీ సెక్యులరిజానికి, అహింసకు, సమానానికి ప్రతీకకాగా ఈ సంస్థలు మతంపేరుతో హింసను రేకెత్తిస్తున్నాయని శ్రీ రాజీవ్ అన్నారు.

1979లో ఇదేస్థలంనుండి శ్రీమతి గాంధీ ఎన్నికలప్రచారంప్రారంభించి, అధికారంలోకివచ్చి, దేశాన్ని అభివృద్ధిపథంవైపు నడిపారని శ్రీ గాంధీ చెప్పారు. రైతులసమస్యల పరిష్కారానికి తీసుకొనే చర్యలను వచ్చేపార్లమెంట్ సమావేశాల్లో ప్రకటించనున్నట్లు ప్రధాని చెప్పారు.

బిజెపికికన్నుకొడితే 'దళ్'నుకన్నెత్తిచూడం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:

భారతీయజనతాపార్టీతో సంబంధాలు పెట్టుకుంటే వచ్చే లోక్‌సభఎన్నికల్లో తాము జనతాదల్‌కు మద్దతుప్రకటించే విషయాన్ని పునరాలోచించవలసి వస్తుందని జామా మస్జిద్ షాహి ఇమామ్ సయ్యద్ అబ్దుల్లా బుఖారీతోపాటు ఇతర నాయకులన్నారు.

ముస్లింనాయకులు ఈ విషయాన్ని జనతాదల్ నాయకుడు శ్రీ వి.పి. సింగ్‌కి వివరించారు. శివసేనవంటి మతపరమైన పార్టీలకు జనతాదల్‌దూరంగా ఉండాలని మరో ముస్లింనాయకుడు జావిద్ హబీబ్ సూచించారు.

ఉత్తరప్రదేశ్‌లో జరిగే ఆందోళనలో బి.జె.పి. తీసుకున్న నిర్లక్ష్యాన్ని గుర్తించి శ్రీ సింగ్ బి.జె.పి.తో సంబంధాలు కొనసాగించేది, లేనిది తేల్చుకోవాలని వారు కోరారు.

ఈ సందర్భంగా ముస్లిమ్ నాయకులతో శ్రీ రామకృష్ణహెగ్డే, శ్రీ సురేంద్రమోహన్, శ్రీ ముఫ్తీ మహమ్మద్‌సయ్యద్‌కూడా చర్చలు జరిపారు. అయితే ముస్లిములు జనతాదల్‌కు మొత్తంమీద మద్దతుప్రకటించటానికే ప్రయత్నిస్తున్నారని శ్రీ హబీబ్ చెప్పారు. అయితే జనతాదల్ బి.జె.పి.తో పొత్తుపెట్టుకుంటున్నందున మైనారిటివర్గాలు మరోసారి ఆలోచించవల్సిన అగత్యం ఏర్పడిందని శ్రీ హబీబ్ అన్నారు.

లక్నోలో బాబ్రీమసీద్ కార్యాచరణసమితి నాయకులనుకూడా శ్రీ వి.పి. సింగ్ కలిసారు. నేషనల్ ఫ్రంట్ వైర్మన్ శ్రీ ఎన్టీరామారావుకూడా ఉర్దూ విషయంలో సరైన నిర్ణయాన్ని తీసుకోవాలని ముస్లింనాయకులు కోరారు.

బుఖారీప్రకటన



సికింద్రాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద చెన్నారెడ్డి అరెస్టు.

కుటుంబ సభ్యులతో ధర్నా చేస్తున్న డా. మర్రి చెన్నారెడ్డి.

సత్యాగ్రహభేరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా జంటనగరాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లవద్ద, పోలీసు అధికారుల కార్యాలయాలవద్ద బైఠాయింపు జరిపి సత్యాగ్రహం చేసిన వేలాది మంది కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో శ్రీ మర్రిచెన్నారెడ్డితో సహా పలువురు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు కూడా వున్నారు.

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిరసనగా 'జైల్‌భరో' ఉద్యమంలో భాగంగా కుటుంబసభ్యులతో, పార్టీ సహచరులతో సత్యాగ్రహం జరిపిన మాజీ ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని ఉత్తరమండలం డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ జె.వి. రాముడు అరెస్టు

(మిగతా 2వ పేజీలో)

'జైళ్ళభరో'లో 94 వేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకవైఖరికి నిరసనగా శుక్రవారం జంటనగరాలలోని వివిధప్రాంతాల్లో సత్యాగ్రహంచేసిన 94 వేల 18వందలమంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారని, ఈ సందర్భంగా ఎలాటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మర్రిచెన్నారెడ్డి తెలిపారు.

ఇవాళ సాయంకాలం జరిగిన పత్రికా ప్రతినిధులసమావేశంలో శ్రీ చెన్నారెడ్డిమాట్లాడుతూ పైవిషయాన్ని వెల్లడించారు.

..కాదు...కాదు..7వేలే!

తెలుగుదేశంప్రభుత్వం వైఫల్యాలకు నిరసనగా పి.సి.సి. పిలుపు ఇచ్చిన మేరకు జైల్‌భరో కార్యక్రమంలో ఇంతవరకు నగరంలో అరెస్టయిన వారిసంఖ్య సుమారు 7 వేలు మాత్రమేనని పోలీసువర్గాలు తెలిపాయి.

ఉత్తరమండలంలో 1,101మందిని అరెస్టుచేసినట్లు డి.సి.పి. శ్రీ జె.వి. రాముడు తెలిపారు.

దక్షిణమండలంలో సుమారు 516 మందిని అరెస్టుచేసినట్టు డి.సి.పి. శ్రీ లోకేంద్రశర్మ తెలిపారు.

పశ్చిమమండలంలో 3,197మందిని తూర్పుమండలంలో2,035మందిని అరెస్టుచేసినట్లు డి.సి.పి. తెలిపారు.

డించారు. జంటనగరాల్లోని 31 పోలీస్‌స్టేషన్లవద్ద కార్యకర్తలలు సత్యాగ్రహం జరిపారనీ, అయితే ఉదయం తొమ్మిదిగంటలప్రాంతంనుంచే వివిధప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్‌కు అవరోధం కల్పించటంవల్ల రావల్సిన సంఖ్యలో సత్యాగ్రహాలు రాలేకపోయారనికూడా శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "తదుపర ఆందోళనాకార్యక్రమేమిటనేది ఆలోచిస్తున్నామేతప్ప కలెక్టర్ల కార్యాలయాల వద్ద సత్యాగ్రహంచేయాలనిమాత్రం నిర్ణయించలేదు. కొన్ని పత్రికలేవో రాసేస్తాయి. నేనయితే వారికి ఈ విషయంచెప్పలేదు" అని చెప్పారు.

రాష్ట్రాల బియ్యంకోటాపై కోతకు త్వరలో స్వస్తి

మద్రాసు, అక్టోబర్ 6:

కేంద్రం, రాష్ట్రాలకి కేటాయించే బియ్యంకోటాలో 20శాతం కోతను నవంబర్ 15 నాటినుండి ఎత్తివేస్తుంది. తమిళనాడు శాసనసభ్యులు, అధికారుల సమావేశంలో ఈ విషయాన్ని కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ సుబ్‌రాం ప్రకటించారు. ఈసారి పంటలు సమృద్ధిగా పండాయిగనుక ఈ నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

కాంగ్రెసేతర రాష్ట్రాలపట్ల విషక్షత చూపుతున్నారన్న ఆరోపణను ఖండిస్తూ ఈ విషయంలో కేంద్రం ఎలాంటి విషక్షత చూపలేదని అన్నారు.

బియ్యంకోటా రాష్ట్రానికిసరిగా కేటాయించలేదని ప్రజలలో కేంద్రంపట్ల డి.ఎం.కె. ప్రభుత్వం అపోహలు సృష్టిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో బియ్యం సమృద్ధిగా పండినప్పటికీ కేంద్రానికిమాత్రం రాష్ట్రం ఈ విషయంలో తోడ్పడటంలేదని ఆయన చెప్పారు.

స్వర్గీయ శ్రీ ఎం.జి. రాంచంద్రన్ వల్ల రాష్ట్రంతో కేంద్రానికివున్న సత్సంబంధాలను దృష్టిలోపెట్టుకుని 50వేల టన్నులబియ్యాన్ని కేటాయిస్తోందని ఆయన తెలిపారు. ఇక్కడ రాష్ట్రపతిపాలనవున్నప్పుడు, కరువును దృష్టిలోపెట్టుకుని అధికంగా బియ్యం కేటాయించామని ఆయన అన్నారు. పరిస్థితులు చక్కబడినప్పుడు అప్పుడు ఎక్కువగా కేటాయించిన దాన్ని సర్దుబాటుచేయవచ్చనే దృష్టితోనే ఈ కేటాయింపుచేశామని ఆయన వివరించారు.

గత సంవత్సరం వరదలవల్ల పంటనష్టం సంభవించటంతో కేంద్రం రాష్ట్రాలపై 20శాతం కోతను విధించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

కొన్నిశక్తులు, ప్రతిపక్షాలుకలసి చక్కెర కొరతవున్నట్లుగా ప్రచారంచేయటంలో నిమగ్నమైవున్నాయని ఆయన ఆరోపించారు.

అసమ్మతివాదులు శ్రీయుతులు బాలాగౌడ్, వెంకటస్వామి, కేశవరావు ప్రభృతులు

ఎన్నికలకమిషన్ ఓటుమాకే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

పార్లమెంటుకు, శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరుపాలన్న రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ తిరస్కరించజాలదని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి.ఉపేంద్ర శుక్రవారంనాడు అన్నారు. ఈ విషయంలో తాను ఎన్నికల కమిషనర్‌తో సంప్రదించినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు రెండు ఎన్నికలు ఒకేసారి జరపకూడదని అనుకుంటున్నారని, జాతీయ సమస్యలను స్థానిక సమస్యలు అధిగమిస్తాయేమోనని భయపడుతున్నారని ఆయన చెప్పారు. రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరిపితే పార్టీలో అసమ్మతికూడా చెలరేగుతుందని భయపడుతున్నారని ఆయన చెప్పారు. పంజాబ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలలో రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరపాలని కోరుతున్నారని, ఈ డిమాండ్‌ను అంగీకరించే విషయంలో ఎన్నికల కమిషన్ పరీక్ష ఎదుర్కోవాలని, కమీషన్ అధికారపార్టీ కనుసన్నల్లో పని చేస్తున్నదీ లేనిదీ తేలిపోతుందని ఆయన తెలిపారు.

ఈనెల 23, 24వ తేదీలలో జాతీయ ఫ్రంట్ జాతీయ సదస్సు జరుగుతుందని, ఫ్రంట్ పార్టీలకు చెందిన ప్రస్తుత ఎం.పి.లు, మాజీ ఎం.పీలు, శాసనసభ్యులు అందరూపాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో ఫ్రంట్ ఎన్నికల ప్రణాళికను ఆమోదించి విడుదలచేస్తారని చెప్పారు. దీనికితోడు వివిధ విధానాల ముసాయిదాలను కూడా రూపొందిస్తారని ఆయన చెప్పారు.

బి.జె.పి.వైఖరిపట్ల ఆందోళన

బి.జె.పి. జాతీయ సమావేశం తరువాత రామజన్మభూమి విషయంలో తీసుకున్న వైఖరిపట్ల ఫ్రంట్ ఆందోళన చెందుతున్నదని శ్రీ ఉపేంద్ర చెప్పారు. ఫ్రంట్‌కు సంబంధించినంతవరకు రామజన్మభూమి విషయంలో ఉభయవర్గాలతో సంప్రదింపులు జరిపి పరిష్కరించుకోవాలని సూచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎగతాళిచేసే సినిమాలపై ఎందుకీ వ్యామోహం?

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావును కించపరుస్తూ ఆయన పోలికలున్న పాత్రలుగల చిత్రాలకు సెన్సార్‌బోర్డు సర్టిఫికెట్లు ఇవ్వటంపట్ల తెలుగుదేశంపార్టీ నాయకుడు శ్రీ పి.ఉపేంద్ర తీవ్రంగా దుయ్యబట్టారు.

"నాపిలుపేప్రభంజనం", "మండలాధీశుడు", "సాహసమేనాఊపిరి" వంటి చిత్రాలకు సర్టిఫికెట్లు ఇచ్చారని, ఈ కోవలోనే మరో రెండు చిత్రాలు కూడా నిర్మిస్తున్నారని ఆయన విలేఖరులకు తెలిపారు. ఈ చిత్రాలన్నింటిని కాంగ్రెస్(ఐ) అభిమానులో, సానుభూతిపరులో నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు.

బోర్డు వైఖరిని గురించి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి, సమాచారశాఖమంత్రి శ్రీ భగత్‌కు ఫిర్యాదుచేస్తామని, ఇందుకోసం 'సాహసమేనాఊపిరి' చిత్రం డైలాగులను ఇంగ్లీషులోనికి అనువదించేస్తున్నామని ఆయన చెప్పారు.

ఎవరితోనైనా రాజకీయంగా పోరాడాలని, ప్రజలచేత ఎన్నికై రాజ్యాంగపరమైన బాధ్యతలు నిర్వహిస్తున్న వారి గురించి అసభ్యపద్ధతిలోగల చిత్రాలను అనుమతించరాదని అన్నారు. కాంగ్రెస్‌వారు ఆడుతున్న ఈ ఆట ఎవరైనా ఆడుకోవచ్చునని, ప్రధాన మంత్రిమీద, కేంద్రప్రభుత్వంమీదకూడా చిత్రాలను నిర్మించవచ్చునని ఆయన చెప్పారు. 'సాహసమేనాఊపిరి' చిత్రం గురించి పార్లమెంటులో ప్రస్తావించాలని తాను భావిస్తే, ముఖ్యమంత్రి పట్టించుకోవద్దని చెప్పారని ఆయన తెలిపారు.

ప్రజలకోసమే "జైల్‌భరో"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాలను పరిరక్షించటానికే ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తలు సత్యాగ్రహం జరుపుతున్నారే తప్ప రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఎంతమాత్రం కాదని పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

ఉత్తర మండలం డి.సి.పి. కార్యాలయి ఆవరణలో గుమికూడిన కాంగ్రెస్ కార్యకర్తల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ చెన్నారెడ్డి పైవిధంగా స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎచానాలవల్ల రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతున్నదనీ, అకారణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకోసం తాము ఈ విధంగా ఉద్యమించాల్సివచ్చిందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

అసమ్మతి 'వేరుకుంపటి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

తెలుగుదేశం ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారంనాడు కాంగ్రెస్ (ఐ) పార్టీలో అసమ్మతి, అసంతృప్తివాదులు ఒక ప్రత్యేకతరహాను నూతనపంథాలోను మూడవ దశ జైలుభరో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పార్లమెంట్ సభ్యుడు, రాష్ట్రవెనుకబడిన తరగతులసంఘం అధ్యక్షుడు శ్రీ టి. బాలాగౌడ్, పి.సి.సి.(ఐ) కార్యదర్శి శ్రీ కె.కేశవరావు నాయకత్వంలో నిర్వహించిన ఈ జైలుభరో కార్యక్రమంలో 500 మంది నాయకులు, కార్మికులు సచివాలయంవద్ద స్వచ్ఛందంగా అరెస్టయినారు. దళితుల అభ్యున్నతికి అవిరళ, అకుంఠిత కృషి, పోరాటం జరిపిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ట్యాంకుబండ వద్దనుంచి కాంగ్రెస్(ఐ) పార్టీలోని షెడ్యూల్డ్‌కులాలు,తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సచివాలయం వరకు కాంగ్రెస్(ఐ) పార్టీ జెండాలు, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చిత్రపటాలను చేతపట్టి ఉరుకులు పరుగులు ఉద్రేకం, ఉద్వేగాలతో ఊరేగింపును నిర్వహించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ జిందాబాద్, ఎన్టీఆర్ దుష్టపాలన తొలగాలి అంటూ కార్యకర్తలు నినాదాలతో ఈ ఊరేగింపు ప్రారంభమైంది.

సచివాలయం వద్ద అరెస్టయినవారిలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ జి.వెంకటస్వామి, శ్రీ సి. దానుతోపాటు మాజీ డిప్యూటీముఖ్యమంత్రి శ్రీ పి.జగన్నాథరావు, మాజీ మంత్రులు శ్రీ సి.మాణిక్‌రావు, శ్రీ డి. మునుస్వామి, శ్రీ అగిశం వీరప్ప, పి.సి.సి.(ఐ) న్యాయవిభాగం కన్వీనర్ శ్రీ రాజలింగం, పి.సి.సి.(ఐ) మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి లక్ష్మిదేవి, మైనార్టీలవిభాగం కన్వీనర్ శ్రీ ఎం. ఎ.నయీమ్, సేవాదళ్ కన్వీనర్ శ్రీ ఎం.ఎ.ఖాన్, ఎ.ఐ.సి..సి.(ఐ) అర్థికవిభాగం సంయుక్తకన్వీనర్ శ్రీ బి.పి.ఐ. నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు, శ్రీమతి కాట్రాగడ్డప్రసూన, శ్రీ జి.ప్రకాశరావు, యువజన కాంగ్రెస్(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అంజనేయులు, పార్లమెంట్ మాజీసభ్యుడు శ్రీ పుల్లన్న, మహిళా విభాగానికి చెందిన శ్రీమతి కమలాదేవి ప్రభృతులు ఉన్నారు.

దళితనాయకులు నిర్వహించిన ఈ జైలోభరో కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రోడామిశ్రీ, పి.సి.సి.(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. సుబాష్‌చంద్రబోస్ ప్రభృతులు కూడా పాల్గొని స్వచ్ఛందంగా అరెస్టయినారు.

పి.సి.సి.(ఐ) కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించామని సచివాలయం వరకు ర్యాలీని నిర్వహించాలనే నిర్ణయం బలహీనవర్గాలకు చెందిన నాయకులే తీసుకున్నారని షెడ్యూల్డ్‌కులాల ఫ్రంటు అధ్యక్షుడు శ్రీ జి.వెంకటస్వామి ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు.

బలహీన, దళిత, మైనార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా జైల్‌భరో కార్యక్రమం నిర్వహించాలని పి.సి.సి.(ఐ) పిలుపుమేరకు గతంలోనే నిర్ణయించడం జరిగిందని అయితే ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం నుంచి జరపాలని నిన్ననే నిర్ణయం తీసుకోవడంవల్ల దళితనాయకులకు, కార్యకర్తలకు ఈ విషయం తెలియని చేలాదినసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకాలేదని లోక్‌సభ సభ్యుడు శ్రీ టి.బాలాగౌడ్ అన్నారు.

వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులు వివిధజిల్లాలనుంచి వచ్చి ఈ జైలోభరో కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనుపత్రితో కొన్నిరోజులక్రితం ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంతో ఉన్న మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కాట్రాగడ్డ ప్రసూన కూడా ఈ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సత్యాగ్రహంలో 'ఆగ్రహ' పర్వం

అసమ్మతి 'వేరుకుంపటి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

తెలుగుదేశం ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారంనాడు కాంగ్రెస్ (ఐ) పార్టీలో అసమ్మతి, అసంతృప్తివాదులు ఒక ప్రత్యేకతరహాను నూతనపంథాలోను మూడవ దశ జైలుభరో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పార్లమెంట్ సభ్యుడు, రాష్ట్రవెనుకబడిన తరగతులసంఘం అధ్యక్షుడు శ్రీ టి. బాలాగౌడ్, పి.సి.సి.(ఐ) కార్యదర్శి శ్రీ కె.కేశవరావు నాయకత్వంలో నిర్వహించిన ఈ జైలుభరో కార్యక్రమంలో 500 మంది నాయకులు, కార్మికులు సచివాలయంవద్ద స్వచ్ఛందంగా అరెస్టయినారు. దళితుల అభ్యున్నతికి అవిరళ, అకుంఠిత కృషి, పోరాటం జరిపిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ట్యాంకుబండ వద్దనుంచి కాంగ్రెస్(ఐ) పార్టీలోని షెడ్యూల్డ్‌కులాలు,తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సచివాలయం వరకు కాంగ్రెస్(ఐ) పార్టీ జెండాలు, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చిత్రపటాలను చేతపట్టి ఉరుకులు పరుగులు ఉద్రేకం, ఉద్వేగాలతో ఊరేగింపును నిర్వహించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ జిందాబాద్, ఎన్టీఆర్ దుష్టపాలన తొలగాలి అంటూ కార్యకర్తలు నినాదాలతో ఈ ఊరేగింపు ప్రారంభమైంది.

సచివాలయం వద్ద అరెస్టయినవారిలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ జి.వెంకటస్వామి, శ్రీ సి. దానుతోపాటు మాజీ డిప్యూటీముఖ్యమంత్రి శ్రీ పి.జగన్నాథరావు, మాజీ మంత్రులు శ్రీ సి.మాణిక్‌రావు, శ్రీ డి. మునుస్వామి, శ్రీ అగిశం వీరప్ప, పి.సి.సి.(ఐ) న్యాయవిభాగం కన్వీనర్ శ్రీ రాజలింగం, పి.సి.సి.(ఐ) మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి లక్ష్మిదేవి, మైనార్టీలవిభాగం కన్వీనర్ శ్రీ ఎం. ఎ.నయీమ్, సేవాదళ్ కన్వీనర్ శ్రీ ఎం.ఎ.ఖాన్, ఎ.ఐ.సి..సి.(ఐ) అర్థికవిభాగం సంయుక్తకన్వీనర్ శ్రీ బి.పి.ఐ. నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు, శ్రీమతి కాట్రాగడ్డప్రసూన, శ్రీ జి.ప్రకాశరావు, యువజన కాంగ్రెస్(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అంజనేయులు, పార్లమెంట్ మాజీసభ్యుడు శ్రీ పుల్లన్న, మహిళా విభాగానికి చెందిన శ్రీమతి కమలాదేవి ప్రభృతులు ఉన్నారు.

దళితనాయకులు నిర్వహించిన ఈ జైలోభరో కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రోడామిశ్రీ, పి.సి.సి.(ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. సుబాష్‌చంద్రబోస్ ప్రభృతులు కూడా పాల్గొని స్వచ్ఛందంగా అరెస్టయినారు.

పి.సి.సి.(ఐ) కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించామని సచివాలయం వరకు ర్యాలీని నిర్వహించాలనే నిర్ణయం బలహీనవర్గాలకు చెందిన నాయకులే తీసుకున్నారని షెడ్యూల్డ్‌కులాల ఫ్రంటు అధ్యక్షుడు శ్రీ జి.వెంకటస్వామి ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు.

బలహీన, దళిత, మైనార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా జైల్‌భరో కార్యక్రమం నిర్వహించాలని పి.సి.సి.(ఐ) పిలుపుమేరకు గతంలోనే నిర్ణయించడం జరిగిందని అయితే ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం నుంచి జరపాలని నిన్ననే నిర్ణయం తీసుకోవడంవల్ల దళితనాయకులకు, కార్యకర్తలకు ఈ విషయం తెలియని చేలాదినసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకాలేదని లోక్‌సభ సభ్యుడు శ్రీ టి.బాలాగౌడ్ అన్నారు.

వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులు వివిధజిల్లాలనుంచి వచ్చి ఈ జైలోభరో కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనుపత్రితో కొన్నిరోజులక్రితం ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంతో ఉన్న మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కాట్రాగడ్డ ప్రసూన కూడా ఈ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అహింసకిది బహుమానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:

నైనావాసుల్ని టిబెట్‌కు తరలిస్తూ నైనాప్రభుత్వం జాతిహత్యాకాండవిధానాల్ని అనుసరిస్తున్నదని ప్రతిష్టాకరమైన నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయిన టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా అన్నారు.

టిబెట్‌జాతిని నైనా సమూలంగా నిర్మూలించేప్రమాదంవుంది. నోబెల్‌బహుమతిని అంగీకరిస్తూ దలైలామా అన్నారు.

"పెద్దఎత్తున జరుగుతున్న ఇటువంటి ప్రజలతరలింపును నిలిపివేయాలి" అని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ అన్నారు. నోబెల్ శాంతిబహుమతి తనకివ్వడాన్ని ప్రపంచమానవకుటుంబసభ్యుల మధ్య అవగాహన, శాంతి, అహింసా విలువలగుర్తింపును పునస్సృష్టికరించడంగా దలైలామా అభివర్ణించారు.

"నోబెల్ శాంతిబహుమతి నాకురావడంవల్ల తీవ్రంగా కదిలింపివేసింది" అని ప్రస్తుతం అమెరికాలోని సాంటియాగోలోఉన్న దలైలామా ఒకసందేశంలో చెప్పారు.

"మనమంతా ఆనందకరమైన, మానవత, అవగాహనగల ప్రపంచాన్నికోరుతున్నాం. ప్రేమ, అనురాగం, సహనం, గౌరవంమాత్రమే దీనిని సాధించగలదు" అని 54ఏళ్ళ దలైలామా అన్నారు.

"ఈ బహుమతి 60 లక్షల టిబెట్‌ప్రజలకు ధైర్యంతెస్తుందని" దలైలామా చెప్పారు.

టిబెట్ సుదీర్ఘచరిత్రలో గతనలభైఏళ్ళనుండి అత్యంత బాధాకరమైన కాలమని, ఈకాలంలో 10 లక్షలమంది మరణించగా, 6000 మఠాలు నాశనమయిపోయాయని ఆయన ఆయన అన్నారు.

"టిబెట్‌లోగానీ, విదేశాలకు వలసపోయినవారిలోగానీ కనీసం ఒక్కకుటుంబంకూడా నష్టపడకుండాలేదు. కానీ మానవతావిశ్వాసాలకు, అహింసాసిద్ధాంతాలకు మేము కట్టుబడే ఉన్నాం" అని ఆయన అన్నారు.

"మా విశ్వాసాలకు, సహనానికి ఈ బహుమతి గుర్తింపు" అని దలైలామా అన్నారు.

"టిబెట్‌లో కొందరు హింసావాదంవైపు మొగ్గుచూపుతున్నారు. కానీ అది ఆత్మహత్యా సదృశ్యంకాగలదని దలైలామా అన్నారు.

టిబెట్‌ప్రజలు ఆయుధాలుధరిస్తే నైనానాయకులు, ముఖ్యంగా సైనికాధికారులు సంతోషిస్తారు. వారిని తొలగించడానికి నైనా నాయకులు ఇదొక కారణంగా తీసుకుంటారు" అని ఆయన అన్నారు.

తనకు శాంతిబహుమతిరావడం అహింసాసిద్ధాంతాన్ని అనుసరించేవారికి బలాన్నిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. టిబెట్‌నుండి 1959లో ప్రవాసంలోకివచ్చిన దలైలామా తనకు ఈ బహుమతిరావడం టిబెట్‌లో నైనావిధానంలో మార్పుతెస్తుందా అన్న దానిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

బహుమతిసొమ్ముతో ఏమిచేయాలనుకుంటున్నారన్న ప్రశ్నకు సమాధానంగా బౌద్ధమతగురువు దలైలామా మాట్లాడుతూ దీనిపై సూచనలకు ఆహ్వానించారు.

"టిబెట్ శరణార్థులెవరూ ఆకలితో బాధపడటంలేదు. కానీ ప్రపంచంలో చాలామంది ఆకలితో అలమటిస్తున్నారు. బి.బి.సి.లో ఈ వార్త లెప్పుడూవస్తూనేవున్నాయి. ఈ సొమ్మును అటువంటి పథకాలకు ఖర్చుపెట్టాలనుకుంటున్నాను" అని దలైలామా అన్నారు.

"నా ప్రజలను క్రూరం

చిత్తూరులో ఆసుపత్రికి ఎన్టీఆర్ శంకుస్థాపన

చిత్తూరు, అక్టోబర్ 6:

చిత్తూరు పట్టణంలోని చక్కెరకర్మాగారం యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి, నర్సుల శిక్షణాకళాశాలకు, పాలిటెక్నిక్ కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు శుక్రవారం శంకుస్థాపనచేశారు.

హైదరాబాద్‌నగరంలోని అపోలో ఆసుపత్రి సహకారంతో చిత్తూరులో నిర్మించే ఆసుపత్రి నిర్మాణానికి 4కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. రెండేళ్లకాలంలో ఈ ఆసుపత్రి సిద్ధమౌతుంది.

ఈ సందర్భంగా జరిగిన సభకు విద్యుత్‌శాఖమంత్రి శ్రీ పి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మాట్లాడుతూ తెలుగుదేశంప్రభుత్వం పేద లసంక్షేమానికి కట్టుబడివుందని, ఎన్ని ఒడుదుడుకులువచ్చినా సంక్షేమ పథకాలనుమాత్రం కొనసాగిస్తామని అన్నారు. రైతుల సంక్షేమంకోసం కర్షక పరిషత్ ఏర్పాటుచేశామని చెప్పారు. అంతకు ముందు ముఖ్యమంత్రి చిత్తూరు నమీపంలోని పీలేరులో రూ. 18కోట్లతో నిర్మించే నూనెగింజల కర్మాగారానికి శంకుస్థాపనచేశారు.

కర్నూలులోజైల్‌భరో: 400మంది అరెస్టు

కర్నూలు, అక్టోబర్ 6:

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీపిలుపుమేరకు మంగళవారం (4-10-89న) "జైల్‌భరో" కార్యక్రమం కర్నూలు పట్టణంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తుండగా నాయకులతోపాటు 400మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కళావెంకటరావు భవనంనుండి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బి.జి. యల్లయ్య, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రకాశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వి. రాంభూపాల్ చౌదరి, మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎం. సుధాకర్‌బాబు, జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఫజలుల్లా రహమాన్‌ఖాన్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ వి. రామదాస్‌యాదవ్, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ హనుమంతరెడ్డి, ఓర్వకల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. సంజీవరెడ్డి, కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వై. నారాయణరెడ్డి, కర్నూలు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి జయలక్ష్మమ్మ, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. ఈశ్వరప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు జైలుభరోలో పాల్గొని అరెస్టుఅయినారు. కలెక్టరు కార్యాలయమునకు ఊరేగింపుగా వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అత్యాచారాలకు, అన్యాయాలకు నిరసనగా నినాదాలుచేశారు. (కం)

నలుమూలలా సత్యాగ్రహ భేరి

(1వ పేజీ తరువాయి)

చేశారు. ఆతర్వాత వారినంతా బెయిల్‌పై విడుదల చేశారు.

సికిందరాబాద్ లోని గాంధీవిగ్రహం నుంచి శ్రీ చెన్నారెడ్డి తన సహచరులతో, సుమారు ఆరువేల మంది కార్యకర్తలతో ఊరేగింపుగా వెళ్లి ఉత్తరమండల డి. సి. పి. కార్యాలయం వద్ద సత్యాగ్రహం చేశారు. శ్రీ రెడ్డితోపాటు సత్యాగ్రహంచేసి అరెస్టయిన వారిలో పార్లమెంట్ సభ్యులు శ్రీ తిక్కవరపు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీ కె. ఎస్. రావు, శాసనసభ్యులు శ్రీయుతులు కనుమూరి బాపిరాజు, కుడివూడి ప్రభాకరరావు, వెంగారెడ్డి, వెంచురెడ్డి, ప్రభృతులు మాజీమంత్రులు [illegible] పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ కొణిజేటి రోశయ్య మాజీపార్లమెంటు సభ్యుడు శ్రీ రాంగోపాలరెడ్డితోపాటు సుమారు వెయ్యిమంది కార్యకర్తలు రామగోపాల్ పేట పోలీస్‌స్టేషన్‌కు ఊరేగింపుగా వెళ్లి సత్యాగ్రహంచేసి అరెస్టయ్యారు. ఇది ఇలావుండగా ఉదయం తొమ్మిది గంటలనుంచే కాంగ్రెస్ కార్యకర్తలంతా గాంధీవిగ్రహం సమీపంలో గుమికూడారు. ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు మండల్లో "జైల్‌భరో" నినాదంరాసివున్న ప్లకార్డులను దరించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వొకవైపు నిరసన నినాదాల హోరు కొనసాగుతుండగా మరోవైపు ఇంచుమించు 10.45 ని.ల సమయంలో శ్రీ చెన్నారెడ్డి తనకుటుంబసభ్యులతో సలబై లారీల జనం వెంటరాగా గాంధీవిగ్రహం వద్దకు వచ్చారు. అక్కడ ఆయనకు ఘనస్వాగతం లభించింది. అనంతరం ఆయన గాంధీవిగ్రహానికి పూలమాలవేశారు.ఆ తరువాత శ్రీ చెన్నారెడ్డి టాపులేనిజీపులో కాంగ్రెస్ వెంబడాట్లు కొనసాగుతూ నిలబడినారు. ఆయనతో పాటుగా శ్రీ కానుకృష్ణారెడ్డి, శ్రీమాదాసు గంగాధరం, శ్రీమతి గంగావతి, శ్రీమతి మేరిరవీంద్రనాథ్, శ్రీమతి గీతారెడ్డి, ప్రభృతులు సైతం టాపులేని జీపులోనే ఎక్కారు. కాగా శ్రీ చెన్నారెడ్డి సతీమణి శ్రీమతి సావిత్రిచెన్నారెడ్డి, కుమారులు శ్రీ రవీందర్‌రెడ్డి, శ్రీ శశిధర్‌రెడ్డి, అల్లుడు శ్రీ సుదర్శన్‌రెడ్డి, మనుమడు కృష్ణ, మనుమరాళ్ళు కమారి కేదారి, కుమారి జయ, పి.సి.సి.కి చెందిన కారులో డి.సి.పి. కార్యాలయంవద్దకు చేరి సత్యాగ్రహం చేశారు. దారిపొడుగునా పార్టీ కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు "ఎన్టీఆర్ ముర్దాబాద్", "రాజీవ్‌గాంధీ జిందాబాద్" "దేశద్రోహి ఎన్టీఆర్" 'అవినీతిపరుడు ఎన్టీఆర్' అనే నినాదాలు ఇచ్చారు." ఆంధ్రాకో బచావో ఎన్టీఆర్‌కో హటావో' అని కూడ వారు నినాదాలు ఇచ్చారు.

డి.సి.పి కార్యాలయం ఆవరణలో పి.సి.సి కార్యకర్తలు, నాయకులంతా బైఠాయింపు చేశారు. అయితే కొందరు శాసనసభ్యులు, నాయకులు మాత్రం డి.సి.పి. కార్యాలయం ఆవరణలో పదిన్నరగానే పోలీసు కానిస్టేబుళ్ళు ముందుచుకున్న కాగితాలను లాక్కొని తమపేర్లు రాసి సంతకాలుచేసి తాము అరెస్టయిపోయినట్లు ప్రకటించుకున్నారు. అయితే శ్రీ చెన్నారెడ్డి పోలీసులోచ్చి అరెస్టు చేసేదాకా ఎవరూ సంతకాలు పెట్టరాదనీ, బైఠాయించాలనీ ఆదేశించారు. దాంతో సంతకాలుచేసిన వారితోపాటు మిగతావారంతా బైఠాయింపు జరిపి తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

ఇదేసమయంలో "షేరోంమే షేర్‌హై, చెన్నారెడ్డి షేర్‌హై" అనీ, "కాబోయే ముఖ్యమంత్రి చెన్నారెడ్డి " అనికూడ నినాదాలు చేశారు.

ఈ తరుణంలోనే పార్లమెంట్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ కె. ఎస్.రావు, పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ పురుషోత్తంరెడ్డి, శ్రీ కాను కృష్ణారెడ్డి జరిపిన సంప్రదింపులతర్వాత డి.సి.పి శ్రీ జె.వి. రాముడు శ్రీ చెన్నారెడ్డివద్దకు వెళ్లి అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత శ్రీ చెన్నారెడ్డితోసహా సర్వశ్రీ దేగాండి హరిరామజోగయ్య, కనుమూరి బాపిరాజు, వెంగారెడ్డి, వెంచురెడ్డి, పాల్వాయి గోవర్ధనరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జె.వి. ముత్యాలరావు, సత్యనారాయణరావు, పి.వి. రాఘవులు, ఎం.ఎ అజీజ్, వి. సమ్మయ్య, గోగినేని నాగేశ్వరారావు, కునుమ కృష్ణమూర్తి ప్రభృతులను అరెస్టుచేసి బోలారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారినంతా బెయిల్‌పై వదిలేశామని డి.సి.పి.శ్రీ రాముడు తెలిపారు.

రోడ్డుకుఅడ్డంగా మదన్ మోహన్

పి.సి.సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ జి. నరహరి ఆధ్వర్యంలో సుమారు 150మంది కార్యకర్తలు తెల్లని ఖద్దరు బట్టలు, టోపీలుధరించి నాంపల్లినుండి పోలీస్ డైరెక్టర్ జనరల్ కార్యాలయంవరకు ఊరేగింపు నిర్వహించారు. 10.30గంటలకు ఊరేగింపు అసెంబ్లీవద్దకు చేరుకోగానే అక్కడ పి.సి.సి. (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ మదన్ మోహన్ పాల్గొన్నారు. ఊరేగింపు డి.జి.పి. కార్యాలయంవద్దకు చేరుకోగానే శ్రీ జి. నరహరి, శ్రీ ఎ. మదన్ మోహన్, కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలుచేస్తూ రోడ్డుకు అడ్డంగా పడుకోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయంకల్గింది.

"గల్లిగల్లి చోర్‌హై, ఎన్టీఆర్ చోర్‌హై, ఎన్టీఆర్ డౌన్‌డౌన్, రాజీవ్‌గాంధీ జిందాబాద్" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీలోక్‌సభ సభ్యుడు శ్రీ రహమత్ ఆలీ, శ్రీ అబ్జల్ సత్తార్‌చాంద్, శ్రీ ఆర్.పి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరిని పోలీసులు అరెస్టుచేశారు.

చిక్కడపల్లిలో మణెమ్మ

స్థానిక కౌన్సిలర్ శ్రీ బాకర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 12వందలమంది కార్యకర్తలు చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌వద్ద సత్యాగ్రహంనిర్వహించి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంకలిగించారు. ఇక్కడపార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి టి. మణెమ్మ, శ్రీ బాకర్‌హుస్సేన్, శ్రీ రహమత్ ఆలీలతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు.

కంట్రోల్‌రూమ్‌వద్ద ప్రభాకరరెడ్డి అరెస్ట్

మాజీమంత్రి శ్రీ జె. ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో పలువురు మాజీమంత్రులు, శాసనసభ్యులతోసహా సుమారు 200మంది కార్యకర్తలు ఆలిండియా రేడియోనుండి కంట్రోల్‌రూమ్‌వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రులు శ్రీ గోకారామస్వామి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ ఆలపాటి ధర్మారావు, పలువురు శాసనసభ్యులు, మాజీమేయర్లు, స్వాతంత్ర్య సమరయోధులు పాల్గొన్నారు.

"అల్లుళ్లపాలన, సన్యాసిరాజ్యం నశించాలి, అనధికారముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్‌డౌన్‌డౌన్' అంటూ నినాదాలుచేశారు.

అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ జిందాబాద్ అంటూ నినాదాలుచేశారు.

నారాయణగూడలో సుధీర్‌కుమార్ అరెస్ట్

ఆంధ్రప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సుధీర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌లతోసహా సుమారు 200మంది కార్యకర్తలను నారాయణగూడ పోలీసులు అరెస్టుచేశారు.

నారాయణగూడ కూడలినుండి ఊరేగింపు నిర్వహించిన శ్రీ సుధీర్‌కుమార్ వర్గం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని స్టేషన్‌లోనికి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుపడ్డారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు, తెలుగుదేశం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలుచేశారు.

పంజగుట్టలో

కౌన్సిలర్ శ్రీ లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100మంది కార్యకర్తలు పంజగుట్ట పోలీస్‌స్టేషన్ వద్ద సత్యాగ్రహంనిర్వహించి అరెస్టులయ్యారు. ఇక్కడ శ్రీయుతులు జోజప్, మహ్మద్ ఖయ్యూం, జి. బాబూరావు, బి. గోపాల్ తదితరులు అరెస్టు అయ్యారు. తొలుత పంజగుట్ట మార్కెట్‌నుండి ఊరేగింపు నిర్వహించారు.

శ్రీ శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో సుమారు 100మంది కార్యకర్తలను సంజీవరెడ్డినగర్ పోలీసులు, శ్రీ సత్యనారాయణ, శ్రీ మోహన్‌పాల్ ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలను జూబ్లీహిల్స్ పోలీసులు, శ్రీ సి. నారాయణ ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలను సైఫాబాద్‌పోలీసులు అరెస్టుచేశారు.

మహంకాళి పోలీస్‌స్టేషన్

సికింద్రాబాద్‌లోని 7, 8, 9వార్డుల యూత్‌కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన సత్యాగ్రహ కార్యక్రమాన్ని పి.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటస్వామిరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ., ఐ.ఎన్.టి.యు.సి., మహిళావిభాగం నాయకులతోసహా సుమారు 2000మంది కార్యకర్తలు సుభాష్‌చంద్రబోస్ విగ్రహంవద్దనుండి ఊరేగింపుప్రారంభించి మహంకాళి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసులు అరెస్టుచేసినవారిలో ఎన్.ఎస్.యు.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎల్. శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీ టి. పద్మారావు, వార్డు అధ్యక్షులు శ్రీ నాజలింగం, శ్రీ కె. శ్రీరాములు, శ్రీ వై. లక్ష్మీనారాయణ, శ్రీ లక్ష్మణ్‌గౌడ్, శ్రీ మల్లికార్జున్, శ్రీ హనుమంతరావుయాదవ్, శ్రీ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ ఫొటోపై 'కోట్ల' కోపం

అహింసావాదులహింస'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

"జైల్‌భరో, సత్యాగ్రహం" కార్యక్రమం సందర్భంగా చిలకలగూడ పోలీసుస్టేషన్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు.ఫోటోను మాజీముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర్‌రెడ్డినుంచి ఉత్తర మండలం డి.సి.పి. శ్రీ జె.వి. రాముడు లాక్కొగా శ్రీ రాముడుచేతికి స్వల్పంగా గాయమైంది.

శ్రీ విజయభాస్కర్‌రెడ్డి పోలీసుస్టేషన్‌లోపలికి జొరబడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గదిలో గోడకు వేలాడుతున్న శ్రీ ఎన్.టి. రామారావు ఫోటోను బలవంతంగా లాక్కొని శ్రీ ముకర్రమ్‌షాకు అందించారు. ఆ తర్వాత ఆ ఫోటోను స్టేషన్‌ముందు పగులగొట్టాలని వారు ప్రయత్నిస్తుండగా మధ్యలో నిలబడిన శ్రీ రాముడు అడ్డగించాడు. ఆ ఫోటో గుంజులాటలో డి.సి.పి. శ్రీ రాముడు ఎడమచేతి బొటనవేలుతెగింది. ఆ వెంటనే ఒక కానిస్టేబుల్ తన జేబురుమాలుతో రక్తం ఎక్కువగారాకుండా కట్టుగట్టారు.

జస్టిస్ రామస్వామి ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:

జస్టిస్ రామస్వామితోపాటు ఆరుగురు కొత్త న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.

ఒక సాధారణ సమావేశంలో చీఫ్ జస్టిస్ ఇ.యస్. వెంకట్రామయ్య ఆరుగురు కొత్త జడ్జీలతో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీమతి మీరాసాహెబ్ ఫతిమా బీవీ, శ్రీ రామస్వామి, శ్రీ పరశురామ్ బాబారామ్ సావంత, శ్రీ నరేంద్ర మోహన్ కాస్లివాలా, శ్రీ మదన్‌మోహన్ పుర్చిక్ ప్రమాణస్వీకారం చేశారు.

ఇప్పుడు సుప్రీంకోర్టులో మొత్తం 26 గురు జడ్జీలు ఉన్నారు.

పాలిటెక్నిక్ పరీక్షలు డిసెంబర్1కి వాయిదా

(ఆంధ్రపత్రిక రాజకీయప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

నవంబర్ పదవతేదీన జరగవలసిన పాలిటెక్నిక్ పరీక్షలను డిశెంబర్ ఒకటివరకు వాయిదా వేయవలసివచ్చిందని సాంకేతిక శాఖ మంత్రి శ్రీ డి. సత్యహరాయణ నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియచేశారు.

కొన్ని విద్యార్థిసంఘాలు తనకు అభ్యర్థనలు చేశారని సంబంధిత సిలబస్ జరగని కారణాన ఈ వాయిదా వేయాలని వారు కోరారని అందుకు తాను సమ్మతించినట్టు ఆయన తెలియచేశారు.

17న ఆస్ట్రేలియా-హైదరాబాదు పోటీ

హైదరాబాదు, అక్టోబర్ 6:

ఈ నెల 19వ తేదీన హైదరాబాదులో జరుగనున్న ఆస్ట్రేలియా-ఇంగ్లాండు జవహర్‌లాల్ నెహ్రూ క్రికెట్‌కప్ పోటీకి ముందుగా ఆస్ట్రేలియాజట్టుతో 17వ తేదీన జరుగనున్న ప్రాక్టీస్‌మ్యాచ్‌లో పాల్గొనే హైదరాబాదు జట్టుకు శివలాల్‌యాదవ్ నాయకత్వం వహిస్తాడు.

జింఖానామైదానంలోజరిగే ఈ పోటీలో శివలాల్‌యాదవ్, అబ్దుల్ అజీమ్, ఆర్.ఎ. స్వరూప్, వివేక్‌జయసింహా, ఎ.ఎ. శ్రీధర్, భావిడ్ అబ్దుల్ ఖయ్యూం, రమేష్‌కుమార్, ఎతేషామ్, రమణమూర్తి, రాజేష్‌యాదవ్, వెంకటపతిరాజు, జయకుమార్, రంగరాజ్, జాకిర్‌హుస్సేన్, అక్రమ్‌భాద్రీలు పాల్గొంటారు.

సభలు-సమావేశాలు

శ్రీ జగదంబ అర్చనపరిషత్

శ్రీ రామకృష్ణాపురంలో సాయంత్రం శ్రీ చక్రార్చన, వంగిభోజనం, సుహాసిని పూజ-ముఖ్య అతిథి న్యాయమూర్తి శ్రీ రామానుజులునాయుడు.

తెలుగులలితాకళాతోరణం

సాయంత్రం ఉదిత సినిమాప్రదర్శన-రగిలేగుండెలు.

వెండి,బంగారం ధరలు

మద్రాస్, అక్టోబర్6 :

కడ్డీవెండి కె.జి.	రు. 7100
వెండి (10 గ్రా.)	రు. 72.50
బంగారు (10 గ్రా.)	
స్టాండెడ్	రు. 3630
22 కేరట్లు 1గ్రా.	రు. 314

బొంబాయిలో

కె.జి.వెండి 999 రకం	రు. 6903
916 రకం	రు.6893
10గ్రా. బంగారం స్టాండర్డ్	రు. 3230
22 కేరట్ల బంగారం	2964

సిద్దిపేటజైల్‌భరోలో పోలీసులలాఠీఛార్జ్,గాలిలోకాల్పులు

సిద్దిపేట, అక్టోబర్ 6:

సిద్దిపేటలో 4వ తేదిజరిగిన జైల్‌భరో కార్యక్రమంలో పోలీసుకాల్పులు జరిపారు. ఆర్.డి.వో. కార్యాలయంముందుచేపట్టిన ధర్నాలో దౌర్జన్యకర సంఘటనలుతోటుచేసుకోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ కూడా చేశారు. మూడు రౌండ్లు పోలీసులు గాలిలోనికి కాల్పులు జరిపారు. పోలీసులు చాకచక్యంతో వ్యవహరించడం వల్ల పరిస్థితి అదుపులోనికి వచ్చింది. మెదక్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ టి. మహేంద్రరెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ పాషాఖాన్ హుస్సేన్ మెదక్‌జిల్లా మాజీ గ్రంథాలయసంస్థచైర్మన్ శ్రీ కె.యన్. వసుపతినాథ్ ఆధ్వర్యంలో సుమారు వేయిమంది కాంగ్రెస్‌కార్యకర్తలు పార్టీకార్యాలయంనుండి పురవీధులగుండా ఆర్.డి.వో. కార్యాలయంవరకు ఊరేగింపు జరిపారు. కొంతమంది కార్యకర్తలు ఆర్.డి.వో. ఛాంబర్‌లోకి విజ్ఞాపనపత్రంసమర్పించడానికి వెళ్ళగా ఆర్.డి.వో. శ్రీ మీరాన్ మొహినుద్దీన్ లాఠీఛార్జ్‌చేయమని పోలీసులను ఆదేశించడంతో కాంగ్రెస్‌కార్యకర్తలు రెచ్చిపోయి ఆర్.డి వో.కు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ కార్యాలయంలోగల ఫర్నిచర్, అద్దాలను పగలగొట్టారు పోలీసులు లాఠీఛార్జీచేయగా సుమారు పదిమందికి గాయాలు తగిలాయి. అందులో కాన్సిలర్లు శ్రీ పి సత్తయ్య, శ్రీ పాషాఖాన్ హుస్సేన్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. పోలీసులు మూడురౌండ్లు గాలిలోకాల్పులు జరిపారు ప్రదర్శకులు ఆర్.డి.వో. డిస్పిబొమ్మను తగులబెట్టారు. లాఠీఛార్జ్ జరగగానే వెంటనే ఆందోళనకారులు పురవీధులలోకివెళ్లి దుకాణాలను మూయించివేశారు. మెదక్‌జిల్లా అదనపు పోలీస్‌సూపరింటెండెంట్ సంఘటనస్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.

ఆర్.డి.వో.ను లాఠీఛార్జ్‌చేసిన కానిస్టేబుళ్లను 15 రోజులలో సస్పెండ్‌చేయనట్లయితే ఆందోళనను తీవ్రతరంచేయగలమని తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యతవహించాల్సిఉంటుందని సిద్దిపేట మున్సిపాలిటీకి చెందిన తొమ్మిదిమంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జరిగిన సంఘటనపై హైకోర్టున్యాయమూర్తిచే విచారణ జరిపించాలని కౌన్సిలర్లు డిమాండ్‌చేశారు. శాంతియుతంగా విజ్ఞాపనపత్రాన్ని సమర్పించటానికివెళ్లిన కాంగ్రెస్‌కార్యకర్తలపై ఆర్. డి.వో. లాఠీఛార్జ్‌చేయమని పోలీసులను ఆదేశించడంపట్ల కాంగ్రెస్‌పార్టీ తీవ్రనిరసన తెలిపింది.

అరెస్టయిన శ్రీ విజయ భాస్కరరెడ్డి ,శ్రీ ముఖిర్‌షా

జైలుకెళుతున్న శ్రీ సుధీర్‌కుమార్, శ్రీ ఇంద్రసేనారెడ్డి

సంగారెడ్డిజైల్‌భరోలో 7వేలమంది అరెస్ట్

సంగారెడ్డి, అక్టోబర్ 6:

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పి.సి.సి. ఆదేశం మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బుధవారంనాడు పెద్దఎత్తున జరిగిన ఊరేగింపు, ధర్నాలో సుమారు 7వేలమంది కాంగ్రెస్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్నిప్రాంతాలనుండి కాంగ్రెస్‌కార్యకర్తలు లారీలలో సంగారెడ్డి చేరారు. వేలసంఖ్యలో హాజరైన కార్యకర్తల అరెస్ట్‌కార్యక్రమం రాత్రి అయినప్పటికీ పోలీసులు కొనసాగించారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, సంగారెడ్డి శాసనసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి నాయకత్వంలో బయలుదేరిన ఊరేగింపు స్థానిక అంబేద్కర్‌విగ్రహం, భవానీ ఆలయం, పాతబస్టాండ్‌లమీదుగా జిల్లాకలెక్టర్‌కార్యాలయంవద్దకు చేరింది. వేలసంఖ్యలో హాజరైన కార్యక్రరతల ఊరేగింపుకారణంగా ట్రాఫిక్‌ను గాంధీసెంటినరీస్కూల్, శివాజీనగర్, సినిమారోడ్ లగుండా పోలీసులు మళ్ళించారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి, మాజీపార్లమెంట్‌సభ్యుడు శ్రీ నందిఎల్లయ్య, మాజీశాసనసభ్యులు శ్రీయుతులు పాట్కూర్ లక్ష్మణ్‌జీ, లక్ష్మారెడ్డి, ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు శ్రీ జెట్టి నాగేశ్వరరావు, జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామచంద్రగౌడ్, అందోల్‌మండల యువజ [illegible] మహిళాకాంగ్రెస్ కన్వీనర్ శ్రీమతి విమలాదేవి, కార్యదర్శి శ్రీమతి సక్సేనా, ఇన్‌ఛార్జి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఉమామహేశ్వరి, జిల్లాప్రజాపరిషత్ కో-ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి రుక్మిణీబాయ్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఈర్న యాదగిరి, జిల్లాకాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ దుర్గయ్య, యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వీరారెడ్డి, శ్రీయుతులు రామచందర్, వేణుగోపాల్, పి. ప్రభుగౌడ్ అరెస్ట్ అయినవారిలో ఉన్నారు.

సంగారెడ్డి డి.ఎస్.పి. శ్రీ ఆర్. శ్రీపతిరావు పర్యవేక్షణలో సి.ఐ. శ్రీ కె. చక్రధర్‌రావు పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

కొల్లాపూర్‌లోజైల్‌భరో కాంగ్రెస్‌కార్యకర్తలఅరెస్టు

కొల్లాపూర్, అక్టోబర్ 6:

రాష్ట్రప్రభుత్వ అసమర్థపాలనకు, వైఫల్యాలకు నిరసనగా ప్రదేశ్‌కాంగ్రెస్‌ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర పబ్లిక్ అక్కౌంట్స్ చైర్మన్, కొల్లాపూర్ నియోజకవర్గ ఎం.ఎల్.ఏ. శ్రీ కె. వెంకటేశ్వరరావు, సంగమేశ్వర గ్రామీణబ్యాంక్ చైర్మన్, మాజీకొల్లాపూర్‌తాలూకాసమితి అధ్యక్షుడు శ్రీ కె. రాంచందర్‌రావు నాయకత్వంలో కొల్లాపూర్‌మండల కేంద్రపోలీస్‌స్టేషన్‌ముందు బైఠాయింపులు, జైల్‌భరో కార్యక్రమాలు చేపట్టారు.

తమిళనాడు బియ్యంకోటా పెంపు

మద్రాసు, అక్టోబర్ 6:

నవంబర్‌నెలకు 5వేల టన్నులు, డిసెంబర్‌నెలకు 10వేల టన్నులచొప్పున కేంద్రప్రభుత్వం తమిళనాడుకు బియ్యం కోటాని పెంచింది.

కేంద్ర ఆహారసహాయమంత్రి శ్రీ సుఖ్‌రాంనుకలసిన అనంతరం తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రతికలవారితో మాట్లాడుతూ కేంద్రంపెంచిన కోటాకూడ సరిపోదని వ్యాఖ్యానించారు.

అక్టోబర్‌కి 10వేల టన్నులు, నవంబర్‌కి 20వేల టన్నులచొప్పున కేటాయించాలని కేంద్రమంత్రిని కోరినట్లు శ్రీ కరుణానిధి వివరించారు.

గతసంవత్సరం జనవరినాటినుంచి ఇప్పటివరకు బియ్యంకేటాయింపు 50వేల నుండి 1.05 టన్నులమధ్య ఉండిందని ఆయన తెలిపారు. ఆ తరువాత డి.ఎం.కె. అధికారంలోకివచ్చిన తరువాత కోటా 40వేల టన్నులకు తగ్గిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

హనుమంతరావు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 6:

పి. సి సి (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఆబిడ్స్ పోలీసుస్టేషను ముందు సుమారు 1500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు 'జైల్‌భరో' కార్యక్రమం నిర్వహించారు.

ఉదయం పదిగంటల నుంచి సుమారు 12 గంటల వరకు కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆబిడ్స్ పోలీసు స్టేషన్ ముందు కూర్చుని తమనిరసన తెలియచేశారు.

ఆ తరువాత శ్రీ హనుమంతరావుతో సహా వందలాది మంది కార్యకర్తలను తూర్పుమండలం డిప్యూటీ పోలీసు కమీషనర్ శ్రీ రావులపాటి సీతారామారావు ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్ ఎ. సి. పి. శ్రీ చావరామకోటి, ఆబిడ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. జయప

రాజమండ్రిలో 21న యూత్ కాంగ్రెస్ ర్యాలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 6:

తెలుగుదేశం ప్రభుత్వ తప్పుడు విధానాలు, రైతు వ్యతిరేకత, నిరుద్యోగ సమస్య, పోలీసుల దౌర్జన్యాలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ (ఐ) ఈ నెల 21న రాజమండ్రిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి. సుధీర్‌కుమార్ ప్రకటించారు.

ఈ సందర్భంగా నేడిక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో శ్రీ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ఉదయం 9-30గం.లకు ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది కార్యకర్తలు పాల్గొంటారని, అనంతరం 11-30గం.లకు జరిగే బహిరంగసభలో ప్రముఖనాయకులు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ముకుల్ వాస్నిక్, ఎ. ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి, కేంద్రసంఘం ఇన్‌చార్జ్ శ్రీ అస్కార్ ఫెర్నాండెజ్, పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని శ్రీ సుధీర్‌కుమార్ వివరించారు.

కడపలో తలపెట్టిన ర్యాలీకి బదులుగా రాజమండ్రిలో ర్యాలీని నిర్వహించడానికి పి.సి. సి. (ఐ) అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అంగీకరించారని శ్రీ సుధీర్‌కుమార్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ముఖ్యంగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను, జవహర్ రోజ్‌గార్ పథకం, నగరపాలికచిల్లు, ఎన్నికల వయోపరిమితి 18 సంవత్సరాలకు తగ్గింపు విషయాలను ప్రజలకు వివరిస్తామని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలకు 29రోజులపాటు శైలుశిక్షణపై స్పీకర్ రూలింగ్‌నుకూడా విశ్లేషిస్తామని ఆయన తెలిపారు.

సదస్సులు

రానున్న ఎన్నికలదృష్ట్యా ఎన్నికల అంచనాకు ఒక కార్యాచరణ పథకాన్ని చేపట్టామని అందులో భాగంగా ఈ నెల 7నుండి 15వరకు రాష్ట్రంలోని అన్ని శాసనసభా నియోజకవర్గాలలో యూత్ కాంగ్రెస్ సదస్సులు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సదస్సుల్లో తెలుగుదేశంపాలన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని ఆయన పేర్కొన్నారు.

క్రమశిక్షణాసంఘం

ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘానికి ఉపాధ్యక్షులుగా శ్రీ డి. శంకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ముష్కాన్ షబ్బీర్‌అలీ, కార్యదర్శిగా శ్రీ శ్రీనివాస్‌ను నియమించినట్లు శ్రీ సుధీర్‌కుమార్ తెలిపారు.

సంతాపం

సీనియర్ జర్నలిస్ట్ శ్రీ ఆర్.వి. శేషాద్రి ఆకస్మిక మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్ సంతాపం ప్రకటించారు.

సిక్కుమతస్థులపై అమెరికాలోవివక్ష,

వాషింగ్టన్, అక్టోబరు 6:

మతసంబంధమైన ఆభరణాలు ధరించకూడదని ఒక సిక్కు మహిళను వేధించి ఉద్యోగం నుండి తీసివేసినందుకు బర్గర్ కింగ్ అనే అమెరికా ఫాస్ట్‌ఫుడ్ సంస్థపై అమెరికా ప్రభుత్వ సంస్థ కోర్టులో కేసు వేసింది.

దర్శన్‌మన్ అనే సిక్కుమహిళ ఉక్కుకడియాన్ని ధరించకూడదని పలుమార్లు హెచ్చరిక చేసినా ఆమె పాటించకపోవడంతో ఆమెను వంటచేసే ఉద్యోగం నుండి బర్గర్‌కింగ్ మేనేజర్ తొలగించారు. సిక్కుమతంపై విశ్వాసంగల మన్, అది తమ మతాచారమని, కరాను తోటి ఉద్యోగులకు కనిపించకుండా బట్టలవెనుకధరిస్తామని చెప్పినా యాజమాన్యం ఆమెను ఉద్యోగం నుండి తీసివేసింది. ఈ విషయాన్ని వలసవచ్చినవారిపట్ల ఉద్యోగాలలో వివక్ష చూపుతున్న విషయాలను పరిశీలించే అమెరికా ప్రభుత్వ సంస్థ సమాన ఉద్యోగావకాశాల కమిషన్ (ఇ.ఇ.ఓ.సి)కు ఆమె ఫిర్యాదుచేశారు.

మన్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, ఉద్యోగం కోల్పోయినందుకు ఆమె కోల్పోయిన జీతాన్ని ఇవ్వాలని ఇ.ఇ.ఓ.సి. హ్యూస్టన్ కోర్టులో కేసు వేసింది.

సోవియట్ అణుపరీక్ష

మాస్కో, అక్టోబరు 6:

మధ్య ఆసియాలోని స్టెప్పీస్ ప్రాంతంలో సోవియట్ యూనియన్ అణు పరికరాన్ని పేల్చింది. అణుసాంకేతికతను అధునాతనపరిచేందుకు ఈ పరీక్ష జరిపినట్లు టాస్‌వార్తా సంస్థ పేర్కొంది. ఈ పేలుడు 20 కిలో టన్నుల శక్తి వున్నట్లు టాస్ తెలిపింది. ఈ పరీక్ష భూగర్భంలో జరిగింది. ఈ ప్రాంతంలో రేడియేషన్ ప్రభావం మామూలుగానే ఉన్నట్లు టాస్ ప్రచురించింది.

పాతాళగంగలో 'రిలయన్స్' రంగులహరివిల్లు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

పాతాళగంగ.....జనావాసాలకీ, మహానగరానికీ కాస్తంత దూరానవున్న వెనుకబడినప్రాంతం. ఎన్నేళ్ల నుంచి ఇరుకుగా వుండే జాతీయరహదారి నుంచి కుడిప్రక్కగా కొండల నడుమపోతే హో మారుమూలన పడేసినట్లుగా వుంటుంది పాతాళగంగ. అది మారుమూలన పడేసినట్లుగా వున్నా, వెనుకబడిన ప్రాంతమైనా భారతదేశ చిత్రపటంలో ఒక ప్రాముఖ్యతను సంపాయించుకున్న పారిశ్రామికారణ్యం. ఆ పారిశ్రామికారణ్యంలో హో వివరంలా వెలిసింది పాతాళగంగ కాంప్లెక్స్. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యాన్ని సంపాదించుకున్న పారిశ్రామిక సంస్థ "రిలయన్స్" అంతర్భాగమే ఈ పాతాళగంగ కాంప్లెక్స్.

ఈ కాంప్లెక్స్‌లోనే జనాన్ని ఆకట్టుకునే వస్త్రాల తయారీకి ఉపయోగించే కృత్రిమనూలును ఉత్పత్తి చేసేది. ఈ కాంప్లెక్స్‌లోనే కృత్రిమ నూలును ఉపయోగించి రంగురంగుల పరివిల్లును మరిపించే వస్త్రాలను తయారు చేసేది. సుమారు నాలుగు వందలపైచిలుకు ఎకరాల విస్తీర్ణంలో అత్యంత అధునాతన సౌకర్యాలతో కొత్తపుంతలు తొక్కిన సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొని విస్తరిస్తున్న ఈ పాతాళగంగ కాంప్లెక్స్ మరో ఇరవైనాలుగు నెలల్లో మరింతగా విస్తరిస్తుందని చెప్పటం అతిశయోక్తి కానేరదు. రమారమి ఏడేళ్ళక్రితం కొండరాళ్ళతో, చెట్టుచేమల్తో నిండివున్న ఈ ప్రాంతం ఇవాళ్టికన్నా త్వరలో మరింతగా అభివృద్ధి చెందుతుందనడంలో కూడ ఎంతమాత్రం అతిశయోక్తి కానేరదు.

885000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి వేలటన్నుల సిమెంట్, ఇనుమును ఉపయోగించారు. దీని విద్యుత్ సరఫరాకోసం



అంబానీతో తనయులు ముఖేష్, అనిల్

1162 కిలోమీటర్ల పొడవున కేబుల్స్, 456 కిలోమీటర్ల పొడవున పైప్‌లైన్లు వున్నాయి. ఈ కాంప్లెక్స్ కోసమని రు. 1500 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. మహారాష్ట్రలోని ఏ ప్రైవేట్ యాజమాన్యం కూడా ఇంతపెద్ద మొత్తంలో ఇప్పటి వరకు పెట్టుబడిపెట్టలేదు. దేశం మొత్తంమీద అయితే మరో అయిదు సంస్థలు మాత్రమే ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడిని పెట్టారు.

ఇది ఇలావుండగా-1989 జూలై 24 న రిలయన్స్‌ఘోషతో పరుగులుతీసి పాతాళగంగానది పాతాళగంగతో పాటు మరో రెండు గ్రామాల్ని నిలువునా ముంచేసింది. సుమారు ఎనిమిది గంటలపాటు కురిసిన భారీవర్షం, వీచిన పెనుగాలులు పారిశ్రామికారణ్యాన్ని ధ్వంసంచేశాయి. అయినా 'రిలయన్స్' అధినేత శ్రీ ధీరూభాయ్ అంబానీ ఎంత మాత్రం చెక్కు చెదరలేదు. ఈ భీభత్సం రిలయన్స్ వాటాదారులు కెంతమాత్రం నష్టాన్ని కలిగించలేక పోయింది. ఈ భీభత్సంలో పాతాళగంగ 384 మంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంది. అయినా వీరిలో రిలయన్స్‌కు చెందిన వారెవరూ లేరు. కనిపించకుండా పోయిన 264 మందిలో రిలయన్స్‌కు చెందిన వొక్కరు కూడలేదు. 15 వందల కుటుంబాలు నిరాశ్రయులైనప్పటికీ వారిలో రిలయన్స్‌కు చెందిన వారెవరూలేరు. అయినా రిలయన్స్ అందరికీ అండగా నిలిచింది. సుమారు 85 భారీ యంత్రపరికరాలు వరదతాకిడికి దెబ్బతిన్నాయి. అయితే నెలరోజుల లోపలే పాతాళగంగ కాంప్లెక్స్ యూనిట్లు తిరిగి తెరుచుకొంది.

ప్రపంచంలోని ఏ సంస్థ సాధించని సమర్థతను ఉత్పాదకతను రిలయన్స్ సాధించిందని చెప్పటంలో ఎంత మాత్రం సందేహంలేదు. రాగా పాతాళగంగ కాంప్లెక్స్‌లో పాలిస్టర్ ఫిలమెంట్ యార్న్(P.F.Y), పాలిస్టర్ స్టేపిల్ ఫైబర్(P.S.F.), లినియర్ ఆల్కిల్‌బెంజన్ (L.A.B.), విభాగాలు అధునాతన సాంకేతిక యంత్రసామగ్రిని కలిగివున్నాయి. సుమారు రెండువేలపైచిలుకు మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు సంస్థ ఆశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నారు.

ఇదిఇలావుండగా పాతాళగంగ కాంప్లెక్స్‌లోని నాలుగు ప్లాంట్లు మూడు విభాగాలుగా పని చేస్తున్నాయి. పైబర్స్ డివిజన్, పైబర్స్ ఇంటర్మీడియట్ డివిజన్, డిటర్జెంట్స్ ఇంటర్మీడియట్ డివిజన్ అనేవే ఈ మూడువిభాగాలు. ఇక్కడ కూడా పైబర్స్ డివిజన్‌లో మరో రెండు శాఖలున్నాయి-ఫిలమెంట్‌యార్న్, పాలిస్టర్ స్టేపిల్ ఫైబర్ యూనిట్లు ఇంచుమించు ఎనిమిదేళ్ళ క్రితం నెలకొల్పిన ఫిలమెంట్ యార్న్‌యూనిట్ 32 వేల 300 టన్నుల ఉత్పాదక సామర్థ్యాన్ని కలిగివుంది. ఇది బహుతక్కువ వ్యవధిలోనే పాలిస్టర్ ఉత్పత్తిని రెట్టింపు చేసింది. నాణ్యత ఏమాత్రం దెబ్బ తినకుండా నిముషానికి 750 మీటర్లు ఉత్పత్తిచేసే శక్తి రిలయన్స్ సంస్థకుంది. మరింత అధునాతన సాంకేతిక యంత్రసామగ్రిని సమకూర్చుకొనేందుకు రిలయన్స్ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. తమ ఉత్పాదక నాణ్యత ఏ మాత్రం దెబ్బతినకుండా, మరింత మెరుగులు దిద్దుకోవటానికి వీలుగా రిలయన్స్ పరిశోధనావిభాగం సమర్థవంతంగా పనిచేస్తోంది. ఈ విభాగానికి కేంద్రప్రభుత్వ గుర్తింపు కూడావుంది.

రిలయన్స్ వస్త్రాలకోసం వినియోగిస్తున్న నూలు ఎంతగా ఎగుబడితాలో, రిలయన్స్‌ను అధిగమించాలని ఇతర వస్త్రసంస్థలు పోటీపడుతున్నాయి.

1986 జూన్‌లో అమెరికాకు చెందిన టి.ఐ.డుపాంట్ డివిజన్స్ సంస్థ సాంకేతిక సహకారంతో పాలిస్టర్‌స్టేపిల్ ఫైబర్ యూనిట్‌ను నెలకొల్పారు. దీంతో దేశంలో పాలిస్టర్‌ఉత్పత్తిచేసే ఎతెక్స్ సంస్థల సరసన రిలయన్స్ చేరింది. పి.టి.ఎ. (P.T.A.) యూనిట్‌ను 1987 డిసెంబర్‌లో నెలకొల్పారు. దేశంలోనే ఇది తొలిసంస్థ. పి.టి.ఎ. ఉత్పత్తి వలన భారీ ఎత్తున విదేశీమారకద్రవ్యం ఆదా అవుతోంది. ఈ యూనిట్ సామర్థ్యం ప్రతి ఏటా లక్షలటన్నులదాకా వుంటుంది. డిటర్జెంట్స్ ఇంటర్మీడియట్ డివిజన్‌లో ప్రారంభించిన "లీనైర్ ఆల్కిల్ బెంజన్" సామర్థ్యం ప్రతిఏటా 60 వేల టన్నులుంటుంది. దీనిని 'రిలాట్' అనే పేరుతో మార్కెట్‌లో విడుదలచేశారు. దిగుమతి చేసుకునే డిటర్జెంట్ కంటే తక్కువధరకు దొరకటంవల్ల 'రిలాట్'కు మంచి అమ్మకాలున్నాయి. ఈ యూనిట్‌వల్ల ప్రతిఏటా రు. 65కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతోంది.

గుజరాత్‌లో క్రాకర్ కాంప్లెక్స్ నెలకొల్పేందుకు రిలయన్స్ చేసిన ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఇక్కడ ప్రతిఏటా 3లక్షల 20వేల టన్నుల ఇథలైన్, లక్ష 44వేల టన్నుల ప్రొపలైన్, 98వేల టన్నుల బ్యూటాడైన్‌లతో పాటు మరికొన్ని ఉత్పత్తులను చేసేందుకు రిలయన్స్‌కు ప్రభుత్వ అమోదం లభించింది. ఈ పరిశ్రమకు అవసరమైన ముడినరుమలను రిలయన్స్ పెట్రోకెమికల్స్ సరఫరాచేస్తుంది. శుద్ధిచేసిన బెంజపథలిక్‌ఆసిడ్, పెరాక్సైడ్స్ మొదలైన వాటి పూర్తిస్థాయి ఎగుమతులు కొనసాగించాలని రిలయన్స్ యోచిస్తోంది.

అసలు సంగతి చెప్పకుండా సైనికపరిష్కారమా!!!

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 6:

పాకిస్తానుగానీ, అమెరికానుగానీ పేర్కొనకుండా ఆఫ్ఘనిస్తాన్‌లో హింసాకాండకు స్వస్తిచెప్పేందుకు మిలిటరీ పరిష్కారం అనే ఆలోచనను వదిలేయమని భారత్ కోరింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ విదేశాంగమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు సోవియట్ దేశాల ఉపసంహరణ జరిగాకకూడా అక్కడ మారణహోమం కొనసాగుతున్నందుకు ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు.

జెనీవా ఒప్పందాన్ని అమలుపరిచి, మిలిటరీ పరిష్కారానికి స్వస్తిచెప్పి అన్నివర్గాల సామరస్యంతో రాజకీయపరిష్కారంగురించి ఆలోచించాలని శ్రీ నర్సింహారావు అన్నారు.

అమెరికాను ప్రత్యక్షంగా ప్రస్తావించకుండా కొన్ని పెద్దపారిశ్రామికదేశాలు ఇతరదేశాలపై తమ వాణిజ్య విధానాన్ని బలవంతంగా ప్రయోగించటాన్ని ఆయన ఖండించారు.

మిలిటరీపరంగా సమస్యను పరిష్కరిస్తామంటూ ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు మరింత బాధను పంచిపెడుతున్నారని శ్రీ నర్సింహారావు అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో సమస్యల పరిష్కార మార్గం అన్వేషణకు ఇటీవల అధ్యక్షుడు నజీబుల్లాయిచ్చిన పిలుపుకు స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ నర్సింహారావు అన్నారు.

గాల్ఫ్‌లో అభివృద్ధి కుంటుపడడంటంపై శ్రీ నర్సింహారావు విస్మయాన్ని వ్యక్తంచేశారు. అయితే కొరియా ప్రజల కోరికలకుమాత్రం శ్రీ నర్సింహారావు మద్దతును తెలిపారు. జాతివివక్షతను ఖండించాలని, ఫిజీలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచదేశాలు గర్హించాలని శ్రీ నర్సింహారావు కోరారు.

బర్మాపై ప్రస్తావిస్తూ శ్రీ రావు మ్యాన్‌మార్‌లో పరిస్థితి అల్లకల్లోలంగా తయారైందని, ప్రజల స్వాతంత్ర్యాన్ని కాలరాస్తున్నారని ఆయన అన్నారు. బర్మా ప్రభుత్వం ప్రజల కోరికలకు అనుగుణంగా స్పందించి, వారి స్వాతంత్ర్యాన్ని కాపాడి అక్కడ పరిస్థితిని అదుపులోకి తీసుకువస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ రావు వ్యక్తంచేశారు.

సైప్రస్ వివాదంపరిష్కారం అవ్వటంతోపాటు మధ్యఅమెరికాలో శాంతి నెలకొనటంపై శ్రీ రావు హర్షాన్ని వెలిబుచ్చారు.

కౌలాలంపూర్ కామన్వెల్త్

కౌలాలంపూర్, అక్టోబరు 6:

కౌలాలంపూర్‌లో ఈనెల 18 నుండి 24 వరకు సమావేశమవుతున్న కామన్‌వెల్త్ దేశాల ప్రభుత్వాధిపతులకు (బోగమ్) గౌరవసూచకంగా ఎలిజబెత్‌రాణి విందు ఏర్పాటుచేయనున్నారు.

కామన్‌వెల్త్ అధ్యక్షురాలి హోదాలో, కామన్‌వెల్త్ నాయకులతో ఫోటోలు దిగి, సాంప్రదాయకంగా విందు ఏర్పాటు చేసేందుకు ఎలిజబెత్‌రాణి బోగమ్‌కు హాజరవుతున్నారు.

ఆమె మలేషియాకు చేరుకునేముందు, మూడురోజుల సింగపూర్ పర్యటనలో అధ్యక్షుడు లీకువ్‌వీ, ప్రధాని లీకువాన్ యూలను కలుసుకుంటారు.

"బసవతారకం" పేరిట క్రొత్తజిల్లాకై విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 6:

రాయలసీమలోని అనంతపురం, చిత్తూరుజిల్లా కేంద్రాలు ఆయా జిల్లాలోని దూరాలు 200 కిలోమీటర్ల దూరంలోనున్న మారుమూలగ్రామాల ప్రజలకు చాలా అసౌకర్యంగావున్న దృష్ట్యా వైదేహి జిల్లాలను విభజించి క్రొత్తగా మరో రెండు జిల్లాలను ఏర్పాటుచెయ్యాలని అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీ మాజీ కౌన్సిలర్ శ్రీ ఎం.వి. జె. గుప్త ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు సమర్పించిన ఒక మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాత్రాస్థలమైన తిరుపతి పట్టణంజిల్లా కేంద్రమైన చిత్తూరుకు సుమారు 8కిలోమీటర్లదూరంలోవుందని, ప్రతిదినం కొన్నివేలమంది యాత్రికులు తిరుపతిని సందర్శిస్తారని, ముఖ్యంగా విజయదశమివంటి పండుగల రోజుల్లో యాత్రికులసంఖ్య ఎక్కువై పట్టణంలో శాంతిభద్రతలసమస్య క్లిష్టంగావుంటుందని కాబట్టి శ్రీ బాలాజి జిల్లాపేరిట మరో జిల్లాను ఏర్పాటుచెయ్యాలని ఆయన కోరారు.

అలాగే అనంతపురంజిల్లాను విభజించి బసవతారకంజిల్లా పేరిట మరోజిల్లాను ఏర్పాటుచెయ్యవలసిన అవసరంవుందని ఆయన చెప్పారు. 4 జిల్లాలుగల రాయలసీమ ప్రాంతాన్ని పరిపాలన సౌలభ్యంకోసం 6జిల్లాలుగా (చిత్తూర్, శ్రీబాలాజీ, కడప, కర్నూల్, అనంతపురం, బసవతారకం) విభజించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

తూర్పుజర్మనీలో 14 న నెహ్రూ స్టాంపు విడుదల

బొంబాయి, అక్టోబరు 6:

నెహ్రూ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 14 న జవాహర్‌లాల్‌నెహ్రూపై టి.వి. డాక్యుమెంటరీ చిత్రంతోపాటు, ఒక తపాలాబిళ్లను కూడా జర్మన్ డెమొక్రెటిక్ రిపబ్లిక్‌లో విడుదల చేస్తారు. బెర్లిన్‌లో ఒక ఎగ్జిబిషన్ కూడా ప్రారంభిస్తారు. ఈ విషయాన్ని బుధవారం జర్మన్ జి.డి.ఆర్ కౌన్సిల్ జనరల్ వుల్ఫ్‌గాంగ్ పత్రికలవారికి వివరించారు. అదేవిధంగా భారతదేశంపై రిచర్డ్ క్రెస్ట్ ఒక పుస్తకాన్ని రాస్తారని కూడా జర్మన్ చెప్పారు.

అదేవిధంగా భారత్‌లో జరిగే బొంబాయి చలనచిత్రోత్సవాలలో జి.డి.ఆర్. పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు.

రాజేంద్రనగర్ ఎస్.ఐ.బదిలీకి డిమాండ్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబరు 6.

కులంపేరుతో నానా దుర్భాషలాడి కేవలం హరిజనులపైనే దౌర్జన్యాలు జరుపుతున్న రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివరామకృష్ణయ్యను వెంటనే సర్వీసునుండి తొలగించి, న్యాయవిచారణకు ఆదేశించాలని డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా నేడిక్కడ జరిగిన విలేఖరులసమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ హరివర్ధన్, బద్వేల్ తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ బాల్‌రాజ్, డాక్టర్ అంబేద్కర్ యువజనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. జాన్ మాట్లాడుతూ అరెస్టయినవారికి భోజనంతీసుకువెళ్ళిన వ్యక్తులను కులం పేరుతో దూషించి చేయిచేసుకున్నాడని ఆరోపించారు.

రాజేంద్రనగర్ మున్సిపాలిటీపరిధిలోని శివరాంపల్లి గ్రామం 14వ నంబర్ వార్డులోని హరిజనవాడనుండి శ్రీ నాగయ్య, శ్రీ బాలయ్యలను గతనెల 16న రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ విషయాన్ని కౌన్సిలర్‌ల దృష్టికి తీసుకురాగా, కౌన్సిలర్‌లను సైతం ఎస్.ఐ. బాతరుచేయలేదని వారు ఆరోపించారు.

పోలీసుల బారినుండి ప్రజలకు రక్షణ కల్పించాలని సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

లారెన్స్ అండ్ టర్బో కేసు 18కి వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబరు 6:

లారెన్స్ అండ్ టర్బో దాఖలుచేసిన బదిలీ పిటిషన్‌పై విచారణను గురువారం సుప్రీంకోర్టు అక్టోబర్ 18కి వాయిదావేసింది.

కంపెనీ జారీచేస్తున్న మేగా వాటాలను డిసెంబర్ 5 తరువాత కేటాయిస్తామని హామీ ఇచ్చిన తరువాత సుప్రీంకోర్టు ఈ తీర్పు చెప్పింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురణదారులు కంపెనీ పిటిషన్‌ను త్వరగా పూర్తిచెయ్యాలన్న కోరికమేరకు ప్రముఖన్యాయవాది రామ్‌జెత్మలానీచేసిన వాదనల అనంతరం కోర్టు ఈ నిర్ణయానికి వచ్చింది. దీనితోపాటు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి వ్యతిరేకంగా కంపెనీ దాఖలుచేసిన కోర్టు ధిక్కారపిటిషన్‌లనుకూడా కోర్టు పరిశీలిస్తుంది.

దినఫలం

7-10-1989 శనివారం
గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. అశ్వయుజ మాసం శు. సప్తమి : శనివారం.

1989వ సం. అక్టోబరు 7, శనివారం. శని: శు. సప్తమి: సా. 6-03, మూల: వ. 3-49, వర్జ్యం: వ. 2-06 మొదలు 3-49 వరకు. వర్జ్యం: రా. 1-52 మొదలు 3-32 వరకు.

1989వ సం. అక్టోబరు 8, ఆదివారం. ఆది: శు. అష్టమి: సా. 6-31, పూ.షా. : సా. 4-56. వర్జ్యం: రా. 1-03 మొదలు 2-41 వరకు.

మేషం: సాధుసజ్జన సాంగత్యమున్నది. వృత్తియందు వికాసమున్నది. చేసిన రాజకీయయత్నం సానుకూలమవుతుంది. కృషిలోపం చేయకండి.

వృషభం: ధనవనతి, అనుకూలమిత్ర సమాగమం, వృత్తియందు పెంపు, ఆరోగ్యవృద్ధి, ఏమయినా అధికవ్యయం. ఇరుగుపొరుగు తగవాదాలు తెచ్చుకోకండి.

మిథునం: పిలిచినచోటికి వెళ్లటం, పదిమందిని కలిసికోటం, మృదువుగా సంభాషించటం నేర్చినవారికి ఏ లోటు లేదు. ధనవిషయంలో ఏ లోటు రాదు, గ్రహించండి.

కర్కాటకం: మీ వ్యాపారం శుభదాయకం. లాభప్రదం రాజకీయరంగాన మీకు ప్రసిద్ధి ఉండనే ఉన్నది, కాపాడుకోండి. ప్రాజాసేవయే ధ్యేయం.

సింహం: అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన దినం. దైవకార్యానుకూలత, యుక్తితో ఒకానొక వ్యవహారం సానుకూలంగా దించుకొంటారు.

కన్య: శుభదాయకదినం. ధనవంతుల స్నేహం, ఉద్యోగరంగాన ప్రసిద్ధి, కళాసాహితీరంగాన అనుకూలం. తద్వారా ధనాగమనం, గ్రహించాలి.

తుల: కళారంగప్రసిద్ధి. ఆరోగ్యసిద్ధి. అపూర్వ వస్తుసేకరణకు ఆస్కారం. ఉద్యోగరీత్యా ఏదో మేలు చేకూరుటగమనింపదగిన అంశం.

వృశ్చికం: ఆదాయానికి ఏ విధంగా లోపంలేదు. అయినా ఏం లాభం? అధిక వ్యయం చేయవలసిన దినం. అప్పులున్నారా, గ్రహించాలి.

ధనుస్సు: దినమంతా మేలే. వృత్తిరీత్యా అనుకూలం. శుభదాయకదినం. ఇరుగుపొరుగు సహకారం. బంధుమిత్రసమాగమం, గ్రహించాలి.

మకరం: అధిక లాభదాయకదినం. విదాపత్తల సహాయమున్నది. చేసే వృత్తియందు పెంపు. కానివారున్నారు, గ్రహించి మెలగండి.

కుంభం: శుభావహం, సుకరమైనదినం. ఆప్తమిత్ర సహాయమున్నది. అపూర్వ వస్తుసేకరణకు ఆస్కారం. కళారంగాన మీ శక్తి చిత్రరంగప్రసిద్ధులను ఆకట్టుకొంటుంది.

మీనం: ఈ దినాంతన ఊహించని మేలు చేకూరుతుంది. ఒకవేళ అప్పులయినా వసూలుకావచ్చు. ఎలాంటి లోపంలేని దినం. సభాగౌరవమున్నది, గ్రహించండి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

UPSC

Advt. No. 40

Applications on prescribed form are invited by the 6th November, 1989 (20th November, 1989 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh) Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post

AGRICULTURE MINISTRY

1. One Nutritionist, Central Poultry Trg Instt, Deptt of Agri & Coop Rs 3000-5000 (T E Rs.3870) 50 yrs EQ (i) Deg in Veterinary Sc or Animal Husbandry or eqv (ii) Post Grad deg in Animal Nutrition preferably in Poultry Nutrition or eqv. (iii) 7 yrs exp in teaching and/or res in the field of Poultry Nutrition or in the management of a large poultry farm

COMMERCE MINISTRY

2. One Asstt Dir of Inspection (Metallurgical Chemicals), DGS&D, Deptt of Supply. Rs 2200-4000 (T.E. Rs. 2838). 35 yrs. EQ . (i) M.Sc deg in Chemistry or eqv. (ii) 2 yrs pract trg or apprenticeship in a Met. Chemicals Lab (iii) One yr's pract exp in a supervisory position of dealing with chemical analysis of ferrous and non ferrous metals.

3. One Asstt Dir (Electrical), National Test House, Deptt of Supply *(Resvd for ST failing for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 2838). 40 yrs. EQ . (i) Master's deg in Applied Physics or deg in Electrical Engg or eqv. (ii) 3 yrs pract exp in the testing of stores in a recog Lab or Instn in one or more of the following branches. (a) in electrical stores, measuring instruments or equipment and Photometry of lamps and illumination technology; or (b) in high voltage testing lab, dealing with high voltage testing of electrical materials or accessories; or (c) in electrical communication Engg materials and equipment or components or res work in this field; or (d) in secondary batteries and similar power supply components or equipment; or (e) in room air-conditioner, desert coolers, water coolers, refrigerators with auxiliary components.

CIVIL AVIATION & TOURISM MINISTRY

4. Two Scientific Offcrs, Civil Aviation Deptt. *(1 post resvd for ST).* Rs 2200-4000 (T.E Rs. 2838). 35 yrs EQ . (i) Deg in Aeronautical Engg or eqv. (ii) 3 yrs professional exp

DEFENCE MINISTRY

5. One Sr Scientific Offcr, Gr I (Explosives), Dte General Quality Assurance, Deptt of Def Production *(Resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 3870). 40 yrs. EQ : (i) Atleast 2nd Cl Master's deg in Sc viz. Chemistry or eqv. (ii) 4 yrs pract exp in production/ dev/quality assurance in the field of explosives.

6. Two System Analysts, Deptt of Def. *(1 post each resvd for SC & ST).* Rs. 2200-4000. (T.E. Rs. 2838). 40 yrs. EQ : (A) (i) Deg in Mechanical/ Marine/Electrical/Electronics/Industrial Engg/ Naval Architecture or eqv. (ii) 3 yrs exp in programming/system analysis in an electronic data processing unit. OR (B) (i) Master's deg in Physics/Maths/Statistics/Operational Res or eqv (ii) 3 yrs exp in programming/system analysis in an electronic data processing unit.

7. Two Sr Scientific Offcrs, Gr II, Dte General Quality Assurance, Deptt of Def Production. *(1 post resvd for SC)* Rs. 2200-4000 (T.E. Rs. 2838). 30 yrs. EQ : General Stores & Textiles For Post I : (i) 2nd Cl Bachelor's deg in the Leather Technology or eqv. (ii) 2 yrs pract exp in production/dev/quality assurance in the field of leather products For Post II : (i) 2nd Cl Master's deg in Sc (Botany) or eqv with specialisation in Timber Anatomy. (ii) 2 yrs pract exp in production/dev/quality assurance in timber and timber products

HEALTH & F.W. MINISTRY

8. One Asstt Prof of Paediatric Surgery, Deptt of Health. *(Resvd for SC).* Rs. 3000-5000 + NPA (T.E. Rs. 4815). 50 yrs. EQ .

మరాళ ఓర్పు, సహనం అసాధారణం !

శైలకుమార్‌గారి "కథానాయకి" సీరియల్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. అసాధారణ సహనం, ఓర్పు, మరాళ పాత్ర ద్వారా ప్రదర్శింపచేస్తున్న తీరు ప్రశంసనీయం.

సినిమా పరిశ్రమలో ఓ నటి జీవితాన్ని, ఆమె ఎదుర్కొనే పరిస్థితులను, తెరవెనుక దృశ్యాలనూ చక్కగా వివరిస్తున్నారు శైలకుమార్. "కథానాయకి" కథనం అత్యంత సహజంగా ఉంది. తిలక్, సూర్య తేజ, పాత్రలు బాగున్నాయి. కాని ఆ పైజమా, జబ్బా వేసుకుని వీళ్లను, మరాళను అనుసరిస్తున్న వ్యక్తి జాడ మాత్రము వివరించకుండా చాలా సస్పెన్స్‌గా వుంచారు రచయిత.

కొంగే చంద్రశేఖరరావు,
సదాశివపేట, ఆదోని.

సినీతారల సెక్స్‌ఫోటోలు

పత్రిక ఇటీవల ఎన్నో మార్పులకు దోహదపడుతున్నందుకు ఆనందం.

'కథానాయకి' సీరియల్‌కు అసభ్యమైన సినీతారల ఫోటోలు ప్రచురిస్తున్నారు. అది లేకపోయినా సీరియల్ చదవగలం. శీర్షికలు ఎంతో విశ్లేషణాత్మకంగా ఉండి, ఆసక్తికరంగా చదివిస్తున్నాయి. ఈ సినీతారల సెక్స్ చిత్రాలు ఆవండి: సర్క్యులేషన్ పెంచడము కోసమే ఆ పద్ధతి అవలంభిస్తే చెప్పేదేమీ లేదు.

గట్టా రత్తయ్య
గాంధీచౌక్, తెనాలి.

ఇంటరెస్టింగ్ సీరియల్

'కథానాయకి' సీరియల్ మరి వెరైటీగా ఇంటరెస్టింగా సాగుతున్నది. ఎప్పటినుంచో మీ పాఠకులనిగా కొనసాగుతున్న నాదొక మనవి. ఈ మధ్య ఓ రోజు సీరియల్ భాగాన్ని విడి షీట్ మీద ఇస్తూ వెనుక పేజీ మీద కలర్ సినిమా చిత్రాన్ని (ప్రకటన) ఇవ్వడంతో మా గ్రంథాలయంలో ఆ కాగితం చోరికి గురై సీరియల్ భాగం. 'మిస్' అయిపోయింది. చాలా మంది పాఠకులు సీరియల్ కోసం విలవిలలాడారు. కనుక కలర్ ఫోటోకివతల పేజీలో ఇవ్వకుండా సీరియల్ భాగాన్ని రెండవ పేజీ (సుదక్షితం) లో ప్రచురించాలని మీ పత్రికను కోరుతున్నాను.

తాడిగణపతిరామారెడ్డి,
బి. ఎస్‌సి., బి. ఇడి.
మహేంద్రవాడ, అనపర్తి మండలం (తూ.గో.)

డైలీ సీరియల్ — 21

శైలకుమార్ కథానాయకి

"ఏమయ్యాడ్రా వీడు?" ఆశ్చర్యంగా అడిగాడు

"క్యాంటీన్ బయట బాగా ఎండగా వుంది. ఓ ప్రక్కగా చెట్టునీడలో నిలబడి వున్నాడు సూర్య. దూరంగా రోడ్డుకేసి చూస్తున్నాడు."

"ఏరా, హఠాత్తుగా మాయమయ్యావ్?" అడిగాడు శ్రీకంఠ.

సూర్య వెనక్కి తిరిగి దగ్గరగా వస్తున్న వాళ్ళను చూశాడు.

"బైరాగి సైకిల్ మీద వెళుతూ కనిపించాడు. పిలుద్దామని వచ్చాను. ఇంతలో వెళ్ళిపోయాడు!"

"అతను మనల్ని కలవమన్నది ఈరోజే కదా?"

"అవును" తలవూపాడు సూర్య.

ముగ్గురూ కదిలి ఆడిటోరియం ప్రక్కన చెట్టు నీడలో కూర్చున్నారు. రోడ్డుమీద విద్యార్థులు తిరుగుతున్నారు.

"బైరాగి చెప్పిందంతా నిజమనంటావా" సూర్య మొహంలోకి చూస్తూ అడిగాడు శ్రీకంఠ.

"ఈ రోజు కలవమన్నాడు కదా, చూద్దాం ఏం చెబుతాడో!"

"చెప్పేదేముందిరా ఆమెను ప్రేమిస్తే ఆమె మనకు లభిస్తుంది అంటాడు!"

"యూనివర్శిటీలో వున్న అమ్మాయిలనే ప్రేమించలేకపోతున్నాము. ఇక మరాళ లాంటి స్త్రీని ప్రేమించటం ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే ఇవన్నీ కుదరని పనులు!" గంభీరంగా వుంది సూర్య గొంతు.

"ఆమె తనను గూర్చి అతి గర్వపడుచుండు
కానపిలువబోదు తానునన్ను
ఏను స్వాభిమాన నిరతుడగావున
పిలువకుండలోను కలియుటెట్లు.....!"

రాగయుక్తంగా పాడాడు తిలక్.

"కాని ఏదో రిస్క్ చేస్తే ఆమెతో గడపటం కుదురుతుందని అన్నాడు కదా" సాలోచనగా అన్నాడు శ్రీకంఠ.

"అదేదో చెప్పి చావలేదు కదా!" విసుగ్గా అన్నాడు తిలక్.

అది నిజమే అయితే, ఆమె కోసం ఎంత రిస్కు చెయ్యచ్చు! సూర్య అన్నాడు.

"తన అందంతో దేశాన్నే ఊపేస్తున్న సెక్స్ బాంబ్ ఆమె. ఆమె లభిస్తుందంటే నేను ఎంత సాహసం చెయ్యమన్నా చేస్తాను!" స్థిరంగా అన్నాడు శ్రీకంఠ.

"ముందు అదేదో మనం తెలుసుకుందాం దాన్ని బట్టి నిర్ణయించుకోవచ్చు!"

అభినందిస్తున్నట్లు చూశాడు సూర్య తిలక్ వంక. నిజానికి బైరాగి కలసిన రాత్రి నుంచి ముగ్గురూ ఆ విషయాన్నే ఆలోచిస్తున్నారు. మరాళతో తాము అన్న ఊహే వాళ్ళ శరీరాలను పులకింప చేస్తోంది. ఒక వైపు నమ్మశక్యమూ కావటం లేదు, మరోవైపు ఏదో ఆశ పీడించకా వదలడం లేదు.

"అసలు మనం బైరాగిని నమ్మవచ్చా?" అనుమానం వ్యక్తం చేశాడు శ్రీకంఠ.

"ముందు అతన్ని కలుద్దాం అతను చెప్పే విషయాలను బట్టి అతన్ని నమ్మాలా వద్దా ఆలోచించుకుందాం. కాని నాకు అనిపించేదేమిటంటే అతనికి కూడ మనలాగే మరాళ మీద విపరీతమైన కాంక్ష వుంది. అందు కోసం ఏం చెయ్యటానికైనా సిద్ధంగా వున్నాడు!" సూర్య అభిప్రాయం అది.

"అవును పైగా ప్రపంచంలో అందరికన్నా మరాళ గురించి నాకు ఎక్కువ తెలుసు అన్నాడు కూడా" చెప్పాడు తిలక్.

"ఆమెకేమైనా బంధువా" అనుమానంగా అన్నాడు శ్రీకంఠ.

"అవన్నీ ప్రక్కన వుంచండి. ఊరికే అనుమానిస్తూ పోతే ఏ పనీ చెయ్యలేం. చెప్పేది విని, అతని గురించి బాగా తెలుసుకుని ఆలోచించి ఆ తరువాత ఒక నిర్ణయానికొద్దాం. అతను చెప్పేది -విన్నందు వల్ల మనకేమీ నష్టం లేదుకదా. ట్రయల్ కాస్ట్స్ నథింగ్ అన్నారు"

"ఓ.కె. బాస్. యాజ్ యు సేడ్" తల వంచి రెండు చేతులతో సూర్యకు నమస్కారం అభినయిస్తూ అన్నాడు తిలక్. ఆ భంగిమకు నవ్వువచ్చింది సూర్యకు.

"సో.....సాయంత్రం మనం బైరాగిని కలుస్తున్నాం?" సూటిగా సూర్య కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు శ్రీకంఠ.

"కలుస్తున్నాం!" సూర్య గొంతు దృఢంగా వుంది.

"సరే ఇక లేవండి మెస్ కెళ్ళి కూడు తిందాం" లేస్తూ అన్నాడు శ్రీకంఠ.



యిలు, వారికి వెనక వెనకే తిరుగుతూ పోజులు కొట్టే అబ్బాయిలు, జీవితంలో వున్న వినుగునంతా కూరగాయల మార్కెట్ దగ్గర ప్రదర్శించే ఉద్యోగస్తులు, గత వైభవ స్మృతుల్ని నెమరేసుకుంటూ పిచ్చాపాటి మాట్లాడుకునే వృద్ధులు, రద్దీగా వుండే షావులు.

-నిజంగా సాయంత్రాలే చూడాలి బజార్లని నమ్మన్న ప్రపంచం అక్కడే కనిపిస్తుంది.

పోగొట్టుకున్న యౌవనాన్ని వెతుకునే వాళ్ళు కొందరైతే, యౌవనం ఎవరి దగ్గర పోగొట్టుకోవాలా అని తపన పడే వాళ్ళు కొందరు. జీవన తొలిమలి సంధ్యల సమ్మేళనం అది!

"హలో!" విష్ చేస్తూ వచ్చాడు బైరాగి. అప్పుడు సరిగ్గా ఆరయింది. వలకరింపుగా నవ్వారు ముగ్గురూ.

లాల్చీ పైజామాలోనే వున్నాడు బైరాగి. అతని కళ్ళ వెనుక ఏదో స్థిరత్వం కనిపిస్తోంది.

"ఖచ్చితంగా సమయానికి వచ్చారే!" నవ్వుతూ అన్నాడు బైరాగి.

"ముందుగానే వచ్చాం" సూర్య.

"టీ తాగుదామా"

"ఓ.కె."

నలుగురూ ప్రక్కనే వున్న ఇరానీ హోటల్లో కూర్చున్నారు. సందడిగా వుంది హోటలు.

"చెప్పండి" అన్నాడు సూర్య టీ సిప్ చేస్తూ.

"మీకు శలవులు ఎప్పుడూ?"

"ఇంకా మూడు నెలలు పోవాలి"

"పరీక్షలు?"

"శలవుల తర్వాత!" చెప్పాడు సూర్య.

"మరీ, బాగా ఆలోచించుకున్నారా?" ముగ్గురి ముఖాలలోకి పరిశీలనగా చూస్తూ అడిగాడు బైరాగి.

తలవూపాడు సూర్య.

"ఇంతకూ మీరు అసలు విషయం చెప్పలేదు." ఆలస్యం భరించలేకుండా వున్నాడు శ్రీకంఠ.

(ఇంకావుంది)

విశ్వదర్శనం

హోమో వివాహాలు :

డెన్మార్క్‌లో హోమోసెక్సువల్స్ సంఖ్య 10,000 కు పైగా పెరిగిపోవడంతో ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది. హోమోసెక్సువల్స్ వివాహాలకు చట్టపరంగా అనుమతినిచ్చింది. ఈ వివాహాలకు చర్చినుండి ఇప్పటికే ఆమోదం లేకపోయినా చట్టపరంగా ఆమోదం లభించింది. ఆమోదం రాగానే 10 జంటలు వెంటనే పెళ్లి చేసుకున్నాయి. వారిలోని ఒక జంట జాన్ లోయ్, జేక్ వొక్‌మాన్‌ల జంట ముద్దుతో తమ పెళ్లి తంతును ముగించింది.

ధర్మయుద్ధంలో అధర్మం

అఫ్ఘాన్ యుద్ధంలో చనిపోయిన వారు పోగా మిగిలినవారి జీవితాలు రోజూ మృత్యువుతో పోరాటంగా మారాయి. మరీ ముఖ్యంగా భర్తలు చనిపోయిన స్త్రీల పరిస్థితి వాలా దయనీయంగా వుంది. పాకిస్తాన్ రెఫ్యూజి క్యాంపుల్లో 47,000 శరణార్థులు వుంటున్నారు. వారిలో భర్తలు చనిపోయిన వారు 1,800 మందిని అందరితోకాక, విడిగా దూరంగా వుంచుతారు. ముల్లాలు వారిమీద ఎన్నో ఆంక్షలు విధించి వారిని ఎన్నో బాధలు పెడుతున్నారు.

మగవారికి దూరంగా వుంచాలని, వారికి బురఖా తొడిగించి వారిని అతి హీనంగా చూడటం జరుగుతోంది. బట్టలు కుట్టి ఇతర ఎన్నో చిన్నచిన్న పనులు చేసి రోజుకు కనీసం తిండికి కూడా గడవని పరిస్థితి. అదే మొగవాళ్లుంటే వారికి వారానికి సరిపడా రేషన్, డబ్బులు లభిస్తాయి. విధవలు కావడమే వారికి శిక్షలా వుంది. ఒకవేళ ఎవరన్నా తిరగబడితే వారిపని మరీ కష్టం. ఒకసారి కొంతమంది విధవ స్త్రీలు పని చేయమని నిరాకరిస్తే ముల్లాలు దగ్గరుండి వారి ఇళ్లను తగులబెట్టించారు.

ఇలాంటి పరిస్థితిలో అరబ్ దేశ వ్యాపారస్తులు వీరిని ఆకర్షించి కొత్త జీవితాన్ని కల్పిస్తామని నమ్మించి మోసం చేస్తున్నారు. వారు ఎలాగైనా ఆ ఊబినుండి బయట పడాలని ఎదురుచూస్తూ ఈ అరబ్ వ్యాపారస్తుల వలలో చిక్కుబడిపోతున్నారు. అరబ్ వ్యాపారస్తులు వారిని కొన్నాళ్లు వాడుకొని మళ్లీ వారిమానాన వారిని వదిలేస్తున్నారు.

ధర్మం కోసం యుద్ధం చేసి చనిపోయిన వారి భార్యలు అధర్మానికి బలైపోతున్నారు.

అరుణ క్రాంతిలో జి. డి. ఆర్.

19వ, 20 వ శతాబ్దాలు విశ్వమానవ చరిత్ర పుటలలో మహోజ్వల అధ్యాయాలు. అరుణకిరణాలైన మార్క్స్, ఏంగిల్స్, లెనిన్‌ల జన్మం, రెండు ప్రపంచ యుద్ధాలు, విశ్వచరిత్రలో తొలి సోషలిస్టు దేశంగా సోవియెట్ అవతరణ, ఐక్యరాజ్య సమితి అవతరణ, భారత స్వాతంత్ర్యం, లాంగ్ మార్చ్, చంద్రమండలంపై మానవుడు కాలు మోపటం, మే దినోత్సవం - ఇలా ఎన్నో ఘట్టాలు. ఒక సువర్ణాధ్యాయం 1949 అక్టోబరు 7 న ప్రజాతంత్ర కార్మిక, కర్షక వర్గం సంస్థాపించుకున్న నేటి జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ (జి. డి. ఆర్.)

1930 ప్రాంతంలో ఆర్థిక సంక్షోభ రాక్షసి తన క్రూర దంష్ట్రలతో మానవాళిని మట్టుబెడుతున్న సమయంలో, జర్మన్ జంకర్ల, ఫాసిస్టు శక్తుల అండదండలతో నరహంతకుడైన హిట్లర్ 1933 లో జర్మన్ పీఠాన్నధిష్ఠించాడు. హిట్లర్‌పాలనలో ప్రజాతంత్ర వాదుల కలలకు, గళాలకు సంకెళ్లు బడ్డాయి. ప్రగతిశీల శక్తుల్ని శారీరకంగా, మానసికంగా దారుణంగా హింసించారు. పీడిత ప్రజల ఆత్మబంధువు, జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన థేల్మన్‌ను హిట్లర్ మూకలు 1933 మార్చి 3 వ తేదిన అరెస్టు చేసి, 1944 ఆగస్టు 18 న బుష్‌నోవాల్ట్ కాన్సెంట్రేషన్ క్యాంపులో కాల్చి చంపారు. కాని అమెరికా బాంబు దాడుల ఫలితంగా థేల్మన్ మరణించినట్లు ప్రచారం చేశారు. ఒక సీతారామరాజు, ఒక భగత్‌సింగ్ కార్చిన రక్తం వృధాకావట్లే, థేల్మన్ త్యాగం ఫలించి, ఆయన రక్తపు బొట్టు, బొట్టు, స్పైర్‌గన్నై సాయుధ ప్రజానీక సంద్రం హిట్లర్ నాజీ రాజ్యాన్ని ముంచేత్తింది.

జర్మన్, భారత దేశాల మధ్య కొన్ని శతాబ్దాల నుండి పరోక్ష, ప్రత్యక్ష భావ మైత్రి వున్నది. మహా యోధుడు ఎర్నెస్ట్ థేల్‌మన్‌ను విడుదల చేయాలని మన దేశంలో 1933, 34 సంవత్సరాలలో బొంబాయి, కలకత్తా లాంటి నగరాలలో బ్రహ్మాండమైన ప్రదర్శనలు నిర్వహించారు. గాంధీ, నెహ్రూలు 1933-36 ల మధ్య ఫాసిజానికి, హిట్లర్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం చేశారు. తన షష్ఠాన చేరమని హిట్లర్ పంపిన లేఖను (రహస్యంగా) కూడా నెహ్రూ తిరస్కరించాడు. 1929 లో మీరట్ కుట్ర కేసును నిరసిస్తూ థేల్మన్ జర్మనీలో గొప్ప ప్రదర్శనను నిర్వహించి, మన స్వాతంత్ర్య ఉద్యమానికి సంఘీభావాన్ని ప్రకటించాడు.

భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటాలు తీవ్రమై విముక్తి పోరాట దేశాలకు దిక్సూచివంటిదని థేల్మన్ ఆశాభావాన్ని ప్రకటించాడు. 1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని పురస్కరించుకుని మార్క్స్ "ఐరోపా కార్మికవర్గ పోరాటాలను దృఢంగా బలపరిచే మిత్ర దేశం భారత దేశం" అని అభివర్ణించి, మన స్వాతంత్ర్య ఉద్యమ విజయాన్ని ఆకాంక్షించారు.

మన మాజీ రాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ జర్మనీలోని హాంబోల్డు విశ్వవిద్యాలయంలో 1926 లో విద్యాభ్యాసం చేశారు. 1959 లో జి. డి. ఆర్. ప్రధాని ఆటోగ్రోటేవాల్ మన దేశాన్ని దర్శించి, రెండు దేశాల మధ్య స్నేహానికి పునాది చేశారు. 1973 లో ఐరోపా ఖండంలో జవహర్‌లాల్ నెహ్రూ పేర ఒక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మొదటి దేశం జి. డి. ఆర్. రాజకీయ, సాంస్కృతిక పరంగానే గాక, సాహిత్య సంబంధాలు గూడా భారత - జి. డి. ఆర్.ల మధ్య కొన్ని శతాబ్దాల నుండి కొనసాగుతున్నది. 1791 నాటికే జార్జి ఫార్‌స్టర్ కాళిదాసు శాకుంతలాన్ని జర్మన్‌లోకి అనువదించాడు. ఇక మార్క్స్‌ముల్లర్ సరేసరి. 1818, 1825 నాటికే రామాయణ, భారతాలపై లూన్, బెర్లిన్ విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు ప్రారంభించారు. దండి దశకుమార్ చరిత్రను రూబెన్ మహాశయుడు అనువదించాడు.

జి. డి. ఆర్. కాశ్మీర్‌పై మన పక్కనను సమర్థించింది. బంగ్లాదేశ్‌ను మొట్టమొదటిసారిగా గుర్తించిన ఐరోపా దేశం జి. డి. ఆర్. 1959 లో జి.డి.ఆర్. - భారత్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు ప్రారంభమైనా, సాంస్కృతిక సంబంధాలు మాత్రం 1973 జనవరి 15 నుండి మొదలైనాయి. అయితే భారత - జి. డి. ఆర్. మిత్రమండలి మాత్రం 1962 ఆగస్టు నుండి ప్రారంభమయింది.

సామ్రాజ్యవాదులకు తంత్రాల ఫలితంగా అఖండ జర్మనీ 1949 లో తూర్పు - పశ్చిమ జర్మనీలుగా ముక్కలైంది. తూర్పు జర్మనీ తూర్పు దిక్కుగా పురోగమిస్తుంటే, పశ్చిమజర్మనీ తన దిక్కువైపే తిరోగమిస్తుంది. ఈ తిరోగమన పారదులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మొదలైన పెట్టుబడిదారి దేశాలు. హిట్లర్ నిర్మూలన అనంతరం జర్మనీ విద్యావిధానంలో చాలా విమాత్మమైన మార్పులు జరిగాయి. ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకమైన ప్రజాస్వామ్య విద్యా సంస్కరణలను జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన థేల్మన్ పట్టి 1950 వరకు కొనసాగించింది. దీనితో పాటుగా గుత్తాధిపత్య నిర్మూలన, ప్రైవేట్ ఎస్టేట్స్ రద్దు, ఇంకా ఆర్థిక వనరులను శ్రామికపరం చేయటానికి కమ్యూనిస్టుపార్టీ పిలుపు నిచ్చింది. సోవియెట్ సహకారంతో నూతన విద్యాలయాలు, విద్యావిధానాలు రూపొందించుకోవటం ప్రారంభించింది. ఫాసిస్టు ధోరణులు గల ప్రైవేటు పాఠశాలలను రద్దు చేసింది. 1946 లో సోవియెట్‌లో మాదిరిగానే జర్మనీలో గూడా "కార్మిక - కర్షకవర్గ" (వర్కర్స్ అండ్ ఫార్మర్స్ ఫేకల్టీ) విద్యావిధానం ప్రారంభించబడింది. కార్మిక, కర్షక వర్గాల జనాభా 50 శాతం పైబడివున్నా 1945 వరకు 3 శాతం విద్యార్థులు మాత్రమే ఆ వర్గాలనుండి చదువుకోగా, ఈనాడు అదే వర్గాలనుండి 70 శాతం విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలలకు, పరిశ్రమలకు పరస్పర సంబంధం గల ప్రయోగాత్మక విద్యావిధానం అక్కడ అమలులో ఉంది. పరిపూర్ణ సోషలిస్టు విద్యావిధానం 1965 ఫిబ్రవరి 25 నుండి అమలులోకి వచ్చింది. జి. డి. ఆర్. లో. ఏ స్థాయిలో గూడా ఎంట్రన్స్ పరీక్షలు లేవు. ఆరు నెలలకు ముందే, అప్లయిచేసిన విద్యార్థికి, తను చేరదలచిన కోర్సులో సీటు వచ్చింది, రానిది తెలియజేస్తారు. విద్యార్థినులలో 13 శాతం మంది తల్లుల్లా ఉండి విద్యాభ్యాసం చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఉద్యోగ భద్రత జి. డి. ఆర్. లో ఉంది. నిరుద్యోగం లేదు. 95 శాతం మందికి ఒక సం. ముందుగానే, అంటే వారి విద్యాభ్యాసం ఇంకా ముగియకముందే, వారు ఎక్కడ ఉద్యోగం చేయవలసి ఉండేది తెలియజేయబడుతుంది. జనాభా రీత్యా మన రాష్ట్రంలో మూడోవంతు కన్నా తక్కువ (సుమారు ఒక కోటి 70 లక్షలు) వున్నా దేశం నిరుద్యోగానికి తావులేని విద్యావిధానంలో కొనసాగుతుందంటే మన మూర్ఖ, మూఢ విద్యావిధానాన్ని సంస్కరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

పారిశ్రామికంగా కూడా జి. డి. ఆర. ప్రపంచంలో పదవ స్థానంలో ఉంది. లిగ్నైట్ - నాశిరకం బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలో జి. డి. ఆర్. ప్రథమ స్థానంలో ఉంది. ప్రపంచంలో పొటాష్ ఉత్పత్తిలో కెనడా తర్వాత జి. డి. ఆర్. ప్రముఖమైనది. జాతీయ ఆదాయంలో 70 శాతం ఆదాయం ప్రభుత్వమే సొంతంగా నిర్వహిస్తున్న పరిశ్రమల నుండి వస్తోంది. 1987 లో జి. డి. ఆర్. జాతీయ ఆదాయం 261,000 మిలియన్ మార్కులు (మార్కు సుమారు 4 లేక అయిదు రూపాయలు).

1990 నాటికి జి. డి. ఆర్. లో గృహవసతి లేని వ్యక్తి ఉండడు. ఆ గృహవసతి పథకం ఇప్పటికే 80 శాతం పూర్తయినది. కొన్ని దశాబ్దాలనుండి బ్రెడ్, బంగాళాదుంపలు, మాంసం, చేపలు, పంచదార, ఇంకా ఇతర ఆహారపదార్థాల ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. స్త్రీలలో 90 శాతం మంది ఏదో ఒక ఉద్యోగంలో వుండటం కూడా వారి ఆర్థిక పటిష్టతకు దోహదపడింది. 1971-84 - ఈ 13 సం. కాలంలో జి. డి. ఆర్. వార్షిక జాతీయ ఆదాయం సగటున 4.6 శాతం చొప్పున పెరిగింది. ఇదే కాలంలో యే పెట్టుబడిదారీ దేశం ఇంతటి అభివృద్ధిని సాధించలేదు. జి. డి. ఆర్. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోని విమోచనోద్యమాలకు తన సహకారాన్నందిస్తుంది. సామ్రాజ్యవాద, వలసవాద, యుద్ధోన్మాద శక్తులతో పోరాడటానికి జి. డి. ఆర్. ఎప్పుడూ అగ్రభాగానే వుంటుంది. ప్రపంచ రాజకీయ మలుపులలో అలీన దేశాలు చాలా ప్రముఖమైనవని జి. డి. ఆర్. విశ్వాసం. ఇటీవలే జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సభలో ఆఫ్రోనిలులుగా హాజరైన 8 దేశాలలో జి. డి. ఆర్. ఒకటి. 1987 మార్చిలో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ యువజన శాంతి సదస్సులో "యుద్ధమా ? శాంతా ? ఐక్యంగా జీవించడమా ? మూకుమ్మడిగా సర్వనాశన మవటమా ?" అనేది తేల్చుకోవలసిన సమయం అనన్నమైందని, జి. డి. ఆర్. అధ్యక్షులు ఎరిచ్‌హోన్‌కర్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆయుధ ఉత్పత్తికి 1883 నాటికే నిమిషానికి ఒక కోటి ఖర్చు అవుతున్న తరుణంలో హోన్‌కర్ ప్రపంచ శాంతి కోసం పిలుపు నివ్వటం ముదావహం. ఎందుకంటే ప్రపంచంలోని ఒక రోజు సైనిక వ్యయాన్ని నిలిపివేస్తే ఒక నాగార్జునసాగర్ ప్రాజెక్టులాంటిది నిర్మించుకోవచ్చు. తద్వారా 30 లక్షల ఎకరాలను పంటభూములుగా మార్చుకోవచ్చు. "మళ్లీ హిరోషిమాను తలెత్తనీయం" అనేగా జి. డి. ఆర్. చేపట్టిన శాంతి సూక్తి. తూర్పుజర్మనీ కార్మిక, కర్షక, ప్రజాతంత్ర శక్తుల అభివృద్ధి కోసం, విశ్వమానవాళి, శాంతియుత మనుగడ కోసం స్నేహ హస్తం చాపుతూ, తూర్పుదిశగా చేయి చూపుతున్న దేశం.

- తాటి శ్రీకృష్ణ
భారత-జి.డి.ఆర్.మిత్రమండలి
రాష్ట్ర కార్యదర్శి

విప్లవ భారతం

ఆదాయాన్ని మింగుతున్న ప్రైవేట్ బస్సులు

రాజస్థాన్ రాష్ట్రంలో ప్రైవేట్ రవాణా వాహనాల సమస్య తీవ్రమవుతున్నది. ప్రత్యేకంగా అనధికారికంగా దొంగతనంగా నడుపుతున్న ప్రైవేట్ వాహనాల వల్ల ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోతున్నది. రాష్ట్రంలో దాదాపు ఎనిమిది వేల బస్సులు, జీపులు, టెంపోలు, జోంగాలు అనధికారంగా సర్వీస్‌లు నడుపుతున్నట్లు అంచనా వేస్తున్నారు. అనధికారంగా, దొంగతనంగా నడుపుతున్న ఈ ప్రైవేట్ వాహనాలవల్ల రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం, రాజస్థాన్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థలకు రావలసిన ఆదాయాలు బాగా తగ్గిపోయాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ ప్రైవేట్ సర్వీస్‌లను ప్రైవేట్ బస్ రూట్లలోనే కాక జాతీయ రహదారులపై కూడా నడుపుతున్నారు. ఈ సమస్య నానాటికీ తీవ్రమవుతున్నప్పటికి, ప్రైవేట్ సర్వీసులు నడుపుతున్న వారిపై పోలీసులు, రవాణా శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవట్లేదు. రోడ్డు రవాణా సంస్థ ఈ విషయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ప్రభుత్వంలో ప్రైవేట్ యజమానులకు పలుకుబడి వుండటం వల్ల ఫలితం వుండట్లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రైవేట్ సర్వీస్‌ల వ్యాపారాభివృద్ధికి కొందరు ప్రభుత్వ ప్రతినిధులు, పోలీసులు, రవాణా అధికారులు, ప్రముఖుల అండదండలు బలంగానే వున్నట్లు వెల్లడయింది.

దాదాపు 70 శాతం బస్ రూట్లలో ప్రైవేట్ వాహనాలు నడుపుతున్నప్పటికీ ప్రైవేట్ బస్సుల యజమానులు పన్నుల క్రింద ఏడాదికి 10 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లిస్తున్నారు. 30 శాతం రూట్లలో వాహనాలు నడుపుతున్న రోడ్డు రవాణాసంస్థ మాత్రం 30 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి చెల్లిస్తున్నది. ఫలితంగా ఎక్కువ రూట్లలో బస్సులు నడపడానికి సంస్థ దగ్గర నిధుల కొరత కూడా ఏర్పడింది. వేతనాల బిల్లుల పెరుగుదల, వివిధ తరగతుల వారికి ఇచ్చే రాయితీ సౌకర్యం, టోల్ల జాతీయకరణ వల్ల ప్రభుత్వ ఉద్యోగులు కూడా రోడ్డు రవాణా సంస్థను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఏడాదిన్నర కాలంలో వేతనాల బిల్లు 43 శాతం పెరగ్గా, విడిభాగాల కొనుగోలు ధరలు 25 శాతం పెరిగాయి. శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులు, స్వాతంత్ర్యసమరయోధులు, పాత్రికేయులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల, కాన్సర్ రోగులకు, యుద్ధ వితంతువులకు, కొందరు విద్యార్థులకు రాయితీలతో కూడిన ప్రయాణ సౌకర్యాలు కల్పించడం వల్ల ఏడాదికి 12 కోట్ల రూపాయలను సంస్థ నష్టపోతున్నట్లవుతున్నది. సంస్థ నడుపుతున్న బస్సులలో 40 శాతం పాడుపడినప్పటికీ వాటినే తిప్పవలసివస్తున్నది. అటువంటి 3,100 బస్సులను తొలగించటమే కాక కనీసం 1500 కొత్త బస్సులను తక్షణం కొనుగోలు చేయవలసిన అవసరమున్నది.

ఇంత దిక్కుమాలిన పరిస్థితుల్లో రాజస్థాన్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ సెప్టెంబర్ 28 నుంచి సిల్వర్ జుబ్లీ ఉత్సవాలను జరుపుకుంటున్నది.

'మతాచారాల్ని నిషేధించండి'

ప్రభుత్వ కార్యాలయాలలో, పబ్లిక్ స్థలాలలో మతాచారాలను నిషేధించాలంటూ అఖిల మహారాష్ట్ర మైనారిటీల సదస్సు తీర్మానించింది. ఈ సమావేశంలో 11 డిమాండ్లను ఆమోదించారు. రాష్ట్ర మైనారిటీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, పోలీసు ఫోర్స్‌లో ముస్లింలకు 25 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని, ఈ ఏడాది ఫిబ్రవరి 24న సెంట్రల్ బొంబాయిలో జరిగిన పోలీస్ కాల్పుల్లో 12 మంది ముస్లిం యువకులు మరణించిన సంఘటనపై న్యాయ! విచారణ జరిపించాలని సదస్సు డిమాండ్ చేసింది.

కొత్తగా స్థాపించబడిన ఇన్సాఫ్ పార్టీ నాయకుడు, భారత ముస్లింల జాతీయ రాజకీయ వేదిక కన్వీనర్ సయ్యద్ షాబుద్దీన్ ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సు అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ మైనారిటీలకు సాంఘిక న్యాయం కోసం ఈ సదస్సు తీర్మానాలు మొదటి మెట్టని అభివర్ణించారు. ఈ సదస్సు కేవలం ముస్లింలకేనన్న వాదనను ఖండిస్తూ, అందరు మైనారిటీల గురించి సదస్సు చర్చించిందని తెలిపారు.

ఒనరేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగుదా
నొరులకునవి సేయుకుటికి నరాయణము నరము ధర్మవథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

నోరిగా 'విజయం'

పనామా నియంత జనరల్ నోరిగాను పదవీచ్యుతుడిని చేయడానికి రెండవ సారి సంభవించిన సైనిక తిరుగుబాటు విఫలం కావడం పనామా ప్రజల దురదృష్టం అనడం కంటె నోరిగా అదృష్టమనడమే సబబుగా ఉంటుంది. ఎందుకంటే సైనిక తిరుగుబాటు ద్వారా నోరిగాను పతన మొందించి అధికారంలోకి వచ్చేశక్తులు దుర్మార్గంలో నోరిగాకంటె రెండాకులు ఎక్కువే చదివిన వారై ఉంటే అది ఆదేశ ప్రజలకు మరింత కంటకప్రాయమైన పరిణామం అయి ఉండేది.

జనరల్ నోరిగా ప్రభుత్వంపై గత సంవత్సరారంభంలో అంటే దాదాపు 18 మాసాల క్రితం తొలిసారిగా తిరుగుబాటు జరిగి విఫలమయింది. అప్పుడు పనామా పోలీసు అధినేత నోరిగాను బల ప్రయోగంతో పదవీచ్యుతుడిని చేయాలని ప్రయత్నించి పరాజితుడయ్యాడు. ఈసారి సైన్యంలోని కింది స్థాయి అధికారులు ఒకానొక సైనిక స్థావరంలో నోరిగా ఉన్నాడని భావించి ఆ స్థావరాన్ని ముట్టడించారు. అయితే వాస్తవానికి నోరిగా అక్కడ లేడు. నోరిగా అదుపాజ్ఞలలోని సైనిక దళాలు తిరుగుబాటుదార్లను అణచివేసి నిర్బంధంలోకి తీసుకొన్నాయి.

దేశాధ్యక్ష పదవికి గత మే నెలలో జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలు అఖండ విజయం సాధించాయి. అయినప్పటికీ ఆ ఎన్నికలలో విదేశీ జోక్యం ఉన్నదనే నెపం చూపి నోరిగా ఆ ఫలితాలను తిరస్కరించాడు. ప్రజాభీష్టానికి విరుద్ధంగా అధికారంలో కొనసాగుతున్నాడు. మొన్న జరిగిన తిరుగుబాటులో అమెరికా హస్తమున్నదని నోరిగా ఆరోపించాడు. నోరిగా అలా ఆరోపించడంలో ఆశ్చర్యంలేదు. ఎందుకంటే ఒకప్పుడు అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ.ఎ.కి నోరిగా నమ్మిన బంటుగా ఉండేవాడు. ఇప్పుడు నోరిగాను అమెరికా అమితంగా ద్వేషిస్తున్నది. అతని పతనాన్ని బహిరంగంగానే కోరుతున్నది.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాల్లో కొలంబియా ముఠాతో చేతులు కలపడం ద్వారా నోరిగా బాగా డబ్బు చేసుకొన్నాడు. పెక్కు వ్యవహారాలలోసి. ఐ.ఎ.తో లాలూచీ పడ్డాడని సి.ఐ.ఎ. నుంచి పెద్ద మొత్తాలలో ముడుపులు అందుకొనేవాడని ప్రతీతి. అయితే ఫ్లారిడా న్యాయస్థానం మాదక ద్రవ్యాల కేసుల్లో నోరిగాను దోషిగా నిర్ధారించడంతోను, కొలంబియా మాదకద్రవ్యాల ముఠా ఆటకట్టించడానికి కొలంబియా ప్రభుత్వానికి అమెరికాయే ప్రత్యక్షంగా సాయం అందిస్తున్నందున నోరిగా ప్రభుత్వం పట్ల అమెరికా పాలకులు వైముఖ్యాన్ని పెంచుకొన్నారు. నోరిగా ప్రభుత్వం పతనం కావాలని తాను కోరుతున్నట్టు ప్రెసిడెంట్ బుష్ ప్రభుత్వం పదే పదే ప్రకటించి ఉన్నది. అందుచేత మొన్నటి సైనిక తిరుగుబాటులో అమెరికా హస్తం ఉన్నదని నోరిగా ఆరోపించడంలో ఆశ్చర్యపోవలసిందేమీలేదు. అయితే ఈ కుట్రతో తను కేమీ సంబంధం లేదని సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు బుష్ ఖండించడం గమనించదగిన అంశం. బుష్ ప్రకటననుఅనుమానించవలసిన పని లేదు. అమెరికా హస్తమే ఉండి ఉంటే ఈ తిరుగుబాటు అంత అనాకారిగా జరిగి, విఫలం అయి ఉండేది కాదు.

నోరిగా తనంతట తాను కూలిపోవాలేగాని, నోరిగా పతనం కోసం ప్రత్యక్షంగా తాను జోక్యం చేసుకోరాదనే విధానాన్ని ప్రెసిడెంట్ బుష్ ప్రభుత్వం అవలంబిస్తున్నది. వాస్తవానికి మొన్నటి తిరుగుబాటును ఉపయోగించుకొన్నందుకు అమెరికా పార్లమెంటులోని ఒక వర్గం బుష్ ప్రభుత్వాన్ని విమర్శించింది.

అయినా ప్రెసిడెంట్ బుష్ ప్రభుత్వం అవలంబించిన వైఖరి ఎంతైనా హర్షించదగినది. పనామా కాలువపై అధిపత్యాన్ని పనామాకు అప్పగించాలంటూ 1977లో కుదిరిన ఒప్పందానికి తూట్లు పొడవాలని అమెరికా చూస్తున్నదనే ప్రచారంతో జనరల్ నోరిగా తన దేశ ప్రజలలో అమెరికా వ్యతిరేక భావాలను బాగా నాటగలిగాడు.

అమెరికా అండతోనే పనామా 1903లో కొలంబియా వలసపాలన నుండి విముక్తి పొందింది. అదే సంవత్సరం పనామా కాలువ ప్రాంతాన్ని అమెరికా ఆధీనంలో ఉంచుతూ అమెరికాతో పనామా ఒక ఒప్పందం కుదుర్చుకొన్నది. ఈ ఒప్పందమే అమెరికా పనామాల మధ్య విభేదాలకు కారణమయింది. 1964లో వివాదం చెలరేగి కల్లోల సంఘటనలు సంభవించాయి. 1977లో కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికా ఈ శతాబ్దాంతానికి పనామా కాలువపై పట్టును వదులుకొని దానిని పనామాకు పూర్తిగా అప్పగించవలసి ఉంది. ఆ ప్రాంతం నుంచి అమెరికా సేనలు సీదాగా వైదొలగ వలసి ఉంది.

ఒక వేళ అమెరికా మద్దతుతో అక్కడ సైనిక తిరుగుబాటు విజయవంతమై నోరిగా పతనం కావడం జరిగినప్పటికీ అనంతరం వచ్చే ప్రభుత్వం పనామా ప్రజల మద్దత్తును చూరగొనలేకపోతుంది. అమెరికా పట్ల పనామా ప్రజలలో ద్వేష భావం ద్విగుణీకృతమౌతుంది. అందుచేత నోరిగా ప్రభుత్వాన్ని పనామా ప్రజలే కూలదోసే పరిణామం కోసం ఎదురు చూడడం తప్ప గత్యంతరం లేదు.

శాసనసభకూ న్యాయస్థానానికీ సాగుతున్న పోరు

(గత సంచిక తరువాయి)

సభ్యులు సభలోగాని, లేదా సభా సంఘాలలోగాని మాట్లాడినదానికి కోర్టు జవాబుదారీ కాదు. సభా కార్యక్రమాల ప్రచురణకు సంబంధించిన అధికారం సభకు కలదు. శాసనసభ ఎప్పటికప్పుడు నిర్ణయించే నియమ నిబంధనలు ప్రకారం సభ్యులు తమ తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వినియోగించుకోవాలి. పార్లమెంటుకు, శాసనసభలకు ప్రత్యేక హక్కులను నిర్దిష్టంగా నిర్వచించినట్లయితే వాటి సార్వభౌమాధికారానికి భంగం కలుగుతుందేగాక, వీటి నిర్వహణలో న్యాయస్థానాలు జోక్యం తరచుగా ఉంటుందని రాజ్యాంగ నిర్మేతలు భావించివుంటారు. అందుచేతనే శాసనసభలలో ఏ అంశాన్నయినా నిర్వచిస్తూ వాటిపై వ్యాఖ్యానిస్తూ సభాహక్కుల విషయంలో నిర్ణయాలు చేస్తుండటం వలన, న్యాయస్థానాలు సైతం పరస్పర విరుద్ధ అభిప్రాయాలను వ్యక్తం చేయటంతో పరిస్థితులు క్లిష్టమయి, సమస్య జటిలమవుతున్నది. 1965లో సుప్రీంకోర్టు, హైకోర్టుల విషయంలో శాసనసభలకుగల హక్కుల గురించి తన అభిప్రాయాన్ని తెలియపరుస్తూ రాజ్యాంగంలోని 194వ ప్రకరణం ప్రకారం శాసనసభలకు లభించిన హక్కులకు, ప్రాథమిక హక్కులు లోబడి ఉండరాదని భావించింది. 1958లో 'సెర్మిలైట్' అనబడే మరియొక ముఖ్యమైన వివాదంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్ ఇచ్చిన తీర్పులో సభా కార్యకలాపాల ప్రచురణ సభ ఇష్టాయిష్టాలమీద ఆధారపడిఉంటుందని, దీనిని ప్రచురించవలెనని కోరే హక్కు పౌరునికి లేదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ తీర్పుతో ఏకీభవించని న్యాయమూర్తి సుబ్బారావు శాసనసభా హక్కులు, ప్రాథమికహక్కులకంటె ఉన్నతమైనవి కావని శాసనసభ్యుల హక్కులు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు లోబడి వుండాలన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. శాసనసభ హక్కులకంటె ప్రాథమిక హక్కులు అత్యంత ప్రధానమయినవి అయినప్పటికీ, ప్రాథమికహక్కులు కూడా 194వ ప్రకరణకు అనుగుణంగానే ఉండి శాసనసభ హక్కులకు విఘాతం కలిగించరాదని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి కోమాత్ అభిప్రాయపడినారు. చట్ట సభలు తమ హక్కులను నిర్వచించటానికి రూపొందించే శాసనం ప్రాథమిక హక్కులకు భంగం కల్గించకూడదన్న అభిప్రాయాన్ని మెజారిటీ న్యాయమూర్తులు వ్యక్తంచేశారు.

పార్లమెంటు, శాసనసభలు ఆమోదించి, రాష్ట్రపతిచే ఆమోదముద్ర కూడా పడిన శాసనాలను సైతం రాజ్యాంగ విరుద్ధమని భావించినప్పుడు న్యాయస్థానాలు కొట్టివేయవచ్చు; శాసనసభలుగాని, పార్లమెంటుగాని చేసే ఏ రాజ్యాంగ సవరణయైనా రాజ్యాంగ మౌలికస్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని రాజ్యాంగం ఘోషిస్తున్నది

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సెప్టెంబరు 14వ తేదీన ఇచ్చిన రూలింగ్‌లో వెలిబుచ్చిన అభిప్రాయాలు వివాదాస్పదంగా ఉన్నాయి. న్యాయవ్యవస్థ పరిశీలనకు విచారణకు అతీతమైన అధికారం తమకే ఉన్నదని, శాసనసభ సర్వోన్నతమైనదని, సుప్రీంకోర్టు అదేశాలనైనా తిరస్కరించే అధికారం చట్టసభలకుందని స్పీకర్ వాదిస్తున్నారు. న్యాయవ్యవస్థ దృష్టిలో ఒక పౌరుడికి ప్రాథమిక హక్కులను భంగం కల్గిన సందర్భాలలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చునని, ఆర్టికల్ 21 తనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందని ఒక పౌరుడు కోర్టులో ఫిర్యాదు చేసినప్పుడు, విచారణ జరపటం కోర్టు విధి అని, చట్టప్రకారం పౌరుడి వ్యక్తిగత స్వాతంత్ర్యం ఉందా? లేదా? అనేది తేల్చవలసినది న్యాయస్థానాలేనని కోర్టులు అంటున్నాయి. యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు సభాహక్కులను ఉల్లంఘించారన్న అభియోగంపై శాసనసభ విధించిన శిక్ష వారి ప్రాథమిక హక్కులకు భంగం కల్గించలేదన్నది వాస్తవం. శాసనసభాప్రాంగణంలోనికి కార్యకర్తలు చొచ్చుకొనిపోయి, భద్రతాసిబ్బందిపై చెయ్యిచేసుకుని, సభాప్రాంగణంలో నినాదాలుచేసి, సభాహక్కులకు భంగం గల్గించారన్నది యదార్థం. కాగా వీరికి శాసనసభ విధించిన శిక్ష ముగియనున్న తరుణంలో సుప్రీంకోర్టు వీరి విడుదలకై మధ్యంతర ఉత్తర్వులను జారీచేయడం, స్పీకరుకు సమన్లను జారీచేయడంతో శాసనసభ్యులకు కొంత మనస్తాపం కల్గించటమైనది. స్పీకరుసైతం ఒక్కరోజు శిక్షకోసం పట్టుపట్టకుండా సంయమనం పాటిస్తే బాగుండేది. కాగా స్పీకర్ కొత్తగా ఇచ్చిన ఆదేశాలప్రకారం తిరిగి 32 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలలో ఇప్పటివరకు 13 మందిని అరెస్టుచేసి శిక్షాకాలం పూర్తిగానించటం జరిగింది. ఈవిషయమై రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పి. సుధీర్‌కుమార్ తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సెప్టెంబరు 26వ తేదీన కోర్టు ధిక్కరణ నేరంక్రింద ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌కు సంజాయిషీ నోటీసును జారీచేయటం జరిగింది. స్పీకర్‌తోపాటుగా నలుగురు పోలీస్ ఉన్నతాధికారులకు కూడా కోర్టు ధిక్కార నేరంక్రింద నోటీసులను సుప్రీంకోర్టు జారీచేసింది. ఒక శాసనసభ స్పీకరుకు సుప్రీంకోర్టు సంజాయిషీ నోటీసును జారీచేయటం గతంలో ఎన్నడూ సంభవించలేదు. మనదేశంలో ఇదే తొలిసారి కావచ్చు. ఈ సంజాయిషీ నోటీసుకు అక్టోబరు 24వ తేదీ లోపల స్పీకరు సమాధానమివ్వాలని, స్పీకరు తన సమాధానాన్ని తన న్యాయవాది ద్వారా తెలియజేయవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది.

శాసనసభల హక్కులను, అధికారాలను ప్రత్యేకించి నిర్వచించవలసిన అవసరంలేదని, వాటిని క్రోడీకరించవలసిన అవసరంకూడా లేదని ఇటీవల భోపాల్‌లో జరిగిన స్పీకర్లసభ నిర్ణయించింది. అందువలన స్పీకర్ ఇచ్చిన రూలింగ్ తుదినిర్ణయమని, స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌ను ప్రశ్నించే అధికారం ఎవరికీలేదని స్పీకర్ అంటున్నారు. చట్టసభ న్యాయవ్యవస్థముందు తలవంచవలసిన అవసరంలేదు. శాసనసభ నిర్ణయాలు, తీర్పులను, ఆదేశాలను వాటిలోని లోటుపాటులను కోర్టులు ప్రశ్నించరాదని రాజ్యాంగంలోని 212వ అధికరణ తెల్పుచున్నది. రాజ్యాంగం అమలులోనికి రావడానికి ముందు బ్రిటిష్ కామన్స్‌సభకు ఉన్న ప్రత్యేక హక్కులే మన సభలకు ఉన్నాయని అనడమేతప్ప, ఆ హక్కులేమిటో, ఎలాంటివో ఎక్కడా స్పష్టంగా పొందుపరచలేదు.

లెజిస్లేచర్, జ్యూడిషియరీ రెండింటిలోను ఒకటి తక్కువ, ఒకటి ఎక్కువ అనేదిలేదు. ఈ రెండు వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు. ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌కు సుప్రీంకోర్టు జారీచేసిన సంజాయిషీ నోటీసును స్పీకర్‌గనుక తిరస్కరిస్తే ఎటువంటి పరిణామాలు ఏర్పడతాయో, ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుందో అనూహ్యంగాఉంది. ఇది ప్రజాస్వామ్య మనుగడకు శ్రేయస్కరంకాదు. ఈ తాజాపరిణామాల దృష్ట్యా సభాహక్కుల క్రోడీకరణ అవసరాన్ని శాసన కర్తలు గుర్తించాలి. అంతేగాక ప్రాథమిక హక్కులకూ, చట్టసభల అధికారాలకు హక్కులకు మధ్య తలయెత్తే సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి. ఎవరికి వారు చేసే "సుప్రీం" అంటూ సమస్యలను పెంచకుండా, ఘర్షణలు తలెత్తకుండా మానుకుని రాజ్యాంగ సంక్షోభం కలగకుండా చూడవలసిన అవసరం ఎంతైనావుంది. ఈ వివాదాన్ని పరిష్కరించటానికి అవసరమైతే రాష్ట్రపతి జోక్యంచేసుకుని దీనికి పరిష్కారం చూపించగలరని ఆశిద్దాం. ఇని సంక్షోభాలకు మూలకారకమైన ఇటువంటి వివాదాలు తలెత్తకుండా న్యాయశాస్త్రకోవిదులూ, రాజ్యాంగ నిపుణులు క్షుణ్ణంగా చర్చించి స్పష్టమైన మార్గదర్శక సూత్రాలను రూపొందించి, దేశంలో రాజ్యాంగ సంక్షోభాలు తలెత్తకుండా చూడవలసిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉన్నది.

సోమేశ్వరరావు మన్నె

మహాభారత ప్రవచనములు

ప్రతిజ్ఞాపాలన ప్రధానమా? లోకహితం ప్రధానమా? - 4

ధర్మజుడు ధర్మజునివైపు తిరిగి, 'ఏమయ్యా! లోకంలో పురుష ప్రయత్నం' ఉంటే పనులు జరుగుతాయంటారు. దైవానుగ్రహం ఉంటే పనులు జరుగుతాయంటారు. పూర్వపుణ్యం ఉంటే పనులు జరుగుతాయంటారు. ఇవన్నీ మీకు ఉన్నాయి కదా! మరి మీరెందుకింత కష్టపడుతూ వచ్చారు? మీకేమి తక్కువ? పురుష ప్రయత్నం తక్కువా? దైవానుగ్రహం తక్కువా? పూర్వపుణ్యం తక్కువా? మీ జీవితంలో సుఖపడిన ఘట్టాలేవి? మరి మీ అమ్మను చూస్తే జాలేస్తుంది. ఆ తల్లి ఏమన్నా సుఖపడిందా? - అని అడుగుతూ, ధర్మరాజు వైపు చూస్తున్నాడు. ధర్మరాజు నిలబడతాడా? మనవడు నిలబడితేనే బోధ.

ఆ ప్రశ్నకు సమాధానం ధర్మరాజు చూసిన చూపులో కనబడింది. 'కర్తవ్య నిర్వహణకు ఏ నన్నివేశాలు అవసరమో అవి జరుగుతాయి. అవి ఇష్టంకావచ్చు. కష్టం కావచ్చు. నష్టం కావచ్చు. మన పురుష ప్రయత్నాలు, మన దైవానుగ్రహాలు, మన పూర్వపుణ్య ఫలాలు జరగవలసిన కార్యక్రమానికి బద్ధిగి ప్రవర్తించవలసి ఉంటుంది. ఏది అవసరమో అది నడవివస్తుందనే విశ్వాసంతో ముందుకుసాగాలి. ధర్మానికి కట్టుబడ్డ మన్న తృప్తితో మేము జీవించాం. ఇది కష్టమనిగాని, సుఖమనిగాని బేరీజు చేసుకోలేదు' - అన్నట్లు తృప్తిగా చూశాడు ధర్మరాజు.

భీష్ముడు వేసిన ప్రశ్నకు జవాబు దొరికింది. వలసిన బోధ చేశాడు.

ఆ చరమ ఘడియలలో ఇక కృష్ణుని స్మరించసాగాడు.

'ఇప్పుడు నాకు ఎలాంటి కృష్ణుడు కావాలి? ఆయుధం పట్టనని ప్రతిజ్ఞ చేసినవాడు, నా కొరకు ప్రతిజ్ఞాభంగం చేసినవాడు, నాకొరకు ఎగిరి ఒక్కసారి దూకినవాడు అయిన కృష్ణుడు నాకిప్పుడు కావాలి. విషాదయోగంలో క్రుంగిక్రుందుపడిపోతున్న అర్జునుడిని నిలబెట్టి, 'లే! కర్తవ్యానికి నిలబడు' అన్న కృష్ణుడిని నేను ఇప్పుడు స్మరిస్తున్నాను - అన్నారు భీష్ముడు.

'అలాగే నన్నుకూడ నిలబెట్టి ఉంటే ఎంత బాగుండేది' - అని అర్థం దానికి.

ఒక్కొక్క మూర్తిని అలా అలా స్మరించుకుంటూ అతడిలో లీనమై, ఆ భీష్మాచార్యుడు ఆ పరమాత్మను పొందుతున్నాడు.

ప్రశ్న వేసుకున్నాడు. జవాబు దొరికింది. తనువు చాలించాడు.

అంతకుముందు ధర్మబోధలో భాగంగా ధర్మజునికి విష్ణు సహస్రనామాన్ని ఉపదేశించాడు భీష్ముడు. ధర్మ బోధతోపాటు తత్వబోధకూడ చేసి భీష్ముడు భీష్మాచార్యుడు అయినాడు. విష్ణు సహస్రనామంలో వేయి నామాలు ఉంటాయి. విష్ణువు వేయి మూర్తులుగా వ్యక్తమై ఎలా ఈ విశ్వంగా నర్తిస్తున్నాడో అందులో వర్ణింపబడి ఉంటుంది. ఆయా మూర్తులను స్మరిస్తూ, పరతత్వమైన ఆ విష్ణువులో కరిగిపోమంటున్నాడు భీష్ముడు.

ఆధునిక కాలంలో సాధనను తలకొక రకంగా చెప్పడం కనబడుతోంది. కొందరు అంటారు కదా - 'దృష్టిని ఒక విగ్రహంపైన, ఒక జ్యోతిపైన, లేదా ఒక బిందువుపైన కేంద్రీకరించడమే సాధన అని అలా కేంద్రీకరించినవుడు పై చూపు మాట ఎలాఉన్నా, ఉన్న చూపు దెబ్బతినే ప్రమాదం ఉన్నది. ఒకానొక అంశంపై మనస్సు లగ్నం కావడం వేరు - మనం కావాలని దాన్ని కేంద్రీకరించడం వేరు. కేంద్రీకరించడం అంత మంచి పద్ధతికాదు. మనస్సునను కదలికలు సహజం. అది అలా కదులుతూ ఉండగానే కరిగిపోయే మార్గాన్ని మన పెద్దలు అందించారు. అదే సహస్రనామ పారాయణ సంప్రదాయం.

ఒక పాప ఉన్నది. ఆ పాప గెంతుతున్నది. అల్లరి చేస్తున్నది. ఏదుటా గెంతులు అని కేకలేశాం. ఆ పాపకే నృత్యం నేర్పించాం. నేర్పిన ఆమె నృత్యం చేస్తున్నది. మరి కాస్త నృత్యం చేయమంటున్నాం. మధురమైన అనుభూతి ఏదో పొందుతున్నాం.

మరి - నృత్యంలో ఉన్నవికూడా కదలికలే కదా! కాని, గెంతినప్పుడు ఆ పిల్ల కదలికలలో పద్ధతిలేదు. నృత్యం చేస్తున్నప్పుడు ఆ కదలికలలో పొందిక ఉన్నది.

మన మనస్సు ఆ గెంతే పిల్లలాంటిది. విష్ణు సహస్ర నామ రుచి చూపించినట్లయితే, అది నర్తకిలా రూపొందుతుంది. అలా నృత్యం చేస్తూ చేస్తూ ఏ కదలికలోనో, ఏ భంగిమలోనో నేత్రధ్యంలోనికి కరిగిపోతుంది.

అలాంటి దివ్య స్థితి అనుభవించడానికి సహస్రనామాలూ, అష్టోత్తరాలూ.

దైవం ఒక్కడే. మూర్తుల ఎన్నెన్నో. అవన్నీ ఆయన వైభవాలు. ఆయా మూర్తులు వైభవాన్ని స్మరిస్తూ ఆయనలో కరిగిపోవడానికే విష్ణు సహస్ర నామంవంటి దివ్యోపదేశాలు ఉన్నది.

అలాంటి ఉపదేశం చేసిన భీష్మాచార్యుడు చివరగా శరీరాన్ని విడిచిపెట్టేందుకు శ్రీకృష్ణుని అనుమతి కోరతాడు. పొందుతాడు. అందరిదగ్గరా సెలవు తీసుకుంటాడు. అనేక విధాలు ఆ కృష్ణుడిని కీర్తిస్తాడు. అనేక మూర్తులలో ఆయనను దర్శిస్తాడు.

మధ్యలో ఒక మాట అంటాడు. 'కృష్ణుడా! ఆలుబిడ్డలు లేని ఒంటివాడనయ్యా! నాకు అన్నీ నీవే ప్రభూ!' అని ఎంత ఆర్ద్రమైన నన్నివేశం ఇది. జీవితమంతా భయంకరమైన ఒంటరితనాన్ని అనుభవించినవాడు ఆయన. సర్వ సమర్థుడు. భూమిపైన ఏకైక వీరుడు. మహా జ్ఞాని. అన్న మాటకు అంకితమై, భయంకరమైన ఒంటరితనాన్ని జీవితాంతం అనుభవించాడు.

అతడిని చూసి భయపడినవారు ఉండవచ్చు. అతడిని చూసి పరవశించినవారు ఉండవచ్చు. నలభాలకోసం, సభాకారంకోసం అతడిని ఆశ్రయించినవారుఉండవచ్చు. కాని అతడి హృదయాన్ని సమీపించ గలిగినవారెవరు? అతనికి తోడు నీడ అయి నిలువగలిగినవారు ఎవరు? దేహంకాని, మనస్సుకాని నొచ్చనవేళ - అతడిని సేదదీర్చగలిగినవారు ఎవరు? అతడికి సలహా సంప్రదింపులు అవసరమయితే, అతడితో కృతి కుదుర్చుకొని మాట్లాడగలిగినవారు ఎవరు? అలసిన వేళ, వలసినవేళ అతనిని వెన్నంటి నడిచినవారు ఎవరు?

ఒక్కడే. శ్రీకృష్ణుడు. నిజానికి శ్రీకృష్ణుడు ద్వారకలో లేడు. ఇంద్రప్రస్థంలో లేడు. ఆ రెండు స్థలాలలో ఎంతవరకు అవసరమో అంతవరకే ఉన్నాడు. తాను మొత్తంగా ఉన్నది భీష్ముడి హృదయంలోనే.

అంపశయ్యపై భీష్ముడు వేచిఉన్న వేళ ఈ నిజమే రుజువయింది. హస్తినలో ధ్యానస్థితిమత లోచనుడై ఉన్న కృష్ణుడిని, అతడు ఉనివేచేవరకు వేచి ఉండి ధర్మజుడు అడుగుతాడు - 'కృష్ణుడా! నిజానికి నీవు ఇక్కడా ఉన్నట్లు లేవు. ఇప్పటివరకు ఎక్కడ ఉన్నావు? చెప్పదగినదయితే నాకు చెప్పు.'

అప్పుడు శ్రీ కృష్ణుడు చిరునవ్వు నవ్వి - 'ఉత్తరాయణంకోసం ఎదురు చూస్తున్న భీష్ముడిపట్ల ఉన్నానయ్యా!' అంటాడు. ధర్మరాజు ఆశ్చర్య ఆనందాలను పొందుతాడు.

రాజసూయయాగ మండపంలో ఆశ్చర్యం పొందడంతో, భీష్ముని కృష్ణ దర్శనం ఎలాంటిదో ధర్మజునికి పాడకట్టడం మొదలుపెట్టింది. ఇపుడు ఈ ఘట్టంతో భీష్ముని కృష్ణ దర్శనంయొక్క వైభవం ఎంత అనితర సాధ్యమైనదో అతడికి అనుభవానికి వచ్చింది.

అప్రయత్నంగా అతని చేతులు జోడింపబడ్డాయి. భీష్మకృష్ణుల అనుసంధానికి అతడు ఏటికోట్ల సమర్పించాడు.

అలా తనకు తోడునీడ అయి, తన సర్వస్వమై, అతడే తానై నిలచిన ఆ శ్రీకృష్ణునిలో లీనమై నిలచిన భీష్మాచార్యుడు ఈ జగత్తును జ్ఞానకిరణములతో ముంచెత్తుతాడా!

భీష్ముడు పొందిన కృష్ణ దర్శనము మనకు ప్రసన్నమై, మనలను పావనత్వము చెందించి, మన హృదయము లందు స్థిరపడునాడా!

మన మనోనయనములు అందు స్థిరపడునాడా!

క్లుప్తీకరణ: కందర్ప

డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి

ఈ వివాదానికి తెర వేయండి

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యకేసులో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి సమయం ఉందనే అశోకగజపతిరాజు వ్యాఖ్యకు కాంగ్రెస్ కార్యకర్తలు స్పందించటం సహజం. ఆ వ్యాఖ్యను ఖండిస్తూ రాజకీయ పోరాటం సాగించటం సమంజసం. కాని వ్యాఖ్య చేసిన శాసనసభ్యుడిపైన, ఆయన పార్టీపైన రాజకీయ పోరాటం చేయడానికి శాసనసభా భవనంలోకి బలవంతంగా చొచ్చుకుపోనవసరం లేదు. అట్టివారిపై శాసనసభ స్పీకర్ తీర్మానం ద్వారా చర్య తీసుకొని శిక్ష విధించటం సబబే.

అటుతర్వాత సరియైన న్యాయం జరుగుతుందని ముద్దాయిలు సుప్రీంకోర్టుకు వెళ్లే హక్కు కూడా వారికి ఉంది. సుప్రీంకోర్టు ఆ కేసును స్వీకరించటం ద్వారా శాసనసభ అధికారాలను, దాని ఔన్నత్య ప్రతిపత్తిని కించపరచిందని భావించటం పొరపాటు. దేశంలో శాసనసభలే అత్యున్నత న్యాయస్థానాలు కాదు. ఒక సాధారణ పౌరుడు శాసనసభచే శిక్షింపబడినప్పుడు, న్యాయం చేయమని సుప్రీంకోర్టుకు వెళ్లే హక్కును సహజంగా కలిగి ఉంటాడు. ఇట్టి సందర్భంలో సుప్రీంకోర్టు ఆ కేసును స్వీకరించటం ప్రమాత్రం శాసనసభ విధినిర్వహణలో జోక్యం చేసుకొనటం కానేరదు.

కోర్టులు చట్టసభలలో జోక్యం చేసుకోరాదని, అలాగే చట్టసభల విధి నిర్వహణలో కోర్టులు తలదూర్చరాదని రాజ్యాంగం 212, 213 అధికరణలు స్పష్టం చేస్తున్నాయని, ఈ కేసులో సుప్రీంకోర్టు జోక్యం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించటమని కొందరు వాదిస్తున్నారు. కాని సాధారణ పౌరుడు శాసనసభకు బయటి వ్యక్తి. శాసనసభ విధించిన శిక్షను సుప్రీంకోర్టుద్వారా తగ్గించుకో ప్రయత్నించటం అతనికి గల హక్కుగానే భావించవలసి ఉంటుంది. కోర్టు ఆకేసు స్వీకరించటం శాసనసభ విధినిర్వహణలో జోక్యం చేసుకోవటం ఎంతమాత్రం కాదు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రమేయాన్నే ప్రశ్నించటం సమంజసం కాదు.

అదేవిధంగా సుప్రీంకోర్టు ఈ కేసును విచారించి రాజ్యాంగపరిధికి లోబడి, వ్యక్తుల హక్కులను పరిగణనలోనికి తీసుకొని ముద్దాయిలకు ఏవిధమైన బాధ కలగనంతవరకు శాసనసభ విధించిన శిక్షను నిర్ధారిస్తూ, శాసనసభ తీర్పును గౌరవించవలసి ఉంటుంది. ఈ విషయంలో న్యాయవ్యవస్థ, చట్టసభల, అధికారాలను గూర్చి వివాదాస్పదమైన చర్చ చేయటం అర్థరహితం.

ఎ. నరశింహాచార్యులు,
కలిదిండి, కృష్ణాజిల్లా.

మినీ కథల పోటీ

"స్నేహ సాహితి సమాఖ్య" ఆధ్వర్యాన మినీ కథల పోటీ నిర్వాటు చేస్తున్నామని, ఈ పోటీలో తెలుగు యువ రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

నియమ నిబంధనలు

పోటీలో పాల్గొనే రచయితలు కొత్తవారై ఉండాలి. కథ నడివి మూడు పేజీలకు మించరాదు. పోస్టుపత్రం విధిగా జత పర్చాలి. జనజీవన విధానాన్ని ప్రతిబింబించే రచనలకు ప్రాధాన్యత. స్వాంతంత్ర్యం పొందిన కవరు పంపనిదే కథ తిరిగి పంపబడదు. చివరి తేదీ. 1989 అక్టోబరు 15.

చిరునామా
కార్యదర్శి,
"స్నేహసాహితీ సమాఖ్య"
ఇ.నెం. 1336 ఎతల్ నగర్,
గోదావరిఖని-505214.

కుక్కలు, అయ్యోకరిచే కుక్కలు !

మండల కేంద్రం అయిన విస్సన్నపేటలో కుక్కలు మరీ ఎక్కువ.

అందులో కరిచే కుక్కలు మరీ ఎక్కువ. ఇందువల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున సంబంధిత అధికారులు వాటిని పట్టి ప్రజలను రక్షించగలరు.

సి. సుజాత, విస్సన్నపేట

పతనానికి పరాకాష్ఠ

కాంగ్రెస్ పతనానికి పరాకాష్ఠ ఇటీవలి పరిణామాలు. దాని అధినేత దగ్గర నుంచి కార్యకర్తల వరకు అందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారు.

రాజమండ్రి కాంగ్రెసువారి కొట్లాటలో సినీనటి జమున యుఖితురాళ్లై "ఎన్. టి. ఆర్. వచ్చి మొట్టి మనకు బుద్ధి చెప్పినా బుద్ధి రాలేదు" అనటం దేనిని సూచిస్తున్నది ? ధరల మీద నేషనల్ ఫ్రంట్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన తరువాత "రాజీవ్" ధరలు తగ్గించకపోతే తీవ్ర పరిణామాలు అని నోటీస్ ఇచ్చారు. తగ్గించమనగానే సరుకుల ధరలు తగ్గించటం ఎలా సాధ్యం ? అంటే అంతకు ముందు అన్యాయంగా జరిగిన అవకతవకల వల్లనే ధరలు పెరిగినట్లు అర్థం కాదా? అది ప్రభుత్వం వైఫల్యం అవదా?

అన్ని ఆధారాలు పోయే ఇప్పుడు "ప్రియాంక"ను రంగంలోకి దింపటం ! నెహ్రూ వెంట ఇందిరకూ, రాజీవ్ వెంట ప్రియాంకకూ పోలికే లేదు. ఇందిర బాల్యం, విద్యాభ్యాసం, నేపథ్యం వేరు. ఆమె అవగాహన వేరు. ఆమె సర్కిల్ వేరు. తాత్కాలిక లబ్ది కోసం అకస్మాత్తుగా ఇందిరను మెరిపించలేరు నెహ్రూ. ఆమెతో అధ్యయనం చేయనిచ్చారు.

నెహ్రూ మరణానంతరమే ఇందిర "ఏక్టివ్ పార్ట్" ప్రారంభమయింది అనడమే సబబుగా ఉంటుంది. "

భారతీయ రైల్వేలు

భాజీపేట-సనత్‌నగర్

రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు

టెండరు నోటీసు నం- KSRE/DEN/1/89 తేది. 3-10-89
సవరణ నం. I తేది. 26-8-89

పై టెండరు నోటీసు ద్వారా యిరివరలో ప్రకటించిన వివరంగా ప్రత్యేక రరావత్తు సొమ్మును నగదు /డిడి/ఎస్.డి.ఆర్.ల ద్వారా మాత్రమే కాకుండా నిర్ణయించిన వివరంగా స్టాండర్డు నమూనాలో గ్యారంటీ బాండ్ రూపంలో కూడా అంగీకరించడమే యీక్రింది పంథకంగాడు నిర్ణయించాడు. అన్ని గల టెండరుదారులంతా పైవివరాన్ని గమనించ గోరబడుచున్నారు.

ఒరిజినల్ టెండరునోటీసులోని యితర నిబంధనలలో మార్పులు లేవు.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు

PUB 420/89.90 రైల్వే ఎలక్ట్రిఫికేషన్, భాజీపేట.506003

భారతప్రభుత్వం

సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫార్మ్

ఇండస్ట్రియల్ ఏరియా; చండీఘర్-2

ఈ క్రింద యివ్వబడిన స్పెసిఫికేషన్స్ ప్రకారం ఒక డీప్ ఫ్రీజర్ (Deep freezer)ను సరఫరాచేయుటకు డైరెక్టర్, సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫార్మ్, చండీఘర్‌చే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) స్టోరేజ్ కెపాసిటీ-380 లీటర్లు.. (2) శీతోష్ణస్థితి:ఫుల్‌లోడ్‌మీద 10Cనుండి 20 డిగ్రీల C.(3) కంప్రెసర్: హాఫ్ సేల్‌డ్రాప్ కండెన్సర్ మరియు దీని ఆటోమరియు సురక్షిత పనికోసం అన్ని గడ్జెట్స్(Gudgets) సీలువేయబడి వుండాలి. (4) కొలతలు పొడవు: 1525 ఎంఎం, వెడల్పు-685 ఎంఎం, ఎత్తు: 995 ఎంఎం.

రేట్లలో అమ్మకంపన్ను, ఎక్సైజ్‌పన్ను(ఏదైనావుంటే) ఆక్ట్రాయ్, ప్యాకింగ్ రవాణా మరియు బీమాఖర్చులుతంటే యితర అన్నిఖర్చులతో చేరి స్పష్టంగా కోట్‌చేయవలెను. 4% అమ్మకంపన్నును ఈ కార్యాలయంచే ఫారం'D' సప్లయిచేయబడును. సామాగ్రిని బిగించుట మరియు పనిచేయుటతో సహా ఎఫ్.జి.ఆర్. సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫార్మ్, చండీఘర్‌కు రేట్లు తెలుపవలెను. ఈ ఫ్రీజర్‌ను అన్ని అనుబంధపరికరాలతోసహా అందజేయవలెను. టెండరుతోపాటు దరావత్తుసొమ్ముక్రింద రూ.2000/-లకు డైరెక్టర్, సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫార్మ్, చండీఘర్ పేర్న బ్యాంకుడ్రాఫ్టును జతపరచవలెను. టెండరు తెరిచిన తేదీనుండి కనీసం 6 నెలలకాలం టెండరు చెల్లుబాటులో వుండవలెను. గ్యారంటీకాలంలో పరికరాలను పునితంగా సర్వీసుచేయడానికి, పాడైన విభాగాలను అవసరమైతే పునితంగా మార్చుటకుకూడా సంసిద్ధమే యివ్వవలసివుండును. సంవత్సరకాలంలో సంతృప్తికరంగా పనిచేయుట నుబట్టి, దరావత్తుసొమ్మును ఫ్రీజర్ పనిచేయడం మొదలుపెట్టిన తేదీనుండి ఒక సంవత్సరకాలంలో తిరిగి చెల్లించబడును.

టెండర్లను గట్టిగావున్న సీలువేసిన కవరులో వుంచి, " Tender for the supply of Deep Freezer" అని స్పష్టంగా వ్రాసి, ఈ కార్యాలయానికి కనీసం 27-10-89నాడు మ. 3 గం.లకు చేరునట్లు పంపవలెను. సదరుటెండర్లు అదేరోజు మ. 3.30గంటలకు టెండరుదారులు లేదా వారి ప్రతినిధులసమక్షంలో తెరువబడును. ఏ కారణంతెలియచేయనవసరంలేకుండా అన్ని టెండర్లను తిరస్కరించుటకు అధికారం రిజర్వుచేసికోబడింది. అన్నివిషయాలలో డైరెక్టరుగారిదే తుది నిర్ణయం. దీనికి అందరు బద్ధులైవుండాలి. షరతులతోకూడిన టెండర్లు ఆమోదించబడవు.

davp 539(204)89

ఎన్.సి.ఎల్.ఇండస్ట్రీస్‌కుఅవార్డు

హైదరాబాద్, అక్టోబర్ 5: నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా మెట్‌పల్లిపట్ట ఎన్.సి.ఎల్. ఇండస్ట్రీస్‌వారు ఒక మధ్యతరహా పరిశ్రమను 1979లో నెలకొల్పారు. 439మందికి ఉపాధి కల్పించబడింది. సామర్థ్యంపెంచడానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నామమాత్రపు అద్దెపై క్వార్టర్స్ నిర్మించారు. వైద్య సౌకర్యంవున్నది. కుటుంబ నియంత్రణ ప్రచారం నిర్వహించారు. క్యాంటీన్ ఏర్పాటుచేశారు. పి.ఎఫ్., గ్రాట్యుయిటి పథకాలు అమలు చేశారు. పిల్లలకు స్కూలు నడుపుతున్నారు. ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు యిస్తున్నారు.

అవార్డు కమిటీ రాష్ట్రంలో 1988-89 సం. కార్మిక సంక్షేమ అవార్డును యీ పరిశ్రమకు యివ్వాలని నిశ్చయించింది. ఎన్.సి.ఎల్. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామచంద్రరాజా ముఖ్యమంత్రివద్దనుంచి యీ అవార్డును స్వీకరించారు.

కాలుష్యానికివిరుగుడు చెట్టు-చేమ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6: సమాజ సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని ప్రజల ఆరోగ్యంకోసం బంజరు భూములను నందనోద్యానవనాలుగా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ప్రధాన ఆశయమనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రకటించారు.

ఎంతటి శిరీడైన భూములైనా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంకోసం, వారి విలాస వినోదవంతమైన జీవనంకోసం నందనవనాలుగా మార్చాలన్నదే రాష్ట్ర అటవీశాఖ ప్రధాన ఉద్దేశ్యమనీ ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

35 వ వన్యప్రాణి సప్తాహము, భాగ్యనగర్ నందన ప్రాజెక్టులకు ఘట్కేసర్ మండలంలోని నారపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

పెరిగిపోతున్న కాలుష్యాన్ని వాతావరణం నుంచి తప్పించి ప్రజలందరికీ ఆరోగ్యకరమైన మంచిగాలి ప్రసాదించే చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడం సరి అయిన పద్ధతికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇక జంతువులకు సంబంధించి, మానవులలో లేని విశ్వాసం, మంచిగుణం వాటిలో వున్నాయని, కుక్క ఎంతో విశ్వాసంగల జంతువు అని శ్రీ రామారావు అన్నారు.

ప్రకృతి పరిశుభ్రం చేస్తూ అడవులను కాపాడుకునే జంతువులను మనం వినాశనం చెయ్యరాదనీ ఆయన చెప్పారు.

పసిడివచ్చని మొక్కలతో భూమాతను అలంకరించండి, ఫలితాలను యిచ్చే చెట్లను పెంచండి, సొగసులతో, పరిమళాలు వెదజల్లే పుష్పాలను పెంచండి తర్వాత సమాజంలోని వారిని చైతన్యం చెయ్యండి, అంటూ ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

అడవుల వలన వర్షాలు కురియడం మంచి వాయువు లభించడం, ఫలపుష్పాలు లభ్యం కావడం, వాతావరణం, చేలెన్సుగా వుండటం జరుగుతుందన్నారు. అడవులలో నివసించే ఎన్నోరకాల జంతువులు తమ విద్యుత్ ధర్మాన్ని నిర్వహించుతున్నాయనీ వాటి బోలికి పోనంతవరకు అవి ఎవ్వరికి 'హాని' చెయ్యవనీ ఆయన గుర్తుచేశారు.

హింసాత్మక విధానాలను మనం విడనాడకపోతే కనుక మనం సంపాదించుకున్న మన వనరులన్నీ సర్వనాశనం అవ్వక తప్పదనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

యూదగిరిగుట్ట నుంచి ఈ దారిమీదుగా వెళ్లే యాత్రికులకు ఇక్కడి 700 ఎకరాల సువిశాలమైన 'నందనవనం' ఎంతో విలాసాన్ని, వినోదాన్ని చేకూరుస్తుందనీ శ్రీ రామారావు చెప్పారు.

అంతకుముందు రాష్ట్ర అటవీశాఖా మంత్రి శ్రీ కొమ్మారెడ్డి సురేంద్రరెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదితాలైన అడవులను మనం ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలనీ, అటవీ సంపదలపై మన దేశచరిత్ర, సంస్కృతి అభివృద్ధి అనాదిగా ఆధారపడివుంటుని అన్నారు. ప్రజలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని, విలాసాన్ని కల్గించే విధంగా 25 లక్షల రూపాయల వ్యయంతోగల వేలాది ఎకరాల నుంచి 680 హెక్టర్ల విస్తీర్ణం గల అడవిని తీసుకుని ఈ ప్రాంతంలో సందర్శకులకోసం అతిథిగృహాలు, హోటల్ సౌకర్యాలు అట్లాడకరమైన వాతావరణంలో ఏర్పాటు చెయ్యనున్నామనీ మంత్రి చెప్పారు.

అతరువాత ఈ ప్రాంతంలో సందర్శకుల కోసం కాఫేజీలు, విశ్రాంతి గృహాలు ఏర్పాటు చేస్తామనీ అదేవిధంగా వివిధ వృక్షజాతుల వనాలను నెలకొల్పుతామనీ శ్రీ సురేంద్రరెడ్డి తెలిపాడు.

ఇంకా ఈ నందనవనంలో చేట్లు, దుప్పులు, కణుజులు, గడ్డిజింకలు తదితర వన్యప్రాణులను విడిచిపెడతామన్నారు.

కాలేజీ ఆస్పత్రులను యివ్వండి

ముఖ్యమంత్రి తోలిసారిగా ఘట్కేసర్ మండలం వచ్చారనీ, ఆమేరకు ఘట్కేసర్, ఉప్పల్ మండలంలోని వారికి సౌకర్యంగా వుండేందుకు గాను ఉప్పల్‌లో ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీని, 32 పడకలు గల ఆస్పత్రిని ఏర్పాటు చెయ్యాలనీ ఇదిస్థానికుల కోరిక అనీ స్థానిక ఎం. ఎల్. ఏ. అయిన అటవీమంత్రి శ్రీ కె. సురేంద్రరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

అంతకు ముందు రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తూళ్ల దేవేందర్‌గౌడ్ ప్రసంగించారు. అటవీశాఖ ఉన్నత అధికారి శ్రీ పుష్పకుమార్ స్వాగతం పలికారు.

టాగోర్, శరత్ చైనాపాఠకుల ఇష్టరచయితలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: చైనా ప్రజలు భారత పురాణాలయిన రామాయణం, మహాభారతాలను విశేషంగా చదువుతారు. రవీంద్రనాథ్ టాగూర్, శరత్‌చంద్ర చటోపాధ్యాయ వంటి భారత రచయితలను చైనా పుస్తకాభిమానులు అమితంగా అభిమానిస్తారని చైనా రాయబారి ఝుగువోచెయి చెప్పారు. నేషనల్ బుక్‌ట్రస్ట్ ఇక్కడ ఏర్పాటుచేసిన చైనా పుస్తకాల ప్రదర్శనలో ఆయన ప్రసంగించారు.

వారంరోజులపాటు జరిగే ఈ ప్రదర్శనను మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ సాంస్కృతిక కార్యదర్శి శ్రీ జె. వీరరాఘవన్ గురువారం ప్రారంభించారు.

చైనాభాషా, ఇంగ్లీషు, హిందీ, ఇతర భారతీయ భాషల్లో గల 1500 పుస్తకాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయి.

వచ్చే సంవత్సరం చైనాలో జరిగే పుస్తక ప్రదర్శనలో భారతదేశం పాల్గొంటుందని ఎన్. బి. టి. డైరెక్టర్ శ్రీ అరవింద్‌కుమార్ చెప్పారు.

చైనా డిప్యూటీ ప్రధాని వూ ఇ క్సుయిక్వియాన్ భారతదేశాన్ని సందర్శిస్తున్న సందర్భంగా ఈ ప్రదర్శన ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

ఇకపై బ్యాంకులకు బందోబస్తు 'నో'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 6: : బ్యాంకులకు కరెన్సీ చెస్ట్ ఉన్నట్లే సాయుధ పోలీసు బందోబస్తు సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొన్నది.

సెప్టెంబరు 30 నుంచి ఈ సౌకర్యం ఉపసంహరించినట్లు బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన 'సర్క్యులర్' గురువారం అందింది.

ముఖ్యమైన జాతీయ బ్యాంకులు అన్నీ హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం వంటి ముఖ్య నగరాల్లో "కరెన్సీ చెస్ట్" సౌకర్యం ఏర్పాటు చేసుకొన్నాయి.

వీటికి రాష్ట్ర ప్రభుత్వం సాయుధ పోలీసు బందోబస్తు సౌకర్యం కల్పిస్తూ సౌకర్యార్థం ఒక గదిని కేటాయించడం, వారికి కావలసిన ఇతర వసతులు కల్పించడం వంటివి కూడా ఆయా బ్యాంకులు చేస్తూ వచ్చాయి.

ప్రధాన శాఖలవద్ద స్టేట్ బ్యాంకు నవో కొన్ని బ్యాంకులు స్వంతంగా సాయుధ గార్డులను - మాజీ సైనికులు వంటి వారిని - నియమించుకొన్నాయి.

గతంలో అన్ని బ్యాంకు శాఖలవద్ద బందోబస్తు వుండేది. కొన్నికారణాలపై ముఖ్యంగా జాతీయకరణ అయ్యాక బందోబస్తును తీసివేసారు.

"బీమా" చేసి ఊరుకొంటున్నారు.

అయితే 'చెస్ట్'లు వద్ద మాత్రం వుండే సాయుధ పోలీసు బలగాలను ఉపసంహరించివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నారాయణగూడలో [illegible] వాయిదా [illegible] పురస్కారం

పుష్పాభార్గవకు

కెనడాశిలలు 400కోట్ల ఏళ్ళనాటివి

వాషింగ్టన్, అక్టోబరు 6: కెనడా మారుమూల ప్రాంతాల్లో అమెరికా, ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞులు కనుగొన్న శిలలు 400 కోట్ల సంవత్సరాల పూర్వానికి చెందినవని, ప్రపంచంలోకెల్లా ఇవి అతి పురాతనమైన శిలలని భావిస్తున్నారు.

కెనడా ఈశాన్య ప్రాంతంలో కనుగొన్న సామాన్యంగా కనిపించే శిలలు 396 కోట్ల సంవత్సరాల వయసున్న శిలలని భూగర్భ పరిశోధక బృందానికి నాయకత్వం వహించిన శామ్యూల్ బిడ్‌రింగ్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్‌లో చెప్పారు.

గ్రీన్‌లాండ్‌లో కనుగొన్న శిల 382 కోట్ల సంవత్సరాల వయసున్న శిల అనీ, ఇది ప్రపంచంలో అతి పురాతనమైన శిలలని ఆయన చెప్పారు.

ప్రపంచంలో అత్యున్నతమైన ఆస్ట్రేలియా సునిశిత మైక్రోస్కోప్ ద్వారా ఈ శిలవయసును నిర్ణయించారు. శిలలవయసు నిర్ణయించేందుకు గ్రానైట్ వంటి శిలల్లో యురేనియం శాతాన్ని పరిశీలిస్తారు. దీని ద్వారా 30 లక్షల సంవత్సరాలవరకు కచ్చితంగా వయసు తెలుస్తుంది.

చిన్నదేశాలలో చిచ్చుపెట్టకండి!

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 6: చిన్నదేశాల భద్రతకోసం ఐక్యరాజ్యసమితి బాధ్యత వహించడానికి మూల్దీవ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యపట్ల నేపాల్ హర్షం ప్రకటించింది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గురువారం నేపాల్ విదేశాంగ మంత్రి శైలేంద్రకుమార్ ఉపాధ్యాయ మాట్లాడుతూ చిన్న దేశాలలో ఉన్న విభేదాలను ఆసరాగాతీసుకుని పెద్ద దేశాలు తమ రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నాయని అన్నారు.

చిన్నదేశాల భద్రతను కాపాడటానికి ఐక్యరాజ్యసమితి తీసుకునే చర్యలకు నేపాల్ మద్దతు ప్రకటిస్తుందని ఆయన వివరించారు.

ఇందుకోసం మాల్దీవ్ ప్రభుత్వం ముందుకొచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఆ ప్రభుత్వాన్ని అభినందించారు.

ఐక్యరాజ్యసమితి పరిధిలోపల చిన్న దేశాలకు అవసరమైనప్పుడు భద్రతను, సైనిక సహాయాన్ని కల్పించే విషయాన్ని వస్తోంది.

సాధారణంగా ఒక్కొక్క చెస్ట్‌కు వలుగురేసి సాయుధ పోలీసులు ఒక్కొక్క షిఫ్ట్‌లో వుంటారు. అంటే రోజుకి 12 మంది

ఈ సాయుధ బలగాలకు అయ్యే జీతభత్యాలు సైనికులతో సహా ఆయా బ్యాంకులే భరిస్తున్నాయి.

బ్యాంకింగ్ లావాదేవీల్లో సౌలభ్యం కోసం ముఖ్యమైన నగరాల్లో ఆయా బ్యాంకులు "చెస్ట్" ఏర్పాటు చేసుకొన్నాయి.

"చెస్ట్"ల వద్ద కావలా వుండేవారి చేసిన ప్రకటన బ్యాంకింగ్ వర్గాల్లో పెద్ద సంచలనం కలిగించింది.

ప్రత్యామ్నాయ ఏర్పాటు లేకుండా ఒక్కసారిగా అదీ ఎదురోజుల క్రితం మంచి అమలులోనికి వచ్చేలా ఉత్తర్వు వేలువడటం ఆ వర్గాలను సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తివేసింది.

రిజర్వు బ్యాంకును సంప్రదించి ఏదో ఏర్పాటుచేస్తామని బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు తెలియజేసారు.

బందోబస్తును ఉపసంహరించడానికి గల కారణాలను రాష్ట్రప్రభుత్వం ఆ నర్క్యులర్‌లో వివరించినట్లు లేదు.

దెబ్బతిన్నరోడ్లకు మరమ్మతు

ఆదోని, అక్టోబరు 6: ఆదోని ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాల వలన రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, వరద ప్రమాదాల విధి క్రింద రు. 99 వేలు మంజూరు అయ్యాయని దీని వలన అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్ పావన్నపేటనుండి కౌడాల్‌పేట మీదుగ ఎమ్మిగనూరు రోడ్డు రిపేరుచేయడం జరుగుతుందని, మరో రు. 50 వేలతో ఎస్.కె.డి.కాలనీ రోడ్లు మరమ్మత్తు చేయడం జరుగుతుందని ఆదోని ఎం.ఎల్.ఏ శ్రీ రాయచోటి రామయ్య తెలిపారు.

ఆదోని నియోజక వర్గంలోని బనకోడు రోడ్డులోని దెబ్బతిన్న కల్వర్టుల మరమ్మత్తుకు రు.40 వేలు, నెట్టేకల్లు రోడ్డుకు రు.20వేలు, హోల్బోడ్డుకు రు.38 వేలు, కుంటనుహళం-ఉప్పరుహళం రోడ్డుకు రు.30వేలు ఖర్చుచేయడం జరుగుతుందని శ్రీ రాయచోటి రామయ్య తెలిపారు. (కం)

వైభవంగాశరన్నవరాత్రి దసరాఉత్సవాలు

జమ్మలమడుగు, అక్టోబరు 6: పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయాలైన అంబాభవాని, కన్యకాపరమేశ్వరి దేవాలయాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలను విశేషంగా జరుపుతున్నట్లు, దేవాలయాల కమిటీలు సంయుక్తంగా తెలిపాయి. ఉత్సవ కార్యక్రమాలలో పూజా పునస్కారాలతోపాటు, హరికథకాలక్షేపాలు జరుపుతున్నారు.

పేరుకు మాత్రమేనా భాషాప్రయుక్త రాష్ట్రాలు

విజయవాడ, అక్టోబరు 6: (నవవార్త) : దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు లేవు. భాష పేరిట రాష్ట్రాలు విభజించారుగానీ అధికార భాష మాత్రం పై నుంచి వచ్చిన ఆంగ్ల భాషనే ఉపయోగిస్తున్నారని అధికార భాష సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

స్వాతంత్ర్య పోరాటకాలంలో పాల్గొనేందుకు భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన జరగాలనే కోర్కెకు ఆమోదం లభించాకనే స్వాతంత్ర్య పోరాటంలో మనం పాల్గొన్నామనీ, అయితే మాతృభాష అధికార భాషగా నేటివరకూ అమలు కాకపోవడం [illegible] స్వయ పరచి ఒక భాషను తయారు చేసి దాన్ని జాతీయ భాషగా చేయాలని రాజ్యాంగంలో 251 సూత్రం సూచిస్తోందని అన్నారు. రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా అధికార భాషకు జరిగిన అవమానం జరిగిందని, ఈ సంఘటనను ఆసరాగా తీసుకునే మరొక పార్టీ ప్రచారం చేసుకుని ఆంధ్రుల అభిమానం కాపాడతానని ఎన్నికల్లో గెల్చి ఉద్ధరించిందంటూ లేదని తెలుగుదేశం పార్టీని పరోక్షంగా నిమర్శించారు.

నాయకులు అమాయక ప్రజల్ని తప్పదోవ పట్టించడానికే అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలంగాణా, ఆంధ్ర ఉద్యమాలు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాలు కాదని, భాషా ఉద్యమమైన 'విశాలాంధ్ర'తో పోల్చాల్సిన అవసరం లేదని శ్రీ వావిలాల చెప్పారు.

ప్రాంతీయ భాషలను [illegible] ద్రగిరి, అందోల్ మండల యువజ [illegible] చేయడానికి తీవ్రమైన దాడి జరుగుతోందని, దేశంలో భాషా సమైక్యత రాకపోగా వ్యభిచారంలో, హత్యాకాండలో సమైక్యత సాధించామని ఆయన వాపోయారు.

హిందీని జాతీయ భాషగా చేయడానికి ఒక స్వరూపం ఇవ్వడం అవసరమన్నారు.

ప్రాంతీయ భాషలన్నిటిని అభివృద్ధి చేయడానికి కేంద్రం ఒక ప్రణాళిక రూపొందించి పూర్వ తీసుకోనంతకాలం జాతీయ భాషా సమగ్రత సాధ్యపడదని దేశంలోని ప్రాంతీయ భాషలు అభివృద్ధికావని ఆయన అన్నారు. ప్రాంతీయ భాషలపై ఇతర భాషల పెత్తనం కూడదని అన్ని భాషలను సమన్వయంగా అభివృద్ధి పరచడం ద్వారానే ఒక జాతీయ భాష రూపొందడం జరుగుతుందని శ్రీ వావిలాల సూచించారు.

కార్యక్రమానికి గాంధీ పర్వత సంస్థ అధ్యక్షుడు శ్రీ మూర్తిరాజు అధ్యక్షత వహించారు. మాజీ ఎం.పి. శ్రీ చెన్నుపాటి విద్య, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ జి. ఎస్. రాజు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కోదాడ నారాయణ రావులు వేదిక మీద ఆశీనులైవున్నారు.

కోటేశ్వరరావుమృతి ఆరేటిసంతాపం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6: ఒంగోలు శాసనసభ్యుడు శ్రీ పి. కోటేశ్వరారావు అకాలమరణంపట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డురవాణాసంస్థ అధ్యక్షులు శ్రీ ఆరేటి కోటయ్య దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన మృతివల్ల ఒక ఆత్మీయుడిని, శ్రేయోభిలాషిని కోల్పోయానని శ్రీ కోటయ్య పేర్కొన్నారు. కోటేశ్వరరావు కుటుంబసభ్యులకు సానుభూతిని, ప్రగాఢసంతాపాన్ని శ్రీ కోటయ్య వ్యక్తంచేశారు.

28న నగరంలో న్యాయవాదులసభ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6: రాష్ట్రవ్యాప్త న్యాయవాదులసదస్సు ఈ నెల 28న హైదరాబాదులో జరుగుతుందని భారతీయ న్యాయవాదుల సంఘం నేడిక్కడ విడుదలచేసిన ఒకప్రకటనలో పేర్కొంది.

ఈ సదస్సులో "న్యాయవాదుల సంక్షేమనిధి చట్టం 1987"ను గురించి చర్చిస్తారు. ఈ కార్యక్రమంలో భారత బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వి.ఆర్. రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఇ. ఎల్లారెడ్డితోసహా హైకోర్టు, జిల్లా కోర్టుబార్‌లకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొంటారు.

"బొమ్మల తయారీదార్లకూ తప్పని పోలీసులు, రౌడీల బెడద"

హైదరాబాద్, అక్టోబర్ 2: పొట్ట నింపుకోడానికి కోటివిద్యలున్నట్టు భార్య బిడ్డలను వెంట పెట్టుకుని రాజధానికి వచ్చిన, రాజస్థానీ బొమ్మల తయారీదారులకు సైతం నగరపోలీసులు, రౌడీ బెడద తప్పటంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నగరంలో అనేక ప్రాంతాలలో, ఫుట్‌పాత్‌ల మీద గుడిసెలు వేసుకుని ప్లాస్టర్‌తో బొమ్మలు తయారుచేసి అమ్ముకునే రాజస్థానీ బడుగువర్గాలను పోలీసులు వేధిస్తున్నారనీ, రౌడీలు దాడిచేస్తూ, డబ్బులు గుంజుకుంటూ, మా నోటిదగ్గర కూడు తీస్తున్నారని వివిధ ప్రాంతాలలోనివారు విలపిస్తూ చెప్పారు.

రాజస్థాన్‌లోని పాలిమూరు జిల్లానుండి సుమారు 100 కుటుంబాలవారు నగరానికి వచ్చినట్లు లక్ష్మణ్‌జీ తెలిపారు. గత 7 సంవత్సరాలనుండి తమ ప్రాంతంలో వర్షాలు లేవనీ తమకు భూములున్నా అనావృష్టికి గురై బ్రతుకుతెరువుకోసం తమకు బాగా అనుభవంవున్న బొమ్మల తయారీవృత్తి చేపట్టి బ్రతుకుతున్నట్లుగా శ్రీ విజయ్, శ్రీ కేతాజీ, శ్రీ గోపాలాల్‌లు తెలిపారు.

తాము తయారుచేసే బొమ్మలే అయినప్పటికీ, అవి జీవముట్టిపడే శిల్పాల కంటే అతిసుందరంగా ఉంటాయన్నారు. వారు తయారుచేస్తున్న బొమ్మలు 10 రూపాయలనుండి 70 రూపాయల వరకూ అమ్ముతున్నామన్నారు. 6 అంగుళాలనుండి 2 అడుగుల ఎత్తువరకూ ఉండే ఈ బొమ్మలలో అనేక దేవతావిగ్రహాలు, స్వాగతమూర్తులు, ఇతర చిత్రపటాలు ఉన్నాయన్నారు.

తమ బొమ్మల సౌందర్యానికి ముగ్ధులైన కొందరు విదేశీ పర్యాటకులు రాజధానిలో తిరిగేటప్పుడు విశేషంగా కొనుగోలు చేసుకు వెళుతుంటారని వారు అన్నారు.

తమ సంపాదనలో ఎక్కువ శాతం ప్లాస్టర్‌కొని తమ గుడిసెలలో దాచుకుంటే వర్షాలకు పాడైపోతూ, తాము నష్టపోతున్నామనీ, దానికి తోడు అనేక పోట్ల పోలీసులు వచ్చి చెదిరించి ఉనితంగా బొమ్మలు ఎత్తుకెళుతున్నారని వారు బాధగా చెప్పారు. రౌడీలమాట ఇక చెప్పనే అవసరం లేదనీ, రాత్రి వేళల్లో వచ్చి చెదరిస్తూ, డబ్బులు, బొమ్మలు లాక్కొని వెళుతున్నారని వాపోయారు. అధికారులు తమకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్, హైదరాబాద్ జిల్లా

భూసేకరణ ఫారం నెం. 5-ఏ

Memo No.D3/3549/88. తేది: 17-2-1989.

No. E/994/87

సికింద్రాబాద్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అను ప్రజాహిత కార్యానికి ఈ క్రింద చూపిన 12.10 ఎ. మీటర్ల విస్తీర్ణం గల లేదా కొంచెం ఎక్కువగాని, లేదా తక్కువ గల భూమి అవసరమైనట్లు రెవిన్యూ డిపార్టుమెంటుయొక్క జి.వో.ఎం.ఎస్. నం. 713 తేది. 30-4-82 క్రింద ప్రభుత్వంచే అధికారంవ్యబడిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ వారు దానించినందువల్ల భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నాడు. సదరు చట్టంలోని 4 మరియు 7 సెక్షన్‌ల క్రింద ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ వారిని కలెక్టరు యొక్క విధులను నిర్వర్తించుటకు మరియు సదరు భూమిని సేకరించుటకు ఉత్తర్వులు తీసుకోవలసిందిగా ఆదేశించడమైనది.

సదరు చట్టంలోని 9(1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును జారీ చేసిన తేదీ తర్వాత 15 రోజులు గడువు ముగిసిన తర్వాత సదరు భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా చట్టంలోని 17వ సెక్షన్ యొక్క (1) క్రింద జిల్లా కలెక్టరు, హైదరాబాదుగారు సూచిస్తున్నారు.

భూమియొక్క స్థానము అవసరపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్) హైదరాబాద్ వారి కార్యాలయములో ఉంచడమైనది. ఆఫీసు పనివేళలలో ఎప్పుడైనప్పటికీ తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ మండలం : బార్కినాల్ గ్రామం : తలాబ్‌చంచలం

భూమివివరణ మాగాణి/మెట్ట లేక ఇనాం/ పోరంలోకు సైమాష్ లేదా సర్వేనెం. సైమాష్‌నెం.	ఆక్రమణదారుని పేరు లేక సొంతదారుని పేరు	10సెంబరు కాలంలో ప్రకారం రిజిష్టరు అయిన పేరు	టి.ఎస్. ఎల్.ఆర్. కాలంనం.20 ప్రకారం ప్రస్తుత అనుభవదారునిపేరు
1	2	3	4
16-5-186, దిగువనీడులుడిన టి.ఎస్.నం.14/5 బ్లాక్‌నం."K" వార్డునం. 203	శ్రీమతి అహ్మదిబేగం భర్త ఉస్మాన్ అలీ	డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకారం లక్‌మండ్ మార్వాడి	అసిపాబేగం భర్త మొహిద్దీన్-అలీఖాన్

తీసుకోనుండినమానియొక్క సరిహద్దులు ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	తీసుకోబడిన విస్తీర్ణం
5				6
ఇ.నెం. 16-5-185	ఇ.నెం. 16-5-183	రోడ్డు	ఇ. నెం. 16-5-187	12.10 ఎ.గుంటాలు

సం/-
కలెక్టరు,
హైదరాబాదుజిల్లా.

ధర్మవరం కౌన్సిల్ సమావేశంలో వాకౌట్

ధర్మవరం, అక్టోబరు 6: (నవవార్త): తమతమ వార్డులలో ఎలాంటి అభివృద్ధిపనులు జరుగనందులకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కౌన్సిలర్లు శ్రీ మాగలూరు శ్రీధరమూర్తి, శ్రీ యు.ఈశ్వరయ్య ప్రకటించి తదనంతరం వాకౌట్ చేశారు.

కౌన్సిల్ సమావేశాలకు రావటం, "టీ" త్రాగటానికి మాత్రమేనా? మావార్డులో ఎలాంటి అభివృద్ధిపనులు జరగటంలేదని కౌన్సిలర్ శ్రీధరమూర్తి ఆరోపించారు. ఇందిరానగర్‌లో రోడ్లకు డ్రైనేజీలకు పెండర్లు వేశారా అని కౌన్సిలర్ ఈశ్వరయ్య ప్రశ్నించారు. తమవార్డులో అభివృద్ధిపనుల కోసం 6 నెలలక్రితమే నిరాహారదీక్ష చేస్తామంటే పనులు చేస్తామన్నా, యింతవరకు కనీసం ఒక్కపని చేశారా. తమవార్డులో ఎలాంటి పనులు జరుగనందులకు నిరసనగా వాకౌట్ చేస్తున్నానని శ్రీ ఈశ్వరయ్య ప్రకటించారు. తదనంతరం యిర్వురు సమావేశాన్ని బహిష్కరించారు.

డిగ్రీ కళాశాలకూడలిలో "సర్దార్ భగత్‌సింగ్" విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుతూ డి.వై.యఫ్.ఐ.శాఖ అర్జీ విషయమై కౌన్సిలర్ శ్రీమతి గిర్రాజు సుశీలమ్మ మాట్లాడుతూ, శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని అనుకున్నాంగదా అన్నారు. టవర్‌క్లాక్ వద్ద నెహ్రూ విగ్రహాన్ని, కళాశాలకూడలిలో శ్రీమతి ఇందిర విగ్రహాలను ప్రతిష్టించితే బాగుంటుందని కౌన్సిలర్లు శ్రీ శిరివెల్ల శివయ్య, మాజీ వైస్‌చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వర్లు అభిప్రాయాలను వ్యక్తపరచారు. ప్రస్తుతమున్న మహాత్మాగాంధీ, శ్రీ అంబేద్కర్ విగ్రహాలకు అద్దాలనేర్పాటు చేయాలని కౌన్సిలర్ శ్రీ నల్లపేట ఆదినారాయణ కోరారు.

గాంధీనగర్ ప్రాంతంలో త్రాగునీరే రావటంలేదని కౌన్సిలర్ శిరివెల్ల శివయ్య ఆరోపించారు. గతంలో చద్దినీరు త్రాగటమెందుకని పారేసేవాళ్లం. ప్రస్తుతం వాటినే త్రాగాల్సివస్తోందని కౌన్సిలర్ శ్రీ కె.సి. పోతులయ్య వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో నీటిసరఫరా విషయం స్వయంగా చూడగలనని కమీషనర్ సమాధానమిచ్చారు.

మున్సిపాలిటీ అనుమతి లేకుండా కట్టిన భవనాలకు నీటిసరఫరా, విద్యుత్‌సరఫరా నిల్పివేయాల్సిందిగానూ, అలాంటివాటిపై తగుచర్య గైకోనాలన్న ప్రభుత్వ ఉత్తర్వు విషయమై చర్చిస్తూ, ఎలాంటిస్థాన్లు, పర్మిషన్లు లేకుండా యిళ్ళు కడ్తున్నారే వాటిపై టాక్స్ ఎంతవస్తోందో తెలపాలని కౌన్సిలర్ శ్రీ రంగనచౌదయ్య కోరారు. ఇదివరలో తమ ఇష్టానుసారం గృహాలు నిర్మిస్తున్నారని,యికపై అలా జరిగేందుకు వీలు లేదని, కఠినచర్యలు గైకొనటం జరుగుతుందని వైస్‌చైర్మన్ శ్రీ నరశింహాలు వివరించారు. విద్యుత్ సరఫరా నిలుపుదల విషయమై సంబంధిత అధికారులతో చర్చించినట్లు కమీషనర్ తెలిపారు.

మున్సిపాలిటీలో ప్రస్తుతము అసిస్టెంట్ ఇంజనీర్‌పోస్టు ఒకటే ఉన్నందున, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా రెండవగ్రేడు మున్సిపల్ ఇంజనీరు పోస్టు మంజూరు విషయం త్వరగా చూడాలని కౌన్సిలర్ శ్రీ ఎస్.సి. నారాయణస్వామి తదితరులు కమీషనరును కోరారు. కౌన్సిల్ సమావేశానికి వైస్‌చైర్మన్ శ్రీ యేటూరు నరశింహాలు అధ్యక్షత వహించారు.

'మేరే పతి సిర్ఫ్ మేరా హై'
హిందీచిత్రం షూటింగ్‌లో రేఖ, జయసుధ

జయసుధ హిందీ చిత్రం "మేరేపతి సిర్ఫ్ మేరా హై"

ఆది దంపతులు, కాంచనసీత వంటి విజయవంతమైన 2 తెలుగు చిత్రాల్ని నిర్మించిన సహజనటి జయసుధ ఇప్పుడు హిందీలో ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జె. ఎస్. కె. కంబైన్స్ పతాకాన రూపొందుతున్న ఈ భారీ చిత్రానికి "మేరేపతి సిర్ఫ్ మేరాహై" అన్న పేరుని నిర్ణయించారు.

తమిళంలో "ఎస్‌పురుషన్‌దా ఎన్‌కి మట్టాందా"గానూ తెలుగులో "నా మొగుడు వాకే సొంతం"గాను రూపుదిద్దుకున్న పై చిత్రాన్ని హిందీలో తమిళదర్శకుడు మనోబాల దర్శకత్వంలో (తమిళ చిత్రానికి ఈయనే దర్శకత్వం వహించారు) నిర్మాత నితిన్‌కపూర్ "మేరేపతి సిర్ఫ్ మేరా హై" చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

గత జూలై 5 న హైద్రాబాద్‌లో షూటింగ్‌లో ఆరంభమైన ఈ చిత్రం మొదటి షెడ్యూల్‌వి 16 వరకూ జరుపుకుంది. తిరిగి ఆగస్టు 9 నుంచి 21 వరకూ హైద్రాబాద్‌లో రెండో షెడ్యూల్‌వి జరిపారు. ఆగస్టు 28 న ఈ చిత్రం మూడో షెడ్యూల్ బొంబాయిలో మొదలై 13 రోజులు జరుపుకుంది. జరిగిన ఈ మూడు షెడ్యూల్స్‌తో 60 శాతం చిత్రం పూర్తి అయింది. అక్టోబరు 13 నుంచి 25 వరకూ 4వ షెడ్యూల్ బొంబాయిలో జరుపుకుంటుంది. నవంబర్ 1 నుంచి 10 వరకూ మైసూరులో జరిగే చివరి షెడ్యూల్‌తో చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు జయసుధ

సినిమా...

తెలిపారు.

తారాగణం : జితేంద్ర, రేఖ, రాధిక, అనుపమ్‌ఖేర్, ఉత్పల్‌దత్, నతిక్షా, గుల్షన్‌గ్రోవర్.

సాంకేతిక వర్గం :- దర్శకత్వం : మనోబాల, మాటలు : డా. అవలానగర్, పాటలు:సమీర్, సంగీతం : ఆనంద్ మిలింద్, కెమేరా : రఘు, ఎడిటింగ్ : రాజా, కళ : సూర్యకుమార్, నిర్మాత : నితిన్‌కపూర్, నిర్వహణ : వి. ఎస్. వి. నరశింహారావు.

నవంబర్‌లో ఆల్విన్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభం

రాజంపేట, అక్టోబరు 6: రాజంపేట నియోజకవర్గంలోని 'నందలూరు'లో దాదాపు 25 కోట్లరూపాయల వ్యయంతో స్థాపిస్తున్న ఆల్విన్‌ఫ్యాక్టరీ నవంబర్ 1వ తేదీనుండి ఉత్పత్తి ప్రారంభించవచ్చునని ఆల్విన్ సంస్థ ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ ఎ. సుధాకర్ రెడ్డి ఇటీవల విలేకరులకు తెలిపారు.

'ఆల్విన్' సంస్థలో ప్రస్తుతానికి రిఫ్రిజిరేటర్లు తయారుచేస్తామని, భవిష్యత్తులో గడియారాల తయారీ చేపడతామని ఆయన అన్నారు.

305 ఎకరాల విస్తీర్ణంలో ఆల్విన్ ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నామని, ఈ సంస్థవల్ల 400 మంది నిరుద్యోగులకు జీవనోపాధి కలుగుతుందని స్థానికులకు ఉద్యోగ నియామకంలో ప్రాధాన్యత వుంటుందని శ్రీ సుధాకర్ రెడ్డి చెప్పారు.

ఋణాల పంపిణీ

రాజంపేట, అక్టోబరు 6: చెనగలూరు మండలంలో హరిజన, గిరిజనులకుచెందిన 250 ఎకరాలలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంక్రింద చెట్లుపెంచుటకు నిధులు మంజూరయ్యాయని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పాగాల తిరుపయ్య తెలిపారు. భూమిని చదునుచేయుటకు ఒక్కొక్క ఎకరానికి రూ. 750లు, చెట్లు పెంచుటకు రూ. 1200 సబ్సిడీతోపాటు రూ. 1200 ఋణాసౌకర్యంకూడా కల్పిస్తారని ఆయన తెలిపారు. నీటివనరుల అభివృద్ధి శాఖవారు ఈ భూములలో చోట్లు చేస్తారని ఆయన చెప్పారు. మండలంలోని కె. పి. అగ్రహారం పంచాయతీ పరిధిలో గిరిజనులకుచెందిన 80 ఎకరాలకు, కొండూరు పంచాయతీలో హరిజనులకు 150 ఎకరాలలో, యితర గ్రామాలలో 20 ఎకరాలలో ఈ కార్యక్రమాన్ని చేపడతారని శ్రీ తిరుపయ్య వివరించారు.

విద్యార్థులడిబార్

రైల్వేకోడూరు,అక్టోబర్ 6: (నవవార్త): పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, హెచ్.ఎం.ఎం. ఉన్నతపాఠశాలల్లో కాపీ కొడుతున్న కారణంగా ఇంతవరకు 20 మంది విద్యార్థులు డిబార్ అయ్యారని స్క్వాడ్ కన్వీనర్ శ్రీ కె. సుబ్బరాజు తెలిపారు.

బాలికను 'నగ్నం' చేసి త్రిప్పినగురుకులం పాఠశాలపంతులమ్మ

నిజామాబాద్, అక్టోబరు 6: తానూ ఒక మహిళనన్న సత్యాన్ని మరచి ఓ చదువులతల్లి చేసిన తప్పుకు శిక్షగా ఓ విద్యార్థినిని నగ్నంగా స్కూలు చుట్టూ ప్రదక్షిణ చేయించి సభ్యసమాజం తలవంచుకునేలా చేసింది.

డిచ్‌పల్లి మండలంలో ధర్మారం గ్రామంలో గల గురుకుల పాఠశాలలో ఏడవతరగతి చదువుతున్న పద్నాలుగేళ్ళ బాలిక దొంగతనం చేసిందన్న ఆరోపణపై, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీమతి సుమతి ఆ బాలికను వంటిమీద ఉన్న దుస్తులు ఊడదీయించి నగ్నంగా గంటలతరబడి నిలబెట్టడమేగాకుండా, స్కూలు చుట్టూ ప్రదక్షిణలు చేయించింది.

గురుకులం సిబ్బంది ఈ దారుణ సంఘటనను చూడలేక తలలువంచుకుని కళ్ళమూసుకున్నారేతప్ప, ప్రిన్సిపాల్ పనిని ఎదిరించలేకపోయారు.

ఈ విషయం తెలుసుకున్న జిల్లా పి.డి.ఎస్.యు అధ్యక్షులు శ్రీ శ్రీధర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, ప్రిన్సిపాల్ సుమతిపై వెంటనే చర్యతీసుకోకపోతే విద్యార్థులు ఆందోళనకు దిగాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు.

వరదబాధితులకు రెడ్ క్రాస్ సేవలు

కడప, అక్టోబరు 6: ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపడిన ప్రజానీకానికి వెనువెంటనే యితోధిక సేవలందించడమే రెడ్‌క్రాస్ సంస్థ ముఖ్యలక్ష్యమని గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి అన్నారు.

కడప జిల్లాలో వరద ప్రాంతాలైన వేంపల్లి, వల్లూరు మండలాలలో ఆమె పర్యటించారు. వరద బాధితులకు బియ్యం, దుస్తులు పంపిణీచేశారు.

రెడ్‌క్రాస్ సంస్థ కడప బ్రాంచ్ వరద బాధితులను ఆదుకోవడంలో ఎంతో కృషి చేస్తోందని జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ కార్యకలాపాల గురించి జిల్లా కలెక్టర్ శ్రీమతి చందనాఖాన్ ప్రసంగించారు.

రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి శ్రీ వెంకటరామిరెడ్డి సమావేశంలో ప్రసంగించారు.

ఇరువర్గాలఘర్షణలో పలువురికిగాయాలు

జమ్మలమడుగు, అక్టోబరు 6: మైలవరం పరిధిలోని తలమంచిపట్నం పోలీస్ సర్కిల్‌కు చెందిన రోణాంకపురం గ్రామంలో సుగాలీలు రెండు వర్గాలుగా చీలి మారణాయుధాలతో ఘర్షణపడగా ఉభయ వర్గాల వారికి గాయాలు తగిలాయి. కేవలం చిన్న పిల్లల తగాదాలే చిలికి చిలికి గాలివానగా పరిణమించినట్లు పెద్దలు ఘర్షణ పడినట్లు తెలుస్తున్నది. తలమంచిపట్నం పోలీస్ అధికారులు క్రిమినల్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆకాశవాణి 7 వ తేదీ శనివారం

హైదరాబాద్ 'ఎ'

ఉ. 5-55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయాలు
6-05	ఇంగ్లీషులోవార్తలు
6-10	భక్తిరంజని
7-15	ఉదయతరంగిణి
7-45	ప్రసాదతరంగిణి
8-30	కర్నాటకసంగీతం
11-40	చిత్రసీమ
మ. 1-30	కర్నాటకసంగీతం
2-10	మాధ్యమికపాఠశాలల ఉపాధ్యాయులకు-తెలుగు కార్యక్రమాలు
2-30	బాలానందం
సా. 5-30	లలితసంగీతం
7-45	వార్తావాహిణి
రా. 8-00	చిత్రసీమ
8-30	విజ్ఞానవేదిక
9-30	జాతీయసంగీత కార్యక్రమం
11-10	వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6-30	వందేమాతరం, మంగళధ్వని
7-10	సుగమ్‌సంగీత్
7-45	కర్నాటకసంగీతం
8-00	విజ్ఞానదీపిక
9-15	వాతావరణసూచన, సుగమ్ సంగీత్
మ. 1-30	రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
2-30	కన్నడకార్యక్రమం
సా. 6-45	యస్.నాగేశ్వరరావు-మృదంగవాద్యం
7-45	టి.ఇందిర-గాత్రసంగీతం
రా. 8-30	పుత్తూరుదేవదాస్-జోష-వయోలిన్‌కచేరి
10-30	వాతావరణసూచన

సీమకుజరిగేఅన్యాయాన్నితెలపడానికేజైల్ భరో

ఆదోని, అక్టోబరు 6: తెలుగుదేశ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావడానికి నదీజలాల విషయంలో రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేయడానికి, పోలీసుల అకృత్యాలను తెలుపడానికి కాంగ్రెస్ (ఐ) జైల్ భరో కార్యక్రమం చేపడుతున్నట్లు కర్నూలు జిల్లా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎల్లయ్య తెలిపారు. శ్రీశైలం కుడికాలువ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్లియరెన్సు ఇచ్చినా పనినత్తనడకగా సాగుతూ, ప్రస్తుతం కుంటిసాకుతో దానిని నగరి-గాలేరు ప్రాజెక్టుగ ఎలైన్‌మెంటుగా మార్చాలని, పిలిచిన టెండర్లు నిలబెట్టి, మరల ఇన్‌వెస్టిగేషన్, పని జాప్యం చేయడం జరుగుతోందని, ఈ ప్రాజెక్టువలన కడప-కర్నూలు జిల్లాలకు లాభదాయకమయ్యేదానిని రాయలసీమకు తీరని అన్యాయం చేయడం జరుగుతోందని వారు ఆరోపించారు. తె.దే. ఉన్నతవరకు రాయలసీమకు న్యాయం జరగదని అన్ని రంగాలలో టి.డి.పి. వైఫల్యాలు చాటుటకు జైలు భరో కార్యక్రమం చేపట్టినట్లు, కాంగ్రెస్ కార్యకర్తలు జైలుకు వెళ్ళడానికి అమిత ఉత్సాహం చూపుతున్నారని, తెలిపారు.

ఎర్రగుంట్ల ప్రమాద బాధితులకు సాయం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6: కడపజిల్లా ఎర్రగుంట్ల గ్రామంవద్ద గత నెల 6వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినవారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి నపోయని ధినుండి వేయిరూపాయల ఆర్థికసహాయాన్ని మంజూరుచేసినట్లు ముఖ్యమంత్రి సచివాలయఅధికారప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

కుక్కకాటు, కోతివేటులనుండి కాపాడేవారే లేరా?

రైల్వేకోడూరు,అక్టోబర్6:(నవవార్త): గ్రామంలో నానాటికీ పెరుగుతున్న వీధికుక్కల బెడదతో పాదచారులు ఎటు వెళ్ళాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది. చాలామంది కుక్కకాటుతో తమవారికి వెళ్ళగా అక్కడ కుక్కకాటుకు మందు లేకుండుంటున్నారు. కోతులగురించి చెప్పనక్కరలేదు. పాదచారులు ఏమి తినుకెళ్లుతున్నా వెంటపడి ఎత్తుకెళ్ళడం, వైనపడి కరవడం జరుగుతుంది. చాలామంది పాదచారులు తమను కోతులనుంచి, కుక్కలనుంచి కాపాడండి మహాప్రభో అని వారి ఆవేదనను వెలిబుచ్చారు. ఇదిలావుండగా, గ్రామంలోని కొన్నిరోడ్లమీద మురికి నీరు ప్రవహించడంతో పాదచారులకు తీవ్రఇబ్బంది కలుగుతోంది. వాటిలో పందులు చేరి, దోమలు పెరిగిపోతున్నాయి. ఇంత అపరిశుభ్రంగా వున్న రోడ్లను పరిశుభ్రంగా వుంచి మురికినీటిని రోడ్లపై వదిలే యాజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

పై విషయాలన్నీ గ్రామసర్పంచ్ శ్రీ పి. జయరాం దృష్టికి తీసుకురాగా, గ్రామంలో పారిశుద్ధ్యపనివారల సంఖ్య తక్కువ వుండుటచేత గ్రామం పూర్తిగా పెరగడం, జనసంఖ్య పెరగడం వల్ల వీధులు శుభ్రపరచుటకు చాలా ఇబ్బందిగా వుంది అని ఆవేదనను వెలిబుచ్చారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోయిందని ఆయన అన్నారు. అంతేకాక వీధులలో గుంతలు ఎక్కువ, ఆ గుంతలలో నీరు నిండివుంటాయి. వీటివల్ల వింతవ్యాధులు సోకే అవకాశం వుందని, వీటివిషయంకూడా పైఅధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా పైఅధికారులు పరిస్థితిని పరిశీలించి పారిశుద్ధ్యం చేసేవారి సంఖ్య పెంచాలని స్థానిక ప్రజలు, సర్పంచ్ కోరుతున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నాలోపడి వ్యక్తిమృతి

జమ్మలమడుగు, అక్టోబరు 6: ఉధృతంగా కురుస్తున్న వర్షాలవల్ల కడపజిల్లా మైలవరం జలాశయంకు అధికంగా నీరు వస్తున్నది. దీని కారణంగా జలాశయం గేట్లను తెరచి నీటిని పెన్నానదిలోకి వదలడం జరిగింది. ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానదిలోకి షాజహాన్ అనే 27 సంవత్సరాల యువకుడు స్నానానికి వెళ్ళి ప్రవాహం తాకిడికి నిలువలేక ప్రమాదవశాత్తు వరదనీటిలో కొట్టుకొనిపోయాడు. మృతదేహం ఆచూకీ ఇంతవరకు తెలియలేదని అతని బందువులు విలేఖరులకు చెప్పడం జరిగింది.

దోసిడి దొంగలు అరెస్ట్

జగిత్యాల, అక్టోబరు 6: మల్యాల మండలములోని మూకపల్లి గ్రామంలో పట్టపగలు దోపిడిచేసి 5 వేల రూపాయాలు దోచుకున్న నేరస్తుడు యం. రాయనర్సును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మల్యాల యస్. ఐ. శ్రీ జాన్ విల్సన్ తెలిపారు.

పోతారం గ్రామంలో ఓ స్త్రీని బెదరించి ఆమెబంటిపైనున్న నగలు దొంగలించిన డి.నారాయణ అనే నేరస్తున్ని కూడ అరెస్ట్‌చేసినట్లు శ్రీ విల్సన్ తెలిపారు.

కొమెర్లగ్రామంలో నారికురుపువ్యాధి

జమ్మలమడుగు, అక్టోబరు 6: మైలవరం మండల పెద్దకొమెర్ల గ్రామంలో దాదాపు 17 మంది వ్యక్తులకు నారికురుపు వ్యాధిసోకి కాళ్ళు, చేతుల వాపుతో బాధపడుచున్నారు. కొమెర్ల గ్రామంలోని ఎక్కువగా ఈ వ్యాధి ప్రబలివున్నట్లు వైద్యాధికార్లు తెలిపారు. గత మంగళవారం 26 వ తేదీన జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో స్థానిక వైద్యబృందం ఈ గ్రామాన్ని సందర్శించి అచ్చటి ప్రజలు దిగుడుబావులలోని నీరు త్రాగడం వల్ల ఈ నారికురుపు వ్యాధి వ్యాపిస్తున్నదని త్రాగునీటికై ప్రత్యామ్నాయ పద్ధతులలో నీరు అందించడం ఎంతైనా అవసరం అని వైద్యాధికారులు తెలిపారు.

రేసుల ఎంపికలు

హైదరాబాద్, అక్టోబర్ 6: శనివారం (7-10-89) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1వరేసు:	1.అంబర్‌డస్ట్
	2.బూమెరాంగ్
2వరేసు:	1.కాగ్నాక్
	2.విజయధనుష్
3వరేసు:	1.స్వీట్‌సలాటినీ
	2.సర్ సి.పి.
4వరేసు:	1.అఫ్టర్‌నూన్‌డిలైట్
	2.ఆల్‌మవాకెఫ్
	3.బెలూన్స్
5వరేసు:	1.కార్సికన్‌లైట్‌నింగ్
	2.మిస్టర్‌వైట్
6వరేసు:	1.ఆల్‌దిటైమ్
	2.జీనియస్‌ప్రిన్స్
	3.అభినేత్రి
7వరేసు:	1.స్వాతి
	2.ఈజీటైమ్
	3.నర్సంచేజ్

డేన్‌బెస్ట్:కార్సికన్‌లైట్‌నింగ్
జాక్‌పాట్: 3,4,5,6,7
ట్రిబుల్: 5,6,7
తనాలా: 2,4,6,7

రామజన్మభూమి వివాదం పరిష్కారానికి అన్ని రాజకీయపార్టీలు పోరాడాలి

ధర్మవరం, అక్టోబరు 6:(నవవార్త): ప్రస్తుతం దేశంలో వివాదాస్పదంగా నున్న రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం వల్ల దేశంలో హిందూముస్లింల అనైక్యత, మతకల్లోలాలు చెలరేగే ప్రమాదముందని అఖిల భారత యువజన సమాఖ్య (ధర్మవరంశాఖ) నాయకులు జె. నాగరాజు, బి. శ్రీనివాసులు, టి. చంద్రమోహన్, యం. ఈశ్వరయ్య ఒక సంయుక్త పత్రికా ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.

కొన్ని రాజకీయపక్షాలు ఈ వివాదంలో లాభం పొందాలని ఎదురుచూస్తున్న తరుణంలో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ ఎన్టీ రామారావుకానీ, కాంగ్రెస్ అధ్యక్షులు, దేశప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకానీ దీనిపై ఒక స్పష్టమైన ప్రకటన చేయకపోవటం వారి రాజకీయ చతురతకు నిదర్శనమని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ప్రస్తుత దేశసమస్యలపై దృష్టి కేంద్రీకరించక పోగా, ఒకరికొకరు ఎలాంటి తిట్లను (దూషణలను) ప్రయోగించుకోవాలని ఆలోచిస్తున్నారని వారు విమర్శించారు.

నేషనల్ ఫ్రంట్ భాగస్వామి బి. జె.పి. రామజన్మభూమిని సమర్థిస్తున్నదని, కేవలం మెజారిటీవర్గమయిన హిందూఓటర్లను ఆకట్టుకోవటానికేనని, మతాలను రెచ్చగొట్టి, ఓట్లకోసం కొన్ని పార్టీలు సిద్ధమవటం శోచనీయమని వారు అన్నారు.

బాబ్రీ మసీదును పడగొట్టి, రామమందిరం నిర్మించాలనుకోవటం మతరహిత రాజ్యమయిన భారతదేశంలో మైనారిటీ వర్గాల మతసిద్ధాంతలమీద, హక్కులమీద దెబ్బతీసినట్లవుతుందని, ప్రస్తుత వివాదంలో ఆమోదయోగ్యమైన పరిష్కారానికిగాను అన్ని రాజకీయ పార్టీలు పోరాడాలని వారుకోరారు.

అలాగే ఆకాశవాణి, దూరదర్శన్‌లు జవహర్‌రోజ్‌గార్ గురించి, ప్రతిక్షణాలు బంద్‌లవల్ల నిర్వహించినపుడు మాత్రం బంద్‌లవల్ల కలుగు కష్టనష్టాలను గురించి తెలియజేయు ప్రచారసాధనాలుగా కాకుండా దేశసమైక్యత గురించి, హిందూముస్లింల ఐక్యత గురించి, మత విద్వేషాలు ప్రజ్వరిల్లితే కలుగు నష్టాలను గురించి కూడా ప్రకటనలు చేయాలని వారు కోరారు.

ఆ ఆరోపణలు అవాస్తవాలు

అనంతపురం, అక్టోబరు 6: నిధులు దుర్వినియోగపరుస్తూ ఎలాంటి అభివృద్ధిపనులు చేపట్టక ఉన్నట్టు తనపై వచ్చిన ఆరోపణలను అనంతపురం మున్సిపల్‌చైర్మన్ శ్రీ ఎ.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.

తను చేపట్టిన అభివృద్ధిపనులలో అధికారులు, తదితరులు సహకరించక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని శ్రీ నారాయణరెడ్డి అన్నారు. రోడ్లమరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని 1989-90 సంవత్సరంలో లక్షా నలభైవేల రూపాయల మేరకు వివిధ అభివృద్ధిపనులు పూర్తిచేశామని ఆయన తెలియచేశారు.

ఆర్. టీ. సి. కార్మికుల వినతిపత్రం

అనంతపురం, అక్టోబరు 6: ఏ.పి.యస్.ఆర్.టీ.సి. మేనేజింగ్ డైరెక్టరు, వైస్‌చైర్మన్ అనంతపురం వచ్చిన సందర్భంగా అనంతపురం ఆర్.టీ.సి.ఎంప్లాయీస్ యూనియన్ ఒక సమావేశంలో ఆర్.టీ.సి. కార్మికులనుద్దేశించి 16 సమస్యలతో కూడిన ఒక మెమొరాండంని సమర్పించారు. కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని కార్మికులకు గృహవసతి కల్పిస్తామని మేనేజింగ్ డైరెక్టరు కార్మికులకు హామీ ఇచ్చారు.

నవచిత్రకథ
తొలి తెలుగు కామిక్స్ మాసపత్రిక
రంగు రంగుల బొమ్మల కథలు
రకరకాల విజ్ఞాన విశేషాలు
వింతలు విచిత్రాలతో
అందరినీ అలరించే అపురూప మాసపత్రిక నవచిత్ర కథ
ఆంధ్రపత్రిక ప్రచురణ

మొయినుద్దౌలా గోల్డ్‌కప్

ఎన్.బి.ఐ x కర్ణాటక
హైదరాబాద్ x ఆంధ్ర

సెమీఫైనల్లో ఎన్.బి.ఐ. హైదరాబాద్

హైదరాబాద్ కెప్టెన్
శివలాల్ యాదవ్

(ఆంధ్రపత్రిక క్రీడాప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

శుక్రవారం నగరంలోని లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్‌పోటీ క్వార్టర్ ఫైనల్‌లో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టు, ఎం.ఆర్. ఎఫ్.జట్టుపై సునాయాసంగా గెలుపొంది సెమీఫైనల్‌లో ప్రవేశించింది. ఎం.ఆర్.ఎఫ్. జట్టు 99 పరుగులకు అంతా ఔటయ్యారు. విజయానికి కావలసిన ఒక్కపరుగు ఎన్.బి.ఐ.నునాయాసంగా సాధించింది.

గురువారంనాడు ఆరువికెట్లు కోల్పోయి 33 పరుగులతో ఆడుతున్న ఎం.ఆర్.ఎఫ్. జట్టు 42 పరుగులవద్ద తమ ఏడో వికెట్‌ను కోల్పోయింది. ఈ వికెట్‌ను రాజ్‌కుమార్ దక్కించుకున్నాడు. అయితే మరో బ్యాట్స్‌మన్ ఆశిష్‌కపూర్ మాత్రం చక్కగా ఆడి 79 బంతులను ఎదుర్కొని 37 పరుగులు సాధించాడు. మిగిలిన బ్యాట్స్‌మన్ ఎవరూ సరిగా ఆడలేదు. ఒక్క ఆశిష్‌కపూర్ తప్ప, అంతర్జాతీయ క్రీడాకారులైన వి.బి.చంద్రశేఖర్, డబ్ల్యు.వి.రామన్, రాబిన్‌సింగ్‌లు ఎవరూ ఏలాంటి ప్రతిభ కనబరచలేకపోయారు. రామన్ చక్కగా బౌలింగ్‌చేసినప్పటికీ బ్యాటింగ్‌లో పూర్తిగా విఫలమయ్యాడు. అత్యంత దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ పెద్దపెద్ద స్కోరులు సాధించే చంద్రశేఖర్ రెండు ఇన్నింగ్స్‌లోనూ కలిపి 15 పరుగులు మాత్రమే సాధించగలిగాడు. ఎన్.బి.ఐ.జట్టులోని అంతర్జాతీయ క్రీడాకారులు రోజర్‌బిన్నీ, నయ్యద్‌కిర్మాని, యశ్‌పాల్‌శర్మ చక్కని ప్రతిభచూపారు. బిన్నీ చక్కగా బౌలింగ్ చేసి 21 ఓవర్లలో 68 పరుగులిచ్చి 6 వికెట్లు సాధించాడు. బిన్నీ బ్యాటింగ్‌లోకూడా రాణించటం గమనార్హం. కిర్మాని మంచి క్యాచ్‌లు తీసుకుని ఇప్పటికీ తాను పూర్తి సమర్థుడైన ఆటగాడినేనని నిరూపించాడు.

స్టేట్‌బ్యాంక్ కెప్టెన్ రోజర్‌బిన్నీతో విజయసారథి యశ్‌పాల్‌శర్మ

బిన్నీ బౌలింగ్‌లో రాబిన్‌సింగ్ ఇచ్చిన క్యాచ్‌ని అతను తన ఎడమచేతివైపుకు పడిపోయి ఒకచేతితో పట్టుకోవడం చూస్తే ఈనాడు భారత్‌తరపున అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్న వికెట్‌కీపర్లు అందరికంటే కిర్మానీ ఎంతో మెరుగని మనకు అనిపించకమానదు. ఇకపోతే యశ్‌పాల్‌శర్మ అత్యద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి సెంచరీ సాధించిన విషయం తెలిసిందే. రేపు లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రారంభమయ్యే సెమీఫైనల్ పోటీలో ఎన్.బి.ఐ.జట్టు కర్నాటక జట్టుతో తలపడుతుంది.

జింఖానా మైదానంలో జరిగే మరో పోటీలో హైదరాబాద్, ఆంధ్రజట్టుతో ఆడుతుంది. బలిష్టమైన హైదరాబాద్ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌జట్టు అంతప్రతిఘటన ఇవ్వలేకపోవచ్చు. రెండు సెమీఫైనల్ పోటీలు రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయి.

తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్‌నాయకులఅరెస్ట్

లాలాగూడా, అక్టోబర్ 6:

రాష్ట్ర పి.సి.సి నాయకత్వం పిలుపుమేరకు రాష్ట్రంలో గత రెండురోజులుగా నిర్వహిస్తున్న "జైల్‌భరో" ఉద్యమంలో భాగంగా ఈ రోజు లాలాగూడా దగ్గర, తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డా.ఎం. శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అరెస్ట్ అయ్యారు.

ప్రముఖ రాజకీయనాయకుడు డా.శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో ఉదయం 9 గంటలనుండి వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు ధరించి పెద్ద ఊరేగింపుతో వెళ్ళి తుకారాంగేట్ చౌరస్తాలో ఉన్న సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి, శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి డా.రెడ్డి జైల్‌భరోకు ఉద్యమించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో స్త్రీలు పాల్గొనటం విశేషం. వారితోపాటు వివిధ వర్గాలకు చెందిన బలహీనవర్గాల ప్రజలు ఈ ఊరేగింపులోనూ, అరెస్టు కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.

అరెస్టు కార్యక్రమంలో డా.రెడ్డితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వై. లక్ష్మణ్, మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామారావు, 10వ వార్డు అధ్యక్షులు శ్రీ జి. రామారావు, కార్యదర్శి శ్రీ ఎ.నాగేశ్వరరావులతోపాటు అనేకమంది అరెస్టు అయ్యారు.

ముఖ్యంగా నగరతెలుగుయువత నాయకుడు శ్రీ రాంగౌరిష్ తన అనుచరులు, నర్వశ్రీ టి.అశోక్, బి.మల్లేష్, బి.రాజు, బీమ్‌రావులతోపాటు తె.దే.పార్టీకి రాజీనామాచేసి యూత్‌కాంగ్రెస్‌లో చేరారు. ఆయన కూడా డా.రెడ్డితోపాటు ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు.

ఊరేగింపులో దారిపొడవునా, పోలీస్ స్టేషన్‌ముందు కార్యకర్తలు 'ఎన్.టి.ఆర్ డౌన్ డౌన్', 'దేశ్‌కీనేత రాజీవ్‌గాంధీ జిందాబాద్', 'ఒక రూపాయి జీతగాడు దేశానికి మోసగాడు', 'వద్దు రబాబోయ్ అల్లుళ్ళ పాలన ఇంకొద్దుర బాబోయ్' అంటూ నినాదాలు చేసుకుంటూ పోలీస్‌స్టేషన్ ముందు పెద్ద బహిరంగసభ జరిపారు.

సభలో డా.శ్రీధర్‌రెడ్డి ప్రసంగించారు. నేడు నైతిక విలువలుకలిగిన రాజకీయాలు కావాలని ప్రజలు, ముఖ్యంగా యువకులు కోరుకుంటున్నారని అన్నారు. గ్రూపులు, శరీరాలు కలుషితంకాకుండా పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే, రాజకీయాలనుసైతం కలుషితంకాకుండా కాపాడటంలో నేటి నాయకులు ఘోరంగా విఫలమయ్యారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తాను చేసిన వాగ్దానాలనుమరచి పార్టీని, ప్రభుత్వాన్ని స్వంత వ్యాపారసంస్థగా మార్చివేస్తున్నాడనీ, దానికి నిరసనగా గాంధీ జీవలే సత్యాగ్రహంలో నిరసిస్తున్నామని అన్నారు. (కం,

కనబడుటలేదు



పైఫోటోలోని అమ్మాయిపేరు లక్ష్మి

గత 4 నెలలుగా కన్పించడంలేదు. ఈమె వయస్సు 9 సంవత్సరాలు. సన్నగా నలుపుగా ఉంటుంది. తెలుగు మాట్లాడగలదు. ఆచూకీ తెలిసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

-:తెలియజేయవలసిన చిరునామా:-
యస్.బి. రెడ్డి ఫోన్:229207
యస్.బి.ఐ.కాలనీ, ప్లాట్ నెం:78, మెహిదీపట్నం, హైదరాబాద్-28.

ఇరుపక్షాల "శాసనోల్లంఘన"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6:

శాసనసభగాని, పార్లమెంట్‌గాని విధించే శిక్ష లేదా శిక్షమొత్తం విషయంలో ప్రాథమిక హక్కు ఉల్లంఘన జరిగిందనే వాదనను, సుప్రీంకోర్టు, హైకోర్టులు తప్పనిసరిగా పరిశీలించవలసి ఉంటుందని ప్రముఖ న్యాయశాస్త్ర నిపుణుడు, రాష్ట్ర జనతాదల్ అధ్యక్షుడు శ్రీ పి. బాబుల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

శాసనసభ లేదా పార్లమెంట్ సభా కార్యక్రమాలను ప్రశ్నించే రిట్ పిటిషన్‌ను పరిశీలించే పరిధి సుప్రీంకోర్టుకు, హైకోర్టులకు ఉన్నదని 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో ఆయన అన్నారు. అయితే సభాకార్యక్రమాల క్రమబద్ధత గురించి కోర్టులు పరిశీలించజాలవని, యువజనకాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్ విషయంలో సుప్రీంకోర్టుకు, రాష్ట్రశాసనసభ స్పీకర్‌కు మధ్య ఉత్పన్నమైన వివాదం గురించి మాట్లాడుతూ ఆయన చెప్పారు.

యువజనకాంగ్రెస్ కార్యకర్తల చర్య తీవ్రంగా ఖండించతగినదని, రాష్ట్ర శాసనసభలో, శాసనసభ్యుల సమక్షంలో వారు ఈ చర్యకు పాల్పడ్డారని ఆయన అన్నారు. వారికి విధించిన 30 రోజుల శిక్ష ఎక్కువ కావచ్చునని, అయితే సుప్రీంకోర్టు దీనికి అప్పీలు కోర్టుకాదని ఆయన చెప్పారు.

కేవలం ఒకరోజు శిక్షాకాలం మిగిలి ఉన్నప్పుడు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం అసాధారణమైనదని ఆయన అన్నారు. బెయిల్ ఇచ్చే బదులు సుప్రీంకోర్టు కేవలం అప్పీలును స్వీకరించి ఉండవలసిందని, ప్రతివాదులు శిక్షా విషయంలో విజయం సాధిస్తే శిక్షను బలవంతంగా అనుభవించిన వారికి తగిన విధంగా నష్టపరిహారం ఇప్పించి ఉండవలసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్య అసెంబ్లీని రెచ్చగొట్టి వివాదాన్ని ఉధృతంచేసిందని ఆయన అన్నారు.

అయితే న్యాయబద్ధత ఉన్నప్పటికీ సుప్రీంకోర్టు ఆదేశాన్ని ఉల్లంఘిస్తూ మిగిలిన ఒకరోజు శిక్షకు కూడా స్పీకర్ వారంట్లు జారీచేయడం సరియైనచర్యకాదని, అనౌచిత్యమని తెలిపారు. ఒకరోజు శిక్షవడకుండా సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంలాంటిదే ఈ చర్య అని, ఇద్దరు ఇద్దరేనని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతవివాదంలో రిట్‌పిటిషన్‌ను అనుమతించిన తరువాత కాకుండా, అనుమతించకుండానే ఎందుకు అనుమతించకూడదో తెలపాలని సుప్రీంకోర్టు స్పీకర్‌కు, రాష్ట్రప్రభుత్వానికి నోటీసు ఇవ్వాల్సిందని ఆయన చెప్పారు.

ఏదిఏమైనా తనతరపు న్యాయవాది ద్వారా ఈ కేసులో వాదన వినిపించుకొనేందుకు సుప్రీంకోర్టు స్పీకర్‌ను అనుమతించింది. దీనికి స్పీకర్ నిరాకరించడం, న్యాయవాదిని వినడానికి నమ్మతించకపోవడం సమర్థనీయంకాదు అని శ్రీ బాబుల్ రెడ్డి అన్నారు. స్పీకర్ తనన్యాయవాదిని పంపి సుప్రీంకోర్టుకు పరిధిలేదని చెప్పించేందుకు అస్కారం ఉందని అన్నారు.

ప్రాథమికహక్కును నిర్దేశిస్తున్న 21 వ అధికరణాన్ని అసెంబ్లీ ఉల్లంఘించిందని ఒక పొరుడు చేసే ఫిర్యాదును విచారించే హక్కు 32 వ అధికరణం ప్రకారం సుప్రీంకోర్టుకు ఉందని ఆయన తెలిపారు.

ప్రాథమికహక్కులను కాపాడవలసిన బాధ్యతగల సంస్థలలో అసెంబ్లీ కూడా ఒకటని ఆయన తెలిపారు.

అసెంబ్లీ ప్రొసీడింగ్స్ గురించి కోర్టులో ప్రశ్నించకుండా రక్షణకల్పిస్తున్న రాజ్యాంగంలోని 212 వ అధికరణం పరిధిగురించి కొంతపొరపాటు అభిప్రాయం ఉందని ఆయన అన్నారు. అసెంబ్లీ ప్రొసీడింగ్‌లకు ఈ అధికరణం పరిమితమైన రక్షణ మాత్రమే ఇచ్చిందని, అది పద్ధతులు తీరుతెన్నుల విషయంలోనే ప్రశ్నించకుండా రక్షణ ఇచ్చిందని ఆయన చెప్పారు. పొరుల ప్రాణానికి, స్వాతంత్ర్యానికి హక్కు నిర్దేశిస్తున్న 21 వ అధికరణం ఉల్లంఘన జరిగినప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ను సుప్రీంకోర్టు పరిశీలించవచ్చునని వాదనకు మద్దతుగా కేశవసింగ్ కేసులో కూడా 212 వ అధికరణాన్ని ప్రస్తావించారని శ్రీ బాబుల్ రెడ్డి తెలిపారు.

బిల్లుకూడా అసెంబ్లీ ప్రొసీడింగే

అసెంబ్లీ ప్రొసీడింగ్స్ మొత్తం కోర్టుల పరిధికి అతీతమని చెప్పడానికి వీలులేదని అన్నారు. వాస్తవానికి చివరకు చట్టరూపం దాల్చే ఒక బిల్లు కూడా అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కిందకే వస్తుందని, ఈ చట్టాలు సక్రమమైనవా కావా అని పరిశీలించే పరిధి కోర్టులకు లేదని, ఇంతవరకు ఎవరు చెప్పలేదని ఆయన తెలిపారు.

అయితే మామూలుగా ప్రొసీడింగ్స్ చెల్లుబాటా కావా అనే ప్రాతిపదికపై ఏ వాదనను పరిశీలించే అవకాశం కోర్టులకు లేదని ఆయన చెప్పారు. "శిక్ష పూర్తిగా ఎక్కువగా ఉందని, సమతూకంలో లేకుండా కక్ష సాధింపుగా ఉందని, 14 వ అధికరణం కింద ఏకపక్షంగా ఉందని భావించినప్పుడు మాత్రమే కోర్టులుజోక్యం చేసుకునే అవకాశం ఉంది. అయితే మొత్తంమీద తాజాగా అరెస్ట్‌కు స్పీకర్ వారంటు ఇవ్వడం, నోటీసు తీసుకునేందుకు నిరాకరించడం ధిక్కారం కిందకే వస్తుంది" అని శ్రీ బాబుల్ రెడ్డి అన్నారు.

పంజాబ్‌లో ఆరుగురికాల్చివేత

చండీగఢ్, అక్టోబర్ 6:

పంజాబ్‌లోని బటాలా జిల్లాలో జరిగిన ఒక ప్రేలుడులో సరిహద్దు భద్రతాదళం కమాండెంట్ బి.ఎన్.సుహాగ్, డిప్యూటీ కమాండెంట్ వై.ఎస్.భట్టీ, మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.

రాష్ట్రంలోని మరొక ప్రాంతంలో ఒక కుటుంబంలోని ఐదుగురితోసహా ఆరుగురిని ఉగ్రవాదులు కాల్చి చంపారు.

బటాలా జిల్లాలోని దౌల్‌పూర్, పంజ్‌గరనియన్ మధ్య గస్తీ తిరుగుతున్న పోలీసు జీపుపై ఉగ్రవాదులు పెట్టిన మందుపాతరలు పేలి అసిస్టెంటింగ్ కమాండెంట్, డిప్యూటీ కమాండెంట్, ఇద్దరు జవాన్లు మరణించారు. ఇద్దరు అధికారులను క్వండియాన్ ఆసుపత్రికి తరలించి తరువాత అమృత్‌సర్ ఎస్.జి.టి.బి. ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స తరువాత ఇద్దరు జవాన్లను డిశ్చార్జ్ చేశారు.

బటాలా జిల్లాలో 20 గ్రామాల్లో గాలింపు చర్యలు తీవ్రంగా జరుగుతున్నాయని ఎస్.పి. హర్‌భజన్‌సింగ్ చెప్పారు.

ఫిరోజ్‌పూర్ జిల్లాలోని కండ్వాలా హజర్‌ఖాన్ గ్రామంలో మోహన్‌లాల్ కుటుంబంలోని ఐదుగురిని ఉగ్రవాదులు కాల్చిచంపారు. హోషియాపూర్ జిల్లాలోని మరొక సంఘటనలో సుర్జిత్‌కౌర్ అనే స్త్రీని ఉగ్రవాదులు కాల్చిచంపారు.

నెహ్రూకప్‌అంపైర్‌గా రామస్వామి

కలకత్తా, అక్టోబర్ 6:

ఈ నెల 15వ తేదినుండి భారత్‌లో నిర్వహించే జవహర్‌లాల్ నెహ్రూ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలకుగాను 9మంది అంపైర్‌లతోకూడిన "అంపైర్‌పానెల్"ను నిన్న ప్రకటించారు. వీరిలో నలుగురు అంపైర్‌లు భారతదేశంనుండి పాల్గొంటారు.

భారత్ అంపైర్‌లు వి.కె. రామస్వామి (హైదరాబాద్), పీలూ రిపోర్టర్ (బొంబాయి), రాంబాబుగుప్త (ఢిల్లీ), సునీల్‌ఘోష్ (కలకత్తా)లతో బాటు వెస్టిండీస్‌కుచెందిన లాయిడ్ బార్కర్, ఆస్ట్రేలియాకుచెందిన పీటర్ మాక్స్‌నెల్, ఇంగ్లాండ్‌కుచెందిన జాన్ బోల్డన్, శ్రీలంకకుచెందిన కె.టి.ఎస్ ఫ్రాన్సిస్, పాకిస్తాన్‌కుచెందిన ఖైజర్‌ఫరూత్‌ల అంపైర్ల పానెల్‌లో వున్నారు.

నగరంలోని పంజాగుట్టప్రాంతంలో "తృప్తి" హోటల్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ చలనచిత్రనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు.

'తృప్తి హోటల్' ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 6:

నగరంలోని పంజాగుట్టప్రాంతంలో ప్రముఖ చలనచిత్రనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుచేతులమీదుగా 'తృప్తి' అనే హోటల్ ప్రారంభం జరిగింది. చలనచిత్రనిర్మాత, దూరదర్శన్‌లో వాణిజ్యకార్యక్రమాలద్వారా చలనచిత్రరంగ విశేషాలను సమర్పిస్తూవస్తున్న శ్రీ హెచ్.ఎం. రెడ్డి ఈ హోటల్‌కు మేనేజింగ్ పార్టనర్. ఈ హోటల్ ప్రారంభోత్సవానికి సినీ, టి.వీ.రంగాలకుచెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు

పాపమంతా పామోలిన్‌దే!

మింటినంటిన వంటనూనె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 6:

గత ఏడాదినుంచి రేషన్‌కార్డులమీద పామోలిన్ నూనె ఇవ్వకపోవడంవల్ల మార్కెట్లో వంటనూనె ధర విపరీతంగా పెరిగింది. సామాన్య ప్రజలు ఈ పెరిగిన ధరకు నూనెను కొనలేక తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారు.

ఏడాదినుంచి వెనుపుపచ్చకార్డుమీద బియ్యం యివ్వడాన్ని ఆపివేశారు. ఏడాదినుంచి ఏ కార్డుమీదకూడా పామోలిన్ నూనె యివ్వడంలేదు.

ఇకముందు చక్కెరకూడా ఇవ్వడం మానేస్తారేమోనని చాలామంది ప్రజలు అనుమానాన్ని వ్యక్తంచేశారు.

చౌకధరల దుకాణాలు, రేషన్‌కార్డుల పద్ధతి ప్రవేశపెట్టి, ప్రజలకు ఏదో సబ్సిడీమీద నిత్యావసర వస్తువులు యిస్తున్నామని ప్రకటించుకోవడానికితప్ప, ఈ కార్డులవల్ల నిజంగా ప్రజలు తీవ్రమైన నష్టానికి గురౌతున్నారు.

రేషన్‌కార్డు యివ్వడానికి ముందు అధికారులు అభ్యర్థికి అగ్ని ప్రవేశపెడతారు. ఎక్కడ పుట్టావు, పెరిగావు అన్నప్రశ్నల్నేకాకుండా పుట్టిన దగ్గరనుంచి కార్డులేనట్లు రాయించుకురమ్మంటారు. అక్కడికెళ్తే వారు అధికారులే కాబట్టి ఇక్కడలేనట్లు తీసుకురమ్మంటారు. అయితే ఇన్ని శల్యపరీక్షల్ని తట్టుకుని రేషన్‌కార్డు సంపాదిస్తే, దానిమీద పొందేలాభం ఏమీకన్పించదు.

రెండు రూపాయలకు కిలోబియ్యం పథకంలో కేవలం వ్యక్తికి 5కిలోలు మాత్రమే యిస్తున్నారు. ఈ 5కిలోల బియ్యం తినేవ్యక్తి నెలంతా బ్రతకలేడు. కాబట్టి, మిగిలినబియ్యం మార్కెట్లో కొనాలి. మార్కెట్లో బియ్యంధర 5రూపాయలువుంటుంది. కాబట్టి ఆ వ్యక్తి కార్డుమీద 5కిలోలు తీసుకొన్నందుకు శిక్షగా బయట 5 రూపాయలు పెట్టి కిలోచొప్పున కొనాలి. అయితే ఈ చౌకధరల దుకాణాలు, రేషన్‌కార్డులు ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప, లాభం చేయడానికి పనికిరావడంలేదు.

మార్కెట్లో వంటనూనె ధర కిలో రూ. 35, బియ్యం రూ. 6, చక్కెర రూ. 10 వీటిధర ఇంతగా పెరగడానికి కారణం రేషన్‌కార్డులమీద వీటిని సరఫరాచేయకపోవడమే.

పామోలిన్ నూనె మలేషియా, ఇండోనేషియాలనుంచి దిగుమతి చేసుకునేవారు. కేంద్ర ప్రభుత్వం ప్రతినెల రాష్ట్రానికి 20,750 టన్నులనూనెను కేటాయించేది. అయితే, గత సంవత్సరం రాష్ట్రంలో పేరుశనగపంటలు బాగా పండటంతో పామోలిన్ నూనె అవసరంలేదని రాష్ట్రప్రభుత్వం నిరాకరించింది, దిగుమతి ఆగిపోయాయి.

రేషన్‌కార్డులమీద వంటనూనెను నిలిపివేసిన ప్రభుత్వం మార్కెట్లో విచ్చలవిడిగా విజృంభించిన బ్లాక్ మార్కెటర్లను అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది. అందుకే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మళ్ళీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి కాబట్టి నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రజలకంటేముందే ప్రభుత్వం గగ్గోలు పెడుతోంది.

వంటనూనె తయారుచేసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం శ్రద్ధచూపడంలేదు. కావలిస్తే ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయి.

గత సంవత్సరం రేషన్‌కార్డుమీద మార్కెట్లో వంటనూనెధర దాదాపు ఒకేలా వుండేది. అయితే నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారు రంగంలోకి దిగి మార్కెట్లోవున్న వంటనూనెనుకొని, తిరిగి ఇంతవరకు మళ్ళీ నూనెను విడుదలచేయలేదని అధికారులు అన్నారు. దీనివల్లే అనేక ఇబ్బందులు వచ్చాయని వారు తెలిపారు.

1986లో వంటనూనె ఉత్పత్తిదారులను తమ ఉత్పత్తిలో 15శాతం ప్రభుత్వానికి కేటాయించవలసిందిగా కోరింది. అయితే సుప్రీంకోర్టుద్వారా ఆ నూనె ఉత్పత్తిదారులు స్టే తెచ్చుకొన్నారు. దీనితో నూనెను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే సౌకర్యం వారికి ఏర్పడింది.

వంటకాలంలో అతితక్కువ ధరకు రైతులదగ్గరనుంచి వంటలను కొనుగోలు చేయడం, ఆ తర్వాత కొరతను సృష్టించడం, ఆఖరి క్షణంలో అతి ఎక్కువ వరేటుకు నిత్యావసర వస్తువులను మార్కెట్లో విడుదలచేయడం బ్లాక్‌మార్కెటర్ల ఆనవాయితీగా మనదేశంలో కొనసాగుతున్న సాంప్రదాయం.

ఈ విధానాన్ని నిరోధించడం మన ప్రభుత్వంనుంచి కాదు. కారణం రాజకీయ నాయకుల ప్రాబల్యమే. ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. బహుశ కొన్నిరోజులు తాత్కాలికంగా ధరలు తగ్గవచ్చు.

రైస్ మిల్లర్లతో ఒప్పందం కుదుర్చుకుని, కొన్ని కోట్లరూపాయలను ఖర్చు చేస్తే రాష్ట్రప్రభుత్వం "రెండు రూపాయలకే కిలో బియ్యం" పథకాన్ని అమలుపరుస్తున్నదని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన తమకోటా బియ్యాన్ని యిచ్చి, మిగిలిన బియ్యాన్ని తమ ఇష్టంవచ్చిన దరకు స్వేచ్ఛామార్కెట్లో అమ్ముకుంటున్నారు. దీనికి ప్రభుత్వంకూడా అనుమతియిచ్చింది. ఈ విధానంవల్ల మార్కెట్లో అధికధరలకు బియ్యాన్ని కొనలేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మామూలురోజుల్లో నూనెలేకపోయినా సర్దుకుపోయే మధ్యతరగతి ప్రజలు, పండుగ రోజుల్లోనైనా పిండివంటలు చేసుకోలేక నిరాశపడుతున్నారు.

కేంద్రప్రభుత్వం సరఫరాచేసేంతవరకు, పామోలిన్‌నూనెను రాష్ట్రప్రభుత్వం కేటాయించేంతవరకు పసుపుపచ్చకార్డులమీద బియ్యాన్ని ప్రజలకు యిచ్చే ప్రసక్తిలేదని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అధికారులు ఖచ్చితంగా చెప్పారు.

అయితే, గతనెల కేంద్రప్రభుత్వం వేయి టన్నుల పామోలిన్‌నూనెను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందని, ఆ నూనెను త్వరలో హైదరాబాద్, విశాఖపట్నం నగరాలలో పంపిణీచేస్తామని పౌరసరఫరాల డైరెక్టర్ శ్రీ ఆర్. కోదండరామరెడ్డి తెలిపారు.

విజయదశమి పండుగకుముందే ఈ నూనెను పంపిణీచేస్తామని, పసుపుపచ్చకార్డుల వాటికి రెండుకిలోలు, ఆకుపచ్చకార్డులవారికి ఒక కిలో పామోలిన్‌నూనె ఇస్తామని ఆయన అన్నారు.

రేవుకార్మికులకు 13శాతం బోనస్

న్యూఢిల్లీ, అక్టోబరు 6:

దేశవ్యాప్తంగా ఉన్న రేవుకార్మికులకు ఉపరితలరవాణామంత్రిత్వశాఖ 1988-89 సంవత్సరానికిగాను ఉత్పత్తితో ముడిపడిన 13.36శాతం బోనస్‌ను ప్రకటించింది.

బొంబాయి, మద్రాసు, కలకత్తా, మొదలైన 10 పెద్దఓడరేవులలోని లక్షా 20 వేలమంది కార్మికులు దీనివల్ల లాభపడతారు.

వివిధ కార్మికసంస్థలకు, మేనేజిమెంట్‌కు జూన్ 1988లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఉత్పత్తితో ముడిపడిన బోనస్ విధానం 1987నుండి మూడు సంవత్సరాలు అమలులో ఉంటుంది.

సిక్కిం సి.ఎం.వినతి

లోక్‌సభతోపాటు అసెంబ్లీఎన్నికలు

గాంగ్‌టక్, అక్టోబరు 6:

డిశంబర్‌లో జరిగే లోక్‌సభఎన్నికలతోపాటు రాష్ట్రశాసనసభఎన్నికలుకూడా జరిపించాలని సిక్కిం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నర్‌బహదూర్ భండారి కోరారు. ఈ విషయమై శ్రీ భండారి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి, ఎన్నికల కమీషనర్‌కు ఒకలేఖ వ్రాసారు. 1990 మార్చినాటికి రాష్ట్రశాసనసభ పదవీకాలం ముగుస్తుంది.

లోక్‌సభతోపాటు శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తే అధికవ్యయాన్ని, ప్రభుత్వయంత్రాంగం పనివత్తిడిని తగ్గించవచ్చునని శ్రీ భండారి తెలిపారు.

నేడేవిడుదల! ఉదయం ఆటతో ప్రారంభం

యాక్షన్ కింగ్ అర్జున్, సీత నటించిన సూపర్ యాక్షన్ చిత్రం.

నేడు, రేపు రోజూ 4 ఆటలు

సుదర్శన్ 70mm ఎ/సి హైదరాబాద్ 11-15 2-15 6-00 9-00 మీరా థియేటర్ ఎ/సి సికింద్రాబాద్ 11-15 2-15 6-15 9-15 రాజధాని 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11-45 2-45 6-45 9-45 శ్రీ ద్వారకామాయి ఎ/సి మల్కాజిగిరి 11-15 2-15 6-15 9-15 కృష్ణ చిత్రమందిర్ ఉప్పల్ 11-45 2-45 6-45 9-45 దీపక్ మహల్ ఎ/సి నారాయణగూడ ఉదయం 10-45 గం॥ రామా ఎ/సి కిరణ్. విజయ ఎ/సి హన్మకొండ సోమవారం నుండి అంజలి సికింద్రాబాద్ ఉ. 11గం.॥ శివశంకర్(అమ్మా) రాఘవ మహల్ అమ్మా (ఉదయం ఆటలు) కవిత (గోదావరిఖని) – శ్రీ శక్తి ఫోటోస్ 75155 & 830568

ఈ దసరా పండుగకు
డబ్బు, సమయం
వృధాకాకుండా,
ఇబ్బందికల్గకుండా
ఈ క్రింది ప్రదేశంలో
నేడే కొనుగోళ్ళుచేయండి:

CHERMA'S®

కుటుంబమంతటికి అతిపెద్ద షాపింగ్
అలిఫ్‌నోట్, హైదరాబాద్ మధ్యలో

8-10-89 తేదీ ఆదివారం తెరిచివుండు